అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :73 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 05 - నవంబర్- 2025

## 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ
# ఎన్డీఏ విజయం సాధిస్తుంది

### నమో యాప్ ద్వారా మహిళలతో మాట్లాడిన ప్రధాని మోదీ



ఢిల్లి : గత 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏకు విజయం అందించేలా బిహార్? ప్రజలు సిద్ధమయ్యారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జంగిల్? రాజ్?కు కారణమైన వారు ఘోరంగా ఓడిపోనున్నారని జోస్యం చెప్పారు. బిహార్? అభివృద్ధి బిహార్? తొలి దశ ఎన్నికల ప్రచారం ముగియనున్న వేళ నమో యాప్? ద్వారా మహిళలతో మాట్లాడారు. బిహార్?లో ఇద్దరు యువరాజులు తిరుగుతున్నారన్న ఆయన, దిల్లీ నుంచి వచ్చిన యువరాజు ఏకంగా ఛాతీ మైయాను సైతం అవమానించారని దుయ్యబట్టారు. "నేను ఈ ఎన్నికలను చాలా దగ్గరి నుంచి పరిశీలిస్తున్నాను. ఇందులో ఎన్డీఏ భారీ మెజారిటీతో గెలుస్తుందని మాత్రం స్పష్టంగా చెప్పగలను. ఎన్డీఏ విజయం విషయంలో నాకు ఎలాంటి అనుమానం లేదు. గత 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏ విజయం సాధిస్తుంది. ఇప్పటికే బిహార్ ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారు. జంగిల్? రాజ్? సృష్టించిన వారు ఘోరంగా ఓడిపోతున్నారు. బిహార్? అభివృద్ధి కేవలం ఎన్డీఏతోనే సాధ్యం అవుతుంది."

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు...



- ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో ఘోర రైలు ప్రమాదం
- ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొన్న ప్యాసింజర్ రైలు
- గూడ్స్ రైలుపైకి ఎక్కిన ప్యాసింజర్ రైలు కోచ్
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో నేడు ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. మిగతా..2లో

## లాలూ కొడుకు సీఎం, సోనియా గాంధీ
# కుమారుడు ప్రధాని కాలేరు

- బిహార్? ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్? షా
- వారసత్వ రాజకీయాలపై విమర్శలు
- కమలం గుర్తుకే ఓటు వేయాలని పిలుపు



ఢిల్లి: బిహార్‌లో ఎన్నికల ప్రచారంలో ఆర్?జేడీ అధినేత లాలూ ప్రసాద్ యావద్, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. లాలూ కుమారుడు సీఎం, సోనియా కుమారుడు ప్రధాని కాలేరని విమర్శించారు. బిహార్?లో తిరిగి ఆర్?జేడీ 'జంగల్‌రాజ్' ఏర్పడకుండా కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం దర్భంగా జిల్లాలో వరుసగా జరిగిన వేర్వేరు ప్రచారసభల్లో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఆర్?జేడీ, కాంగ్రెస్? నేతలు ప్రజల కంటే కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. లాలూ-రాబ్రీ తమ కుమారుడిని ముఖ్యమంత్రిగా, సోనియా గాంధీ తన కుమారుడిని ప్రధానమంత్రిగా చేయాలనుకుంటున్నారు. లాలూ కుమారుడు సీఎం, సోనియా గాంధీ కుమారుడు ప్రధాని కాలేరని నేను చెబుతున్నా. బిహార్‌లో సీఎంగా నీతీశ్? కుమార్ ఉంటే, దిల్లీలో ప్రధాని కుర్చీలో నరేంద్ర మోదీ ఉన్నారు' అని అమిత్? షా పేర్కొన్నారు. నవంబర్ 6న తప్పు చేస్తే బిహార్‌లో హత్యలు, లూటీలు, అపహరణలు, మిగతా..2లో

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్




- డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని ఆదేశం
- రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు
- నివేదిక పంపాలని కలెక్టర్, ఆర్టీసీ ఎండీలకు కూడా ఆదేశం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో
# అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

- తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ
- పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ
- ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ



అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో మిగతా..2లో

## వ్యవసాయ రంగం అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి మూలం




- దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
- అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నోవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించుకోవడమేనని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

## ఎర్రచందనం సాగుదారులకు జాతీయ జీవవైవిధ్య అథారిటీ నిధులు

- ఏపీలోని 198 మంది రైతులకు రూ. 3 కోట్లు విడుదల
- నాలుగు జిల్లాల్లోని రైతులకు ఆర్థిక ప్రయోజనం
- రైతుకు రూ. 33,000 నుంచి రూ. 22 లక్షల వరకు సాయం
- ఈసారి నిధుల పంపిణీలో ఆంధ్రా యూనివర్సిటీకి కూడా లబ్ధి




## తెలంగాణకు మూడు రోజుల వర్ష సూచన

- బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాల ప్రభావం
- బుధ, గురువారాల్లోనూ అక్కడక్కడ వర్ష సూచన
- గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో నమోదైన వర్షపాతం

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన అందించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ తీరానికి ఆనుకొని మధ్య బంగాళాఖాతంలో



## జగన్ పర్యటనలో వైఎస్సార్సీపీ శ్రేణుల అత్యుత్సాహం - నిబంధనలు ఉల్లంఘన




- పోలీసులతో మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ వాగ్వాదం
- జగన్ కాన్వాయ్ వాహనాలు ఢీకొని పలువురికి స్వల్ప గాయాలు

అమరావతి : కృష్ణా జిల్లాలో జగన్ పర్యటనలో వైఎస్సార్సీపీ నేతలు అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. రైతుల్ని పరామర్శించేందుకు రోడ్డు మార్గంలో వెళ్తున్న సమయంలో పెనమలూరు నియోజకవర్గం గోశాలలో వైఎస్సార్సీపీ నేతలు నిబంధనలు లెక్కచేయకుండా డీజే ఏర్పాటు చేశారు. డీజేకి అనుమతి లేదని పోలీసులు అడ్డుకుని, వాటిని తొలగించారు. మిగతా..2లో

## జగన్ హయాంలో రైతుల సమస్యలు
# అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా..

- కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డిపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రైతుల పేరు మీద వైసీపీ నేతలు చేస్తున్న నాటకాలు ఆపాలని హితవు పలికారు మంత్రి అచ్చెన్నాయుడు.
- గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు ఆలోచించారు.



అమరావతి, నవంబరు4 : కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి పై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పేరు మీద వైసీపీ నేతలు చేస్తున్న నాటకాలు ఆపాలని హితవు పలికారు. కడప జిల్లాలో ఏమి జరుగుతోందో చూడని అవినాశ్‌కి.. ఇప్పుడు రైతులపై అంత ఆకస్మికంగా ప్రేమ ఎందుకు..? వచ్చిందని ప్రశ్నించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఉల్లి రైతులు నష్టపోకూడదని సీఎం చంద్రబాబు ఆలోచించి హెక్టార్‌కి రూ.50,000 చొప్పున అందజేయాలని నిర్ణయించారని తెలిపారు. తమ ప్రభుత్వంలో రూ.104 కోట్ల 57లక్షల ఉల్లి రైతులకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఉల్లి ధరలు తగ్గుముఖం పట్టినప్పుడు క్వింటాకు రూ.1200 వెచ్చించి మార్కెటింగ్, మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్ నందు మిగతా..2లో

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి
# కేంద్రం భారీ నిధులు...



- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారులకు కేంద్రం భారీ చేయూత
- ప్రత్యేక సాయం కింద రూ.2000 కోట్లు మంజూరు
- పనుల నాణ్యతపై రాజీపడొద్దని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ రహదారుల రూపురేఖలను మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో అడుగు వేసింది. రాష్ట్రంలోని పల్లెల్లో దెబ్బతిన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణం కోసం 'స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్' (సాస్కి) పథకం కింద రూ.2,000 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో గ్రామాల్లో రహదారుల వ్యవస్థను మెరుగుపరచనున్నట్టు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రహదారుల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులు నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. నిర్మాణం ప్రారంభమైనప్పటి

మొదటి పేజి తరువాయి

## ఏపీ పల్లెల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్రం భారీ నిధులు...

నాణ్యతను తనిఖీ చేయడం తప్పనిసరి అని తెలిపారు. ప్రమాణాలకు విరుద్ధంగా పనులు చేపట్టినా, ఏవైనా అవకతవకలు జరిగినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే, పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి ప్రత్యేకంగా రూ.35 కోట్లు కేటాయించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంతో ప్రతి గ్రామానికీ పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే రహదారులను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణకు మూడు రోజుల వర్ష సూచన

సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఒక ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీనికి తోడు ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తులో మరో ఆవర్తనం ఏర్పడింది. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణలో వాతావరణం మారిందని, వర్షాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా మంగళవారం రాష్ట్రంలోని నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడవచ్చని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఇక బుధ, గురువారాల్లో సైతం రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, గడిచిన 24 గంటల్లో జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, వికారాబాద్, మహబూబ్‌నగర్, ఖమ్మం, కొత్తగూడెం తదితర జిల్లాల్లో ఇప్పటికే తేలికపాటి వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ వెల్లడించింది.

## ఛత్తీస్‌గఢ్‌లో గూడ్స్ రైలును ఢీకొట్టిన ప్యాసింజర్ రైలు...

ఈ దుర్ఘటనలో కనీసం ఆరుగురు మరణించినట్లు భావిస్తున్నారు. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాద స్థలం నుంచి వచ్చిన వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు ఆరుగురు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి. గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. నష్టం అంచనా వేయడంతో పాటు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

### ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

### ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ

జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హోస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ద్వారా రానున్న రెండేళ్లలో సుమారు వెయ్యి మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి జర్మనీ సహకారం అవసరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ, జర్మనీ భాగస్వామ్యం మరింత బలపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్స్ రంగాల్లో జర్మనీ కంపెనీలను పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

## చేవెళ్ల బస్సు ప్రమాదం.. సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మానవ హక్కుల కమిషన్

రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గేటు వద్ద కంకర లోడుతో వస్తున్న టిప్పర్... బస్సును ఢీకొనడంతో 19 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ఘటనను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, డిసెంబర్ 15వ తేదీలోపు సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశించింది. ఈ మేరకు రవాణా శాఖ, హోంశాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీలను సైతం నివేదిక పంపాలని ఆదేశించింది. ప్రమాద సమయంలో ట్రక్కులోని కంకర బస్సులోని ప్రయాణికులపై పడటంతో ఊపిరాడక వారు మృతి చెందారు.

## కర్నూలు నుంచి చేవెళ్ల దాకా.. హద్దుమీరిన నిర్లక్ష్యం

విశాలమైన మన దేశంలో రోడ్డు ప్రమాదాలు జరగడం సహజమే.. అయినా కానీ ఆయా ప్రమాదాలకు కారణాలు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి రోడ్డు, డ్రైవింగ్ సంబంధిత కారణాలు, ఇక రెండవది వ్యవస్థీకృత లోపాల మూలాన జరిగే యాక్సిడెంట్స్. దీనికి ప్రధానంగా వ్యవస్థలలో ఉన్న లోపాలే కారణం.

క్వాంటం వ్యాలీ నుంచి గూగుల్ ఏఐ హబ్‌దాకా.. టెక్నాలజీ విప్లవానికి ఏపీ వేదిక

రోడ్డు డ్రైవింగ్ కారణాలలో అతివేగం డ్రైవర్ల సమన్వయ లోపంలో రాత్రి వేళ డ్రైవర్లు నిద్రమత్తులో ఉండడం వంటివి ప్రధానంగా కనిపిస్తాయి. కర్నూలు ఘటనలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన తర్వాత డ్రైవర్ వెంటనే బస్సును ఆపకపోవడం, చిన్న ప్రమాదంగా భావించడం కూడా తీవ్రతను పెంచింది. ఆ బస్సు ప్రమాదం, అక్కడ జరిగిన అగ్నిప్రమాదం రాష్ట్రంలోనే కాక, దేశవ్యాప్తంగా రవాణా భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తింది. రాత్రివేళ జరిగిన ఈ ఘోర ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధమై, ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం. రోడ్డు ప్రమాదాల కంటే కూడా బస్సు అగ్నిప్రమాదాలు మరింత ఎక్కువ ప్రాణ నష్టానికి కారణమవుతున్నాయి.

ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ తప్పనిసరా?.. ప్రభుత్వం ఉపశమనం కలిగించాలి!

### ఒక్క భద్రత కూడా పాటించలే...

సాధారణంగా బస్సు ప్రమాదాలకు అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రధాన కారణాలు అవుతుంటాయి. అయితే, కర్నూలు ఘటనలో బస్సు ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం వల్ల ప్రమాదం మొదలైనట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. బైక్‌ను ఈడ్చుకెళ్లడం వల్ల ఇంధన ట్యాంక్ దెబ్బతిని, డీజిల్ రోడ్డుపై చిందడం, ఇంజిన్ వేడితో నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ చిన్న ప్రమాదమే ఇంతటి ఘోర విషాదంగా మారడానికి అనేక భద్రతా లోపాలు కారణమయ్యాయి. అత్యవసర ద్వారాలు పనిచేయకపోవడం, అద్దాలు పగలగొట్టే హ్యామర్లు అందుబాటులో లేకపోవడం, బస్సులో ఖాళీ ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు ఉండడం వంటి నిర్లక్ష్యాలు మంటల నుండి ప్రయాణికులు తప్పించుకునే అవకాశాన్ని పూర్తిగా లేకుండా చేశాయి.

పురుషాధిక్య జపాన్‌లో మహిళా నాయకత్వం %-% సనే తకైచి కొత్త అధ్యాయం

లిథియం బ్యాటరీలు పేలి ప్రాణాలు హరీ..

వాహన లోపాలకు వస్తే, ఇక్కడ ట్రావెల్స్ యాజ మాన్యం బాధ్యత చాలా ఎక్కువగా ఉంది. నిబంధనలకు విరుద్ధంగా లగేజీ క్యాబిన్‌లో అధిక సంఖ్యలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర సులభంగా అంటు కునే పదార్థాలను రవాణా చేయడం మంటల తీవ్రతను పెంచింది. ముఖ్యంగా, లిథియం బ్యాటరీలు అధిక వేడికి పేలిపోవడం వల్ల మంటలు వేగంగా ప్రయాణికుల కంపార్ట్‌మెంట్‌కు వ్యాపించాయి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు పనిచేయకపోవడం, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ లేక పోవడం అనేది స్పష్టమైన భద్రతా నియమాల ఉల్లంఘన.

కవిత్వం కాదు.. ఇదొక యుద్ధభేరి!

పరోక్ష బాధ్యత వీళ్లదే..

ఈ నిర్లక్ష్యానికి ట్రావెల్స్ యజమానులే మొదటి బాధ్యులు. అంతేకాకుండా రవాణా శాఖ అధికారులు కూడా తగిన తనిఖీలు చేయకుండా, నిబంధనలు ఉల్లంఘించిన వాహ నాలను రోడ్లపై తిరగడానికి అను మతించడం వల్ల వారు కూడా పరోక్షంగా బాధ్యత వహించాలి. ద్విచక్ర వాహనాలను నడిపేవారికి హెల్మెట్ లేకపోతే ఫైన్ వేసే అధికారులకు ఇటువంటి సరైన పర్మిట్లు లేని బస్సులు కనిపించవా? అన్నదే సామాన్యుని మదిలో మెదులుతున్న ప్రశ్న ! ఇప్పటికైనా వారు కళ్లు తెరిచి హడావుడి చెకింగ్‌లు కాకుండా సరైన పర్మిట్లు లేని బస్సులపై కొరడా ఝుళిపించాలి. రోడ్లపై పెట్రోలింగ్ పెంచాలి.

హద్దుమీరిన నిర్లక్ష్యానికి పరాకాష్ట

కర్నూలు బస్సు దుర్ఘటన కేవలం ఒక రోడ్డు ప్రమాదం కాదు, ఇది మన రవాణా వ్యవస్థలోని లోపాలను, నియం త్రణ లేమిని, లాభాపేక్షతో కూడిన నిర్లక్ష్యాన్ని చూపించే ఒక హెచ్చరిక. నిండు ప్రాణాలను బలిగొన్న ఈ విషాదం నుండి మనం గుణపాఠం నేర్చుకోవాలి. కేవలం దర్యాప్తు నివేదికలు సమర్పించడం కాకుండా, ప్రభుత్వాలు, రవాణా శాఖ అధికారులు, ట్రావెల్స్ యాజమాన్యాలు కలిసి కట్టుగా చిత్తశుద్ధితో పనిచేసి భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలి. ప్రతి పౌరుడి ప్రాణం విలువైంది. ఇకపై ఇటువంటి విషాదాలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం తక్షణ కర్తవ్యం.

మరో ఘోర రోడ్డు ప్రమాదం..

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన తాజా ఘటనలో ఆర్టీసీ బస్సును కంకర లోడు టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో బస్సు కుడి వైపు పూర్తిగా నుజ్జునుజ్జయింది. బస్సులో 70 మంది ప్రయాణి కులున్నారు. కంకర కింద ఇరుక్కుపోయి 24 మంది మృతి చెందారు. టిప్పర్ బోల్తా పడడంతో డ్రైవర్ అక్కడి కక్కడే మృతిచెందారు. ఈ మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు, ఉద్యోగులు. పేరుకే ఆర్టీసీ బస్సే అయినా, ప్రైవేట్ బస్సును లీజుకు తీసుకున్నారని సమాచారం. ఎట్లా ఈ పరిస్థితి మారేది? బయటికి వెళ్లిన వాళ్లు ఇక తిరిగి వస్తారనే నమ్మకం పూర్తిగా నశించిపోతూ ఉంది. మళ్లీ మళ్లీ అదే మాట..'ఇక్కడ కుక్కల ప్రాణాలకు ఉన్న విలువ మనుషుల ప్రాణాలకు లేదు. సత్యం'.

# ఎర్రచందనం సాగుదారులకు జాతీయ జీవవైవిధ్య అథారిటీ నిధులు

మొదటి పేజి తరువాయి

ఎర్రచందనం సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతులకు జాతీయ జీవవైవిధ్య అథారిటీ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని 198 మంది రైతులు, సాగుదారులతో పాటు ఒక విద్యా సంస్థకు కలిపి మొత్తం రూ. 3 కోట్లను మంగళవారం విడుదల చేసింది. జీవ వనరుల సుస్థిర వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిధులను పంపిణీ చేసినట్లు ఓ అధికారి తెలిపారు. 'యాక్సెస్ అండ్ బెనిఫిట్-షేరింగ్' ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా ఈ ఆర్థిక సాయాన్ని అందించారు. లబ్ధిదారుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, నెల్లూరు, తిరుపతి, కడప జిల్లాల్లోని 48 గ్రామాలకు చెందిన రైతులు ఉన్నారు. ఈ నిధుల విడుదలలో ఆంధ్రా యూనివర్సిటీ కూడా ప్రయోజనం పొందింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డు ద్వారా ఈ నిధుల పంపిణీ జరిగింది. వినియోగదారులకు సరఫరా చేసిన ఎర్రచందనం కలప పరిమాణాన్ని బట్టి, ఒక్కో రైతుకు రూ. 33,000 నుంచి గరిష్ఠంగా రూ. 22 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. కలప అమ్మకం ద్వారా వచ్చిన విలువ కంటే లబ్ధిదారులు అధిక మొత్తంలో ప్రయోజనం



పొందుతున్నారని అధికారులు పేర్కొన్నారు. ఎర్రచందనం పరిరక్షణకు, రైతులకు ప్రోత్సాహం అందించేందుకు ఎన్‌బీఏ ఈ చర్యలు చేపట్టింది. గతంలో కూడా ఎన్‌బీఏ భారీగా నిధులను విడుదల చేసింది. ఎర్రచందనం సంరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్, కర్ణాటక అటవీ శాఖలు, ఏపీ రాష్ట్ర జీవవైవిధ్య బోర్డుకు కలిపి రూ. 48 కోట్లు, తమిళనాడు రైతులకు రూ. 55 లక్షలు అందజేసింది. ఎర్రచందనంపై 2015లో ఎన్‌బీఏ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ కమిటీ సూచనల ఫలితంగానే, 2019లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ సాగు చేసిన ఎర్రచందనం ఎగుమతికి అనుమతిస్తూ విధానపరమైన సడలింపులు ఇచ్చింది. జీవవైవిధ్య పరిరక్షణను లాభదాయకమైన జీవనోపాధిగా మార్చవచ్చని ఈ కార్యక్రమం నిరూపిస్తోందని, స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడమే తమ లక్ష్యమని అధికారులు వివరించారు.

# జగన్ హయాంలో రైతుల సమస్యలు అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా..

మొదటి పేజి తరువాయి

సుమారు రూ.17 కోట్ల 22 లక్షల విలువ గల ఉల్లి పంటను కొనుగోలు చేశామని చెప్పుకొచ్చారు. ఉల్లి పంట పాడవ్వకుండా రైతులకు తమ ప్రభుత్వం మేలు చేసిందని వివరించారు. 2020లో వైసీపీ హయాంలో ఉల్లి ధర పడిపోతే మద్దతు ధర రూ.770లు ప్రకటించడం తప్పా చేసిందేమీ లేదని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో మార్క్‌ఫెడ్ ద్వారా కేవలం 129 మంది రైతుల నుంచి 970 మెట్రిక్ టన్నుల ఉల్లిని మాత్రమే సేకరించి, రైతులకు కేవలం రూ.75 లక్షలు మాత్రమే చెల్లించిన విషయం అవినాష్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ హయాంలో క్వింటాకు ఉల్లి ధర రూ.770 నిర్ణయించారని, కానీ



రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు ఉత్తమ నిర్ణయంతో క్వింటాకు రూ.1200 పెట్టి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లలో రైతుల సమస్యలు అవినాశ్‌రెడ్డికి కనిపించలేదా..? అని ప్రశ్నించారు. ఎన్నికలు వచ్చినప్పుడు, విపత్తుల సమయంలో మాత్రమే వైసీపీ నేతలు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు మంత్రి అచ్చెన్నాయుడు. గత ఐదేళ్లు రైతులు ఇబ్బందులు పడుతుంటే అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నారా..? అని ప్రశ్నించారు. నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో పెట్టింది కూటమి ప్రభుత్వం కాదని%ొ% గత జగన్ ప్రభుత్వ గందరగోళ విధానాలేనని ఎద్దేవా చేశారు. రైతుల పేరు చెప్పుకుంటూ రాజకీయ లాభం చూడటం అవినాశ్‌రెడ్డి స్వభావమని విమర్శించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత అవినాశ్‌రెడ్డికి లేదని ఫైర్ అయ్యారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు. అన్నదాతలకు అందచేస్తున్న పథకాలు, ధరలు తగ్గినప్పుడు వారికి ఇస్తున్న పరిహారాలు వైసీపీ నేతల కళ్లకు కనపడటం లేదా..? అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నల వర్షం కురిపించారు.

# లాలూ కొడుకు సీఎం, సోనియా గాంధీ కుమారుడు ప్రధాని కాలేరు

మొదటి పేజి తరువాయి

బెదిరింపులు నిత్యకృత్యమవుతాయని అమిత్? షా హెచ్చరించారు. ప్రధాని మోదీ సారథ్యంలో మాత్రమే బిహార్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎన్?డీఏ తిరిగి అధికారంలోకి వస్తే బిహార్ ప్రజలు వైద్యం కోసం ఢిల్లీ, పట్నాకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, దర్భంగాలోనే నాణ్యమైన వైద్యసేవలు పొందవచ్చని అమిత్‌షా తెలిపారు. అలాగే ఎన్?డీఏ అధికారంలోకి వస్తే 26వేల కోట్లు ఖర్చు చేసి కోసి నదిజలాలను వ్యవసాయం కోసం వినియోగించేటమే కాకుండా వరదలకు అడ్డుకట్ట వేయనున్నట్లు హామీ ఇచ్చారు. అలాగే రానున్న 5 సంవత్సరాల్లో ప్రతి జిల్లాకు ఒక ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీ వస్తాయని తెలిపారు.

### కిసాన్ సమ్మాన్ నిధి పెంపు ప్రకటన

ఎన్?డీఏ అధికారంలోకి వస్తే 26వేల కోట్లు ఖర్చు చేసి కోసి



నదిజలాలను వ్యవసాయం కోసం వినియోగించేటమే కాకుండా వరదలకు అడ్డుకట్ట వేయనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.6వేలు సహాయాన్ని అందిస్తున్నారు. బిహార్?లో ఎన్?డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మొత్తాన్ని రూ.9వేలకు పెంచుతాం. మోదీ ప్రభుత్వం వరికి రూ.2,369, మక్కజొన్నకు రూ.2,400, గోధుమకు రూ.2,600 కనీస మద్దతు ధర నిర్ణయించింది. అలాగే బిహార్? రైతుల కోసం ఈ పంటలను ఎంఎస్?పీ ధరలకే కొనుగోలు చేయడం కూడా ప్రారంభించింది.

### 'ఈసారి అలాంటి పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయ్'

రాష్ట్రంలో రోడ్లు నిర్మించడం లాలూ సిద్ధాంతం కాదని అమిత్ షా విమర్శించారు. రోడ్లు నిర్మించకపోతే పోలీసులు నేరస్థులను దగ్గరికి చేరుకోలేరనేది లాలూ సిద్ధాంతమని అన్నారు. కానీ తమ ప్రభుత్వం రోడ్లు నిర్మించిందని, ఇప్పుడు పోలీసులు ఆ జంగిల్ రాజ్ నేరస్థులను జైలుకు పంపుతున్నారని పేర్కొన్నారు. ఇక ప్రధాని మోదీని, ఆయన తల్లిని ఆర్?జేడీ-కాంగ్రెస్ అవమానించిందని అమిత్? షా పునరుద్ఘాటించారు. రానున్న ఎన్నికల్లో అటువంటి రాజకీయ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని అన్నారు. బిహార్? ప్రజలు ఈ అవమానికి ప్రతీకారం తీర్చుకుంటారని అన్నారు.

# జగన్ పర్యటనలో వైఎస్సార్సీపీ శ్రేణుల అత్యుత్సాహం - నిబంధనలు ఉల్లంఘన

మొదటి పేజి తరువాయి

డీజే పెడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. కృష్ణా జిల్లా గోపువానిపాలెంలో మాజీ %మీూా% కైలే అనిల్, వైఎస్సార్సీపీ శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించారు. హైవేపై ట్రాఫిక్ ఇబ్బంది కలిగించొద్దని వైఎస్సార్సీపీ నాయకులకు పోలీసుల సూచించారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే అనిల్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనిల్?కు మద్దతుగా వైఎస్సార్సీపీ శ్రేణులు నినాదాలు చేశారు. ఏం చేస్తారో చేసుకోండి హైవే మీద ఉంటాం అంటూ పోలీసులతో మాజీ అనిల్ దురుసుగా మాట్లాడారు. పమిడిముక్కల సీఐ చిట్టిబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైఎస్సార్సీపీ నేతల తీరుతో హైవేపై వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

### జగన్ పర్యటనలో వైఎస్సార్సీపీ శ్రేణుల అత్యుత్సాహం - నిబంధనలు ఉల్లంఘన

వాహనాలు ఒకదానికి ఒకటి ఢీ: కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద జగన్ కాన్వాయ్?లోని వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు ఎంత మొర పెట్టుకుంటున్నా వినకుండా జగన్ కాన్వాయ్ ఇష్టం వచ్చినట్లు వెళ్లోంది. పెనమలూరు నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో పెనమలూరు, గోశాల, గండిగుంట ప్రాంతాల్లో జగన్ ఆగి రైతులతో మాట్లాడుతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే జగన్ మాట్లాడేందుకు అనుమతులు లేకపోవడంతో పెనమలూరులో కేవలం అభివాదం చేసుకుంటూ ముందుకు సాగారు. గోశాల వద్ద రైతులు తెచ్చిన ఎండిపోయిన వరి కంకులు అరటి మొక్కలను చూశారు. రైతులతో మాట్లాడుతూ దెబ్బతిన్న పంటను అధికారులు గుర్తించారా లేదా అని ప్రశ్నించారు. అనంతరం ఐదు నిమిషాలు పాటు ప్రజలకు అభివాదాలు చేస్తూ ముందుకు కదిలారు. పామర్రు నియోజకవర్గం పమిడిముక్కల పోలీసుల ముందస్తు జాగ్రత్త పడ్డారు. నిబంధనలు ఉన్నప్పటికీ జగన్ భారీ కాన్వాయ్? ర్యాలీగా పామర్రు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ అస్తవ్యస్తమైంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని గోపువానిపాలెంలో పోలీసులు ట్రాఫిక్ నిలిపేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త కోసమే ట్రాఫిక్ నిలిపినట్లు పమిడిముక్కల సీఐ చిట్టిబాబు వెల్లడించారు. కాగా కృష్ణా జిల్లాలో జగన్ పర్యటనకు పోలీసులు షరతులతో కూడిన అనుమతి మాత్రమే ఇచ్చారు. తుపాను ప్రబావంతో దెబ్బతిన్న పంటలను జగన్



పరిశీలించేందుకు వచ్చారు. అయితే అడుగడుగునా నిబంధనలను ఉల్లంఘించారు. పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో జగన్ పర్యటన సాగింది. జగన్ పర్యాటనల్లో గతంలో జరిగిన పలు ఘటనల నేపథ్యంలో వైఎస్సార్సీపీ నేతలు నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించినా వినిపించుకోలేదు. రామరాజుపాలెం, ఆకుమర్రు, సీతారామపురం, ఎస్.ఎన్ గొల్లపాలెంలో మాత్రమే పర్యటనకు అనుమతి ఇచ్చారు. ఆయా గ్రామాలలో 500 మందికి, 10 కాన్వాయ్ వాహనాలకు మాత్రమే అనుమతి ఉంది. జగన్ పర్యటనలో ద్విచక్ర వాహనాల వినియోగానికి అనుమతి ఇవ్వలేదు.

# వ్యవసాయ రంగం అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి మూలం

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, నవంబరు4 : దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించుకోవడమేనని పేర్కొన్నారు. ఇవాళ(మంగళవారం) హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. దేశంలోని 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు కిషన్‌రెడ్డి.

వ్యవసాయ రంగం కీలక పాత్ర..

వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో



భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో తొలిస్థానంలో నిలిచాం..

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా మన దగ్గరి నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయ్ యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశాం..

2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## పురుషాధిక్య జపాన్‌లో మహిళా నాయకత్వం సనే తకైచి కొత్త అధ్యాయం

జపాన్ దేశ తొలి మహిళా ప్రధాన మంత్రిగా 64 ఏండ్ల సనే తకైచి ఎంపిక కావడం ఓ అద్భుత చరిత్ర. పురుషాధిక్య జపాన్‌లో ఒక మహిళ దేశ ప్రధానిగా ఎంపిక కావడం ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తున్నది. 64 ఏండ్ల సనే తకైచి కోబ్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ పట్టా పొందారు. ఆటో మోటివ్ సంస్థలో తండ్రి, పోలీసు శాఖలో తల్లి పనిచేసే వారు. ఈమె హెవీ మెటల్ డ్రమ్మర్‌గానే కాకుండా పియానో వాయిద్యకారిణిగా కూడా పేరు తెచ్చుకుంది. స్కూబా డైవర్, రచయిత్రి, శాసనసభ్యురాలు, టీవీ ప్రసారకురాలిగా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి జపనీయుల మన్ననలు పొందారు. 2025 నుంచి లిబరల్ డెమొక్రటిక్ పార్టీకి అధ్యక్షురాలిగా సేవలు అందించారు. గత పదేళ్లకు పైగా మంత్రి పదవులు కూడా నిర్వహించిన ఈమె 1993 - 94ల్లో స్వతంత్ర అభ్యర్థిగా, 1994లో లిబరల్స్ సభ్య రాలిగా, 1994 - 1996 మధ్య ఎన్‌ఎఫ్‌పిలో చేరి సభ్యురాలిగా ప్రజాసేవ చేశారు. నవంబర్ 1996లో ఎల్‌డిపీలో చేరి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. 'టకు యమమోటో'ను వివాహమాడిన ఈమెకు ముగ్గురు సంతానం. 2021లో జరిగిన పార్టీ నాయకత్వ ఎన్నికల్లో మూడవ స్థానంలో నిలిచిన తకైచి 2022 నుంచి 2024 వరకు ఆర్థిక భద్రతా సహాయ మంత్రిగా పని చేసింది. స్వలింగ వివాహాలను వ్యతిరేకించిన తకైచి జీవిత భాగస్వాములకు ప్రత్యేక ఇంటి పేర్లను గుర్తించడంతో పాటు జపాన్ సింహాసనంపై స్త్రీ వారసత్వం వంటి సామాజిక అంశాలపై సంప్రదాయవాద వైఖరి తీసుకున్నారు. వివాదాస్పదమైన యసుకుని పుణ్యక్షేత్రాన్ని క్రమం తప్పకుండా సందర్శించే తకైచి తైవాన్ అనుకూల, చైనా ప్రతికూల భావాలను వ్యక్తం చేసేవారు. నేడు జపాన్ జనాభాలో వృద్ధులు అధికంగా ఉండటం తకైచి పాలనకు ఒక అగ్ని పరీక్ష కానుంది. రోజురోజుకు జపాన్‌లో జనాభా తగ్గుతూ వృద్ధుల సంఖ్య పెరుగుతూ పనిచేసే బలగాలు తగ్గడంతో అభివృద్ధి కుంటుపడే విషమ పరిస్థితి

అక్షర విజేత




# ఆకాశానికి తాకేలా అక్రమ భవనం

## ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా భవనం నిర్మిస్తున్న బిల్డర్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** గండిపేట్ మండలం మణికొండ మున్సిపల్ పరిధి పుప్పాలగూడ లో టి.ఎస్.బి.పాస్,కు పంగనామాలు పెడుతూ ఓ బిల్డర్ తన ఇష్టానుసారంగా ఆకాశానికి తాకేలా భారీ భవన నిర్మాణం ఎధేచ్చగా జరుపుతున్నాడు, మున్సిపల్ నుండి అనుమతులు పొందింది ఒకేత్తయితే, నిర్మాణం మరో ఎత్తు నిర్మిస్తున్నాడు. ఇలా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ అధికారులకు సవాల్ విసురుతూ తన ఇష్టానుసారంగా భవన నిర్మాణాన్ని నిర్మిస్తున్నాడని స్థానికులు చెప్పుకొచ్చారు. తక్షణమే ఈ భవన నిర్మాణంపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే భవన నిర్మాణాన్ని చేపట్టేలా అధికారులు కట్టడి చేయాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ముక్కు మూసుకోవాల్సిందే..



**అక్షయ విజేత వనపర్తి ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ అంతేనే ఇప్పుడు జనాలు భయపడుతున్నారు అవసరమైతే రూపాయి అప్పు చేసిన సరే ప్రవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు తప్ప. ప్రభుత్వ ఆసుపత్రికి రానంటే రాను అంటున్నారు ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్య లోపంతో పంది చనిపోయి మురుగు వాసన కొడుతున్న పట్టించుకోని అధికారులు చికిత్స సంగతి పక్కన పెడితే ఆసుపత్రి పారిశుద్ధ్య లోపంతో కంపు కొడుతూ తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి మరో గత్యంత లేక ముక్కు మూసుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తున్నారు రోగాల బారిన పడి చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి వస్తే ముక్కు మూసుకోవాల్సిందే వారం రోజుల నుంచి కంపు కొడుతున్న అధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్య లోపం రోగాల బడిన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ఏడుపాయల వనదుర్గాదేవిని దర్శించుకున్న ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి-సభ్యులు







**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రసిద్ధపుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి- సభ్యులు దర్శించుకొని కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం ఏడు పాయలను వచ్చిన ఫుడ్ కమీషన్ చైర్మన్-సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కమీషన్ సభ్యులు ఒరగంటి ఆనంద్,కొంతం గోవర్ధన్ రెడ్డి, రంగినేని శారద, ములుకుంట్ల భారతి, బుఖ్య జ్యోతి లు వన దుర్గాదేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వీరికి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. వీరి వెంట అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీఓ మైపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస చారీ, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొత్త బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించాలి

## బెల్లంపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలి

## ఏం సిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్



**అక్షర విజేత బెల్లంపల్లి :** ఎంసీపీఐయు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం ఎం సి పి యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో కొత్త బస్టాండ్ నుంచి కాంటవరకు రోడ్డు వెడల్పు చేస్తున్న కార్యక్రమం సందర్భంగా బస్సులను కొత్త బస్టాండ్ లోనే నిలిపివేయడం జరుగుతుందని బస్టాండ్ వచ్చే ప్రజలు, నీటి సౌకర్యం లేక, బాత్రూంలు అపరిశుభ్రంగా వుంటున్నాయిని, అదేవిధంగా బస్టాండ్ ఏరియాలో చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయని, బస్టాండ్ ఆవరణలో కరెంటు లేక వీధిలైట్లు లేక, ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ లోపలకి ఉన్నందున పోలీసుల ఆధ్వర్యంలో రాత్రిపూట ఒక్కసారైనా బస్ స్టాండ్ లోపల పర్యవేక్షించాలని కోరడం జరిగింది కొత్త బస్టాండ్ లోని పలు సమస్యలు తీర్చని లేని యెడల ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరెపల్లి రమేష్, పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును గమనించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఫైర్ ఆఫీసర్ శంకర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు ధన్వాల్, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కార్మికుల హక్కుల హరించే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్ర మెహన్.

## ఇబ్రహీంపట్నం నూతన మున్సిపల్ కన్వీనింగ్ కమిటీ ఎన్నిక.

## సీఐటీయూ నూతన మున్సిపల్ కన్వీనర్ గా చింతపట్ల ఎల్లేశ.






**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** అన్ని రంగాలలో పని చేస్తున్న కార్మికులతో మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితి సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్ర మెహన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్య దర్శి వై.స్వప్న హాజరై నూతన కన్వీనర్ కమిటీ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల హరించే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చించి, అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 45 కార్మిక చట్టాలను కుదుంచి కార్మికులను శ్రమ దోపిడీ గురి చేస్తున్నారు. కాబట్టి కార్మికులందరిని ఏకం చేసి కార్మికుల హక్కుల కోసం, కార్మిక వ్యతిరేక చట్టలపై, కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ బెన్ఫిట్ ఇతర సమస్య కోసం పోరాటం చేస్తామని అన్నారు. సీఐటీయూ నూతన మున్సిపల్ కన్వీనర్ గా చింతపట్ల ఎల్లేశను ఎన్నుకోవడం 21 మంది సభ్యులతో కమిటీ ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు జి.బాలమణి, బిసిడబ్ల్యూ యూనియన్ నాయకులు ఎం.దశరథ, సిహెచ్.యాదయ్య, జి.అంకమారావు, ఎం.నర్సింహా, సిహెచ్.కుమార్, వెంకటేష్ , ఈ.వీరేషం, బి.యాదగిరి, అమాలి యూనియన్ దుర్గయ్య, జంగయ్య, ఎండీఎం శిరీష, ప్రేమలత, మున్సిపల్ యూనియన్ జంగమ్మ, యాదమ్మా తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీ ఏర్పాటు

## కుమ్మరిగూడలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీ భవనాలు అవసరమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు.చించల్ పేట్ గ్రామంలో 46 లక్షల నిధులతో జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నవాబ్ పేట్ మండలం మూలమడ గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనంకు శంకుస్థాపన చేశారు. నవాబ్ పేట్ మండలం కుమ్మరిగూడ గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనంకు శంకుస్థాపన చేశారు. మాదారం గ్రామంలో 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనంకు శంకుస్థాపన చేశారు. తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. నవాబ్ పేట్ మండల కేంద్రంలోని గ్రామంలో 54 లక్షల నిధులతో జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మాదిరెడ్డిపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమాలలో నవాబుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గీతాసింగ్ రాథోడ్ గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావు గారి వెంకట్ రెడ్డి, మాదిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిట్టెపు మల్లారెడ్డి, కందాడ నాగిరెడ్డి, కుమ్మరిగూడెం మాజీ సర్పంచ్ పద్మ, మాజీ ఉప సర్పంచ్ గోపాలకృష్ణ, నాయకులు ప్రభాకర్ రెడ్డి బ్రహ్మానంద రెడ్డి సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి బి శ్రీనివాస్ రెడ్డి



పంచాయతీ కార్యదర్శి మనోహర్ ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల నిర్వహణ మెరుగుపడాలి



## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## విద్యాశాఖ పనితీరుపై సమీక్ష





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ తీరు మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం అన్ని మండలాల ఎం.ఈ.ఓలతో విద్యా శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని అన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధిస్తూ, ఫలితాలు గణనీయంగా మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రత్యేకించి పదవ తరగతిలో ఉత్తీర్ణత మెరుగుపడాలన్నారు. పాఠశాలల్లో మంజూరయ్యే అభివృద్ధి, మరమ్మతు పనులకు సంబంధించిన పూర్తి వివరాలు ఎం.ఈ.ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలిసి ఉండాలని అన్నారు. అప్పుడే వారు ఆ పనులను పర్యవేక్షిస్తూ, నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడగల్గుతారని కలెక్టర్ అన్నారు. ఏయే పనులకు ఎన్ని నిధులు కేటాయించబడ్డాయి, పనులు చేపట్టాల్సిన ఏజెన్సీ గురించి వివరాలు సేకరించి పనులు సకాలంలో చేపట్టేలా చొరవ చూపాలన్నారు. ఆయా పాఠశాలల్లో పెండింగ్ లో ఉండిపోయిన పనులను వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా, విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని అన్నారు. యూడైస్ లో వివరాలను నమోదు చేయడంతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ఎఫ్.ఆర్.ఎస్ పద్ధతిన శత శాతం అమలు చేయాలని సూచించారు. లైబ్రరీ, కిచెన్ గార్డెన్ వంటి వాటిని ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. మిషన్ భగీరథ జలాలు ప్రతి బడికి అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సదుపాయం, కంప్యూటర్ల మరమ్మతులు వంటి అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ప్రభుత్వ బడులతో పాటు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లోనూ అందరు విద్యార్థులకు సంబంధించి అపార్ జెనరేట్ అయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఓపెన్ స్కూల్స్ లో ప్రవేశాలు గణనీయంగా చేపట్టారని, అదే స్ఫూర్తితో పాఠశాలల్లో కూడా పూర్తి స్థాయిలో అడ్మిషన్స్ జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం తక్కువ మొత్తం ప్రవేశాలు జరిగిన పాఠశాలల్లో కనీసం వచ్చే విద్యా సంవత్సరంలో లక్ష్యానికి మించి అడ్మిషన్స్ జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ఉద్దేశించిన భవిత కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ, నాణ్యమైన విద్యా బోధన అందించేలా కృషి చేయాలన్నారు. ఎక్కడైనా లోపాలు నెలకొని ఉంటే, వాటిని సవరించుకుని జిల్లాలోని అన్ని పాఠశాలల నిర్వహణ మెరుగుపడేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఈ.ఓ అశోక్, అన్ని మండలాల ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ పాఠశాలల హెచ్.ఎంలు పాల్గొన్నారు.

# బోధన్ లో కళాశాలల ఆకస్మిక తనిఖీ









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ మంగళవారం బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, షిరిడి సాయి జూనియర్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల, మహాత్మ జ్యోతిబాపూలే జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో తరగతుల నిర్వహణ అధ్యాపకుల, సిబ్బంది పనితీరును పర్యవేక్షణ చేశారు. తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. అధ్యాపకులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా విని ప్రయోజకులుగా మారాలని విద్యార్థులకు ఉష్ణోదించారు. కళాశాలలో ప్రిన్సిపాల్ లు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. అటెండెన్స్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారానే నిర్వహణ చేయాలని అన్నారు. విద్యార్థులకు నవంబర్ నెలలోనే సిలబస్ పూర్తి చేసి ప్రయోగ తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు గమనిస్తూ కళాశాలకు హాజరుకాని విద్యార్థులను రప్పించేందుకు ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు కృషి చేయాలని ఆదేశించారు. రానున్న వార్షిక పరీక్షలకు మంచి ఫలితాలను సాధించేందుకుగాను ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ సదులు వెనుకబడిన విద్యార్థులు అందరిని ఉత్తీర్ణులైన బోధన కొనసాగించాలని అన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థుల అపార్, యుడైస్ పనులు పూర్తి చేయండి

## ఎం.ఈ.ఓ.లు, ప్రిన్సిపల్ లు, హెడ్మాస్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్ అన్ని పాఠశాలల స్కూల్ హెడ్మాస్టర్లు వెంటనే విద్యార్థినీ విద్యార్థుల ఆపార్, యుడైస్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్య మండల విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల హెడ్మాస్టర్లు, ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్ని గురుకుల జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ ల సమావేశం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాల్లో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, సాంఘిక సంక్షేమ ఇతర అన్ని గురుకుల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, ప్రభుత్వ ప్రైవేటు అన్ని పాఠశాలల స్కూల్ హెడ్మాస్టర్లు వెంటనే విద్యార్థినీ విద్యార్థుల ఆపార్, యుడైస్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి కళాశాల ప్రిన్సిపల్ కచ్చితంగా ఆపార్, యుడైస్, పెన్ నంబర్లను విద్యార్థులకు అందజేయాలన్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉన్న కళాశాలల ప్రిన్సిపల్ లు వెంటనే సంబంధిత సాంకేతిక సిబ్బంది, అధికారులను సంప్రదించి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఆపార్యుడైస్ పనులను వెంటనే పూర్తి చేయాలని హెడ్మాస్టర్లను ఆదేశించారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన మర్కూక్ మండల నాయకులు



**అక్షర విజేత గజ్వేల్:** మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మరణించినందున మంగళవారం హైదరాబాద్ లోని కొకపేట లో వారి స్వగృహంలో హరీష్ రావును కలిసి వారి తండ్రి చిత్ర పటానికి నివాళు లు అర్పించి హరీష్ రావు ను మర్కూక్ మండల నాయకులు మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి,కరుణాకర్,మల్లేష్, రాంరెడ్డి,వెంకట్ యాదవ్ పరామర్శించారు.

# పత్తి పంట విక్రయించడానికి వచ్చే రైతులకు మిల్లు యజమానులు సిసిఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు



తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను మిల్లు ల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని, అకాల వర్షం కారణంగా, ప్రస్తుత తేమ 8శాతం నుండి 14 శాతం వరకు ఉండే విధంగా సి సి ఐ వారు వెసులుబాటు కల్పించాలని తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారము అయ్యప్ప కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రం మరియు మార్కెట్ యార్డు లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రములను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని.నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సిసిఐ అధికారులకు తెలిపారు. 2025-26 సంవత్సరానికి పత్తి కనీస మద్దతు ధర రూ.8,110/- గా నిర్ణయించడము జరిగినదని,జిల్లా వ్యాప్తముగా మొత్తం 2,46,131 ఎకరాలలో పత్తి సాగు చేయడము జరిగిందని, సుమారు 2,46,725 మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి అంచనా వేయడము జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 50 వేల మంది రైతులు పత్తి ని సాగు చేస్తున్నారని, వికారాబాద్ జిల్లా లో మొత్తం (14) పత్తి మిల్లుల ద్వారా మొత్తం (14) సి సి ఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. తేమ శాతము 8% నుండి 12% గా ఉంటే మద్దతు ధర రూ.8,110నుండి 7,785వరకు లభించును. కేంద్రప్రభుత్వము స్లాట్ బుకింగ్ విదానము ద్వారా పత్తి కొనుగోలు చేయుటకు నిర్ణయించడము జరిగినది. దీని ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము, అన్ని జిల్లాల యందు రైతులకు అవగాహన కొరకై ఎ ఇ ఓ లు మరియువ్యవసాయ అధికారుల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించాలని, అన్ని గ్రామాల యందు కరపత్రాల ద్వారా మరియు మీడియా ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ విదానములో ప్రస్తుతము ఎకరాకు 11 క్వింటాల్ల పత్తి ని విక్రయించే వెసులుబాటు ఉండేది. కానీ కేంద్రప్రభుత్వము నవంబర్ 6 నుండి ఎకరాకు 7 క్వింటాల్ల పత్తి ని మాత్రమే విక్రయించడానికి నిర్ణయము తీసుకున్నదని తెలిపారు. ప్రస్తుతము ఇప్పటివరకు 566 రైతుల నుండి 1055.88 ఎం టి ఎస్ పత్తిని కొనుగోలు చేయడము జరిగినదని తెలిపారు. అనంతరము క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ జిల్లా మున్సిపల్ పరిదిలో 34 వార్డులకు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సి ఎం రిలీఫ్ ఫండ్ కు సంబంధించి చెక్కుల పంపిణి చేశారు. .ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగా నాయక్, ఆర్ డి ఓ వాసు చంద్ర,మార్కెటింగ్ అధికారి సారంగపాణి ,వ్యవసాయ అధికారి రాజారత్నం, తహసిల్దారు లక్ష్మి నారాయణ, డి సి సి బి డైరెక్టర్ కిషన్ నాయక్, మిల్లు యజమాని వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్గం(పి)లో బిజెపి నాయకులు నరేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా వైద్య శిబిరం









## ప్రజాసేవకే నా జీవితం అంకితం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని ఐదవ డివిజన్ బోర్గం (పి) బిజెపి నాయకులు నరేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ప్రత్యేక ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రతిభ హాస్పిటల్ లోని ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ నీరూపు రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్ వంశీధర్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ పవన్ కుమార్ హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చానని, తాను అందించే సేవలు నిజమైన పేదవారికి దక్కినప్పుడే తనకు సంతృప్తిని ఇస్తుందన్నారు. ఇకపై కూడా తాను పదవుల్లో ఉన్న లేకున్నా సమాజ సేవలో ఓ బాధ్యతగల పౌరునిగా నిరంతరం పేదవారి సంక్షేమం వారికి ప్రభుత్వాలపరంగా వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా తెలియజెప్పడానికి ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. తాను నివసిస్తున్న ప్రాంతంలో ప్రజలకు ఉపయోగపడేలా కార్యక్రమాలు చేస్తున్నానని దాంట్లో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఆరోగ్య శిబిరానికి ప్రజల నుండి సంపూర్ణ మద్దతు లభించిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ మేనేజ్మెంట్ ప్రతినిధి విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రన్న, నాల్గవ డివిజన్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు లెక్కచేయక, కుటుంబాలు వదిలి ప్రజల రక్షణలో రాత్రింబవళ్లు పోలీసులు పనిచేస్తున్నారు

పోలీసు ప్రతిష్టను కించపరిచేలా ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు సమాచారం ప్రసారం చేయవద్దు.

ప్రజలు పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి.

అర్వపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై విరామం తీసుకుంటున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా వీడియో తీసి తప్పుడు ప్రచారం చేసిన వారిపై, ప్రోత్సహించిన వారిపై కేసు నమోదు.

నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్, నాగేశ్వరరావు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** నాగారం సర్కిల్ పరిధిలో గల అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి స్టేషన్ల పరిధిలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాగారం సర్కిల్ పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తున్నారని నిత్యం తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రత రక్షణలో రాత్రి, పగలు, ఎండ, వాన లో, క్లిష్ట సమయాల్లో పని చేస్తున్నామని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.కుటుంబాలను వదిలి ప్రాణాలు లెక్కచేయక ప్రజల రక్షణలో అనుక్షణం పోలీసులు పని చేస్తున్నారు, అనారోగ్యంగా ఉన్నప్పటికీ భార్యాపిల్లలకు దూరంగా ఉండి బారివర్ష సూచన నేపద్యంలో గత కొద్దిరోజులుగా రాత్రి, పగలు అర్వపల్లి మండల పరిధిలో ప్రజల భద్రతలో విధులు నిర్వర్తించి అలసిపోయి కొద్దిపాటి విరామం తీసుకునే సమయములో దురుద్దేశ్య పూర్వకంగా అర్వపల్లి పోలీసు స్టేషన్ గేట్ల నుండే వీడియో చిత్రీకరించుకుంటూ వచ్చి కొద్దిపాటి విశ్రాంతి తీసుకుంటున్న ఎస్సై ను ఉద్దేశ్యపూర్వకంగా వీడియో తీసి ఎస్సై అత్మాబిమానం దెబ్బతినేలా, పోలీసు శాఖను అగౌరపరుస్తూ సోషల్ మీడియా నందు చేడుగా ప్రచారం చేశారు, ఇది సరి కాదు అని సీఐ తెలిపారు. వీడియో చిత్రీకరించిన వారిపై సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై ప్రోత్సహించిన వారిపై అర్వపల్లి స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాము అన్నారు ఇలాంటి వాటిని ఎవరైనా ప్రోత్సహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసులపై, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు ప్రచారం చేయవద్దు అని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. లిప్రజల భద్రతలో పోలీసు కార్యాలయాలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని బాధితులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఏసమయంలోనైనా నేరుగా వారి సమస్యలపై పోలీస్ స్టేషన్ నందు పిర్యాదులు చేయవచ్చు ఎస్సై స్పందించకపోతే సీఐ, ఆపై అధికారులకు పిర్యాదు చేసి పోలీసు సేవలు సద్వినియోగం చేసుకోవాలి. ఎవరైనా వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా పోలీస్ కార్యాలయాల్లోకి వచ్చి పోలీసు శాఖకు భంగం కలిగేలా సమస్యలు సృష్టించవద్దు, కార్యకలాపాలకు పాల్పడవద్దు అని కోరారు. అలాగే ఏదైనా సమాచారాన్ని ప్రచారం చేయదలచిన, వార్తను ప్రచురితం, ప్రసారం చేయదలచిన అలాంటి దానిపై ముందస్తుగా పై అధికారులకు తెలియజేయాలని, నిజానిజాలు వివరణ తీసుకోవచ్చని తెలిపారు.

# సూర్యాపేట కిడ్జీ స్కూల్లో అమెరికా తరహా హాలోవీన్ ఫెస్టివల్ సంబరాలు

మాజీ కౌన్సిలర్ గండూరి కృపాకర్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని విద్యానగర్ భూమిరెడ్డి హాస్పిటల్ సమీపంలో గల కిడ్జీ స్కూల్లో హాలోవీన్ ఫేస్ట్ ఇంటర్నేషనల్ ఫెస్టివల్ను ఘనంగా నిర్వహించారు. సాధారణంగా ఈ ఫెస్టివల్ అమెరికాలోనే జరుపుకునే సంప్రదాయం ఉన్నప్పటికీ, భారతదేశంలో తొలిసారిగా సూర్యాపేట కిడ్జీ స్కూల్లో ఈ వేడుకను అద్భుతంగా, ఆహ్లాదకరంగా నిర్వహించడం విశేషం. చిన్నారులు వివిధ దేశాల సాంస్కృతిక ప్రతీకలను ప్రతిబింబించేలా పలు వేషధారణల్లో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భూతాల వేషాలు, కార్టూన్ పాత్రలు, పుష్పాలు, పండ్లు, జంతువులు, వీరభావాలు, దేశభక్తి ప్రతీకలతో పిల్లలు ప్రదర్శించిన సృజనాత్మకత అందరినీ ఆశ్చర్యపరిచింది. చిన్నారుల ఆత్మవిశ్వాసం, ఆనందం స్కూల్ ప్రాంగణాన్ని ఉత్సవ వాతావరణంగా మార్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కౌన్సిలర్ గండూరి కృపాకర్.స్కూల్ కరస్పాండెంట్ ఉజ్వల్, ప్రిన్సిపల్ నిత్య,ఉత్తేజ్, స్కూల్ ఇన్చార్జ్ కే.స్వప్న, టీచర్లు పరిపూర్ణ, అనూష, శిరీష, కార్తిక తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

**కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన మాజీ కౌన్సిలర్ గండూరి కృపాకర్ మాట్లాడుతూ**

పిల్లలలో సృజనాత్మకత, ధైర్యం, ప్రపంచ సంస్కృతుల పట్ల అవగాహన పెంపొందించడానికి ఈ హాలోవీన్ ఫెస్టివల్ ఎంతో ఉపయోగకరం. అమెరికాలో మాత్రమే జరిగే ఈ వేడుకను మన సూర్యాపేటలో నిర్వహించడం మా గర్వకారణం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. రంగురంగుల వేషాలు, చిన్నారుల హావభావాలు, మధురమైన నవ్వులు స్కూల్ ప్రాంగణం మొత్తాన్ని ఆనందభరితంగా మార్చాయి.

# విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి

యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి.

ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ అవేర్నెస్ కార్యక్రమం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** విద్యార్థులు సైబర్ నేరాలకు బలికాకుండా చదువు పట్ల శ్రద్ధ చూపాలని యాచారం సీఐ అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని నంది వనపర్తి ప్రభుత్వ పాఠశాలలో సైబర్ క్రైమ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ మోసాల గురించి, డిజిటల్ మోసాలు, గురించి, స్టాక్ మార్కెట్ మోసాలు, సోషల్ మీడియా మోసాలు, దొంగ ఆధారాలను చూపించి మోసాలు చేయడం, ఓటీపీ నెంబర్లు కనుక్కొని మోసాలు చేయడం, ఇక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి, చదువు పట్ల శ్రద్ధ చూపాలని ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజంలో డ్రగ్స్, మద్యపానం ఇతర చెడు అలవాటులకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు.

# హరీష్ రావు ను పరామర్శించిన మండల బిఆర్ఎస్ నేతలు



**అక్షర విజేత గజ్వేల్ :** మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే మంగళవారం హైదరాబాద్ లోని కోకాపేటలో గల వారి సగృహంలో హరీష్ రావు ను కలిసి వారి తండ్రి సత్యనారాయణ రావు చిత్రపటానికి నివాళులర్పించి హరీష్ రావును జగదేవపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరమర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జగదేవపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ద నాగరాజు తాజా మాజీ వార్డ్ సభ్యులు మచ్చ గణేష్, ఫాతిమా అలీమ్ పట్టణ యూత్ అధ్యక్షులు గణేష్ నాయకులు గడ్డం కనకయ్య ఐలయ్య, మచ్చ నర్సయ్య, రాజు, యూత్ నాయకులు ప్రశాంత్, భాస్కర్, వంశీ, భాస్కర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి

పత్తి పంట ఎంత ఉంటే అంత సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలి

24 గంటల్లో పత్తి రైతులకు బిల్లులు చెల్లించాలి

వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో సీసీఐ ద్వారా పత్తిని 13 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఒక ఎకరాకు ఏడు కింటల్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం సరికాదని, ఎకరాకు 13 క్వింటాళ్ల వరకు పత్తిని సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. పత్తి రైతులు సీసీఐకి అమ్మిన 24 గంటల్లో బిల్లులు చెల్లించాలని అన్నారు. తేమశాతం 12 నుండి 16శాతం వరకు ఉన్న కొనుగోలు చేయాలని అన్నారు. పత్తి రైతుల సమస్యల గురించి దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలందరూ కలిసి పత్తి రైతుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ధారూర్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లు విజయ భాస్కర్ రెడ్డి, వై మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి లు మహిపాల్ రెడ్డి, ముత్తాహర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిగుడిలో కార్తీక దీపోత్సవానికి మట్టి ప్రమిదలు దీప దూప సామాగ్రి అందజేత



**అక్షర విజేత, గణపురం :** గణపురంమండల కేంద్రంలోని చారిత్రక కాకతీయుల కళాక్షేత్రం శ్రీ నాగలింగేశ్వరాలయం రెడ్డిగుడిలో కార్తీక దీపోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళాలతో ముందుకు వచ్చారు.ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రానికి చెందిన సూర్యదేవర స్రవంతి కార్తీక్ దంపతులు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి 15 లీటర్ల నూనె, 516 మట్టి ప్రమిదలను, దీపధూప పూజాసామగ్రి అందజేశారు. అదేవిధంగా వెలిశాల విజయలక్ష్మి పట్టాభి కుటుంబం కూడా 15 లీటర్ల నూనె, పట్టు వస్త్రాలు, పూజా సామగ్రి సమర్పించారు. వంతెనగిరి ఉష అశోక్ దంపతులు 365 మట్టి ప్రమిదలను అందించి కార్యక్రమానికి తోడ్పడ్డారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపోత్సవం సందర్భంగా ఆలయం పరిసరాలు దీప ప్రకాశంతో అలంకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ తెలిపారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోయ వద్దు ప్రమాదాలు జరిగే అవకాశం

పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్





**అక్షరవిజేత,పాపన్నపేట :** మండలంలో రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. మంగళవారం ఆయన పాపన్నపేట మండలం ఎల్లాపూర్ వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్ఫాలిన్ కప్పి ఉంచడం వల్ల అవి వాహనదారులకు కనిపించక పెద్ద ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలు జరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని కోరారు.ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

# శీ దక్షిణముఖఆంజనేయ స్వామి దేవాలయానికి శఠగోపం ఉద్దరిని అందజేత



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలో గణప సముద్రం చెరువు కట్టపై గలశ్రీదక్షిణముఖఆంజనేయస్వామి దేవాలయానికి కార్తీక మాసంలోని మంగళవారం సందర్భంగా గణపు రంమండల కేంద్రానికి చెందిన అమరాజి సతీష్ రాజు 47 వేల విలువ గల వెండి శఠగోపం ఉద్దరిని ఆలయ అర్చకులుశ్రీవేణుగోపాలచార్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వెండి శఠగోపం అందజేసిన సతీష్ రాజులకు ఆలయ అర్చకులు కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగుల చెలో హైద్రాబాద్ ధర్నా విజయవంతం చేయాలి.....





**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ వారికి 1.హెల్త్ కార్డుపై అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ నందు క్యాష్ లెస్ వైద్య సదుపాయం కలిపించాలి, 2.5 విడతల కరువు భత్యం మంజూరు చేసి, నగదుగా అందజేయాలి,3.పే రివిజన్ కమిషన్ అమలు చేయాలి. 4.ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావాలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందజేయాలి. వీటి సాధన కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ ఆదేశం మేరకు ఈ నెల 7వ తేది చెలో హైద్రాబాద్ భాగముగా ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమంలో దేవరకొండ యూనిట్ నుండి అధిక సంఖ్యలో పాలుగోని విజయవంతం చేయగలరని కోరుతూ మంగళవారం ధర్నా పోస్టర్ ఆవిష్కరణ అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ,కార్యదర్శి అంకం చంద్రమౌళి,జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి,కోశాధికారి పంగనూరు లింగయ్య,ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్,సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్,జిల్లా కౌన్సిలర్ తాడిశెట్టి సుదర్శన్ కార్యవర్గ సభ్యులు, సభ్యులు పాలుగోన్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నూతన ఎకౌంట్ మేళ






**అక్షర విజేత ఎర్రుపాలెం :** యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నూతన అకౌంట్స్ మేళ మంగళవారం ఎర్రుపాలెం స్థానిక అంబేద్కర్ సెంటర్ సమీపంలోని యూనియన్ బ్యాంకు సిబ్బంది కొణిదల ముఖేష్,శరత్ ఆధ్వర్యంలో నూతన అకౌంట్స్ క్యాంపును నిర్వహించారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం యూనియన్ బ్యాంక్ నూతన అకౌంట్స్ ఓపెన్ చేయుటకు ఖాతాదారులకు సువర్ణ అవకాశం కల్పించారు. ఖాతాదారులు ఉదయం 11 గంటల నుంచి ఎర్రుపాలెం, బంజీర,కండ్రిక, జమలాపురం,బుచ్చిరెడ్డిపాలెం, పెద్ద గోపవరం పరిసర గ్రామాల్లోని ఖాతాదారులు వంద రూపాయల రుసుముతో కొత్త అకౌంట్స్ ఓపెన్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆర్ ఓ ఆదేశాలతో ఈ నెల 11 వ తారీకు వరకు మాత్రమే ఈ అవకాశాన్ని యూనియన్ బ్యాంక్ కల్పించిందని చెప్పారు.వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇకనుంచి అకౌంట్స్ ద్వారా ఖాతాదారులు నేరుగా తమంలావాదేవీలను స్వేచ్ఛగా నిర్వహించుకోవచ్చు అని,దీని ద్వారా ఏటీఎం కార్డు కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని యూనియన్ బ్యాంక్ సేవలను ఉపయోగించుకోగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ అనిల్ కుమార్, ఆకుల నాగేశ్వరావు, ఏబులు ,శ్రీనివాసరావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# కోటగుళ్ళ లో ఫ్రాన్స్ దేశస్థుల సందడి

## స్వామివారికి ప్రత్యేక పూజలు





**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో మంగళవారం ఫ్రాన్స్ దేశస్థులు సందడి చేశారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎరిఫ్, ఎలిక్ లు ఆలయాన్ని సందర్శించారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలను ఫోటోలు వీడియోలు చిత్రికరించుకున్నారు కోటగుళ్ళ చరిత్రను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణం అద్భుతమని కొనియాడారు.

# జీడిమెట్ల డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ జీడిమెట్ల 132 డివిజన్‌లోని సన్మాన్ ట్రినిటీ విల్లాస్ సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో బీఆర్‌ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో ఉన్న భూగర్భ డ్రైనేజ్, రోడ్డు సమస్యలు గురించి ఎమ్మెల్యేకి విన్నవించగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వెలుస్తున్న కొత్త కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సన్మాన్ ట్రినిటీ విల్లాస్‌లో కూడా రానున్న రోజుల్లో అవసరమైన మౌలిక వసతులు అందిస్తాము" అని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నవీన్ ఎనుముల, ప్రధాన కార్యదర్శి పట్నాయక్, కోశాధికారి ఎం.నితిన్, ఉపాధ్యక్షులు వీరేంద్ర, సభ్యులు సంతోష్, అరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని

# నవంబర్7,8 తేదీలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగే సర్వేలను జయప్రదం చేయండి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు నవంబర్ 7, 8 తేదీలలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సర్వేలు నిర్వహిస్తున్నామని ఈ సర్వేలను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా ప్రజలు అంటూ వ్యాధులు, విష జ్వరాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రజలు జ్వరాలతో బాధపడుతుంటే వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటలు వైద్యం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అన్ని జబ్బులకు టెస్టులు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య చర్యలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పారిశుద్ధ్య నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో నెలకొన్న సమస్యలపై నవంబర్7,8 తేదీలలో జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సర్వేలు నిర్వహించి సమస్యలపై నవంబర్ 9న జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం సమర్పిస్తామన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి



పెళ్లి సైదులు, జిల్లా నాయకులు పులుసు సత్యం, పోషణ బోయిన హుస్సేన్, జంపాల స్వరాజ్యం, గుంజ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, కొండమీది రాములు, అంజాపల్లి లక్ష్మయ్య, కల్లేపల్లి భాస్కర్, షేక్ సైదా హుస్సేన్,కో %శీ%దమడుగుల చిన్న వెంకటేశ్వర్లు, జాజుగల్లా ముత్తయ్య, శిగ శ్రీను, చిన్న బోయిన వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి....



**అక్షర విజేత దేవరకొండ రూరల్ :** సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి విద్యార్థుల 8500 కోట్ల స్కాలర్షిప్ , ఫీజ్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని రాజ్యసభ సభ్యులు టైగర్ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు దేవరకొండ పట్టణంలో ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఆర్డిఓ రమణారెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ



సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి బీసీ , ఎస్సీ , ఎస్టీ , మైనారిటీ విద్యార్థులకు ఇంటర్ , డిగ్రీ , పిజి , ఇంజనీరింగ్ ,ఫార్మసీ వంటి కళాశాలలో చదివేటటువంటి విద్యార్థిని , విద్యార్థులకు స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు, ప్రవేట్ కళాశాల యాజమాన్యాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విధంగా బలహీన వర్గాల విద్యార్థులపై ప్రభుత్వం వివక్షత చూపడం సరికాదని తెలిపారు తక్షణమే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సామాజిక ఆర్థిక కోణంలో ఆలోచించి తక్షణమే పెండింగ్ బకాయిలు ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు లేనియెడల పెద్ద ఎత్తున వేలాది మంది విద్యార్థులతో జాతీయ రహదారుల దిగ్బంధం మరియు ఆందోళనలు , రాస్తారోకలు చేపడతామని ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో చోళ్ళేటి భాస్కర చారి , వరికుప్పల ఆర్మీ శ్రీను, రెడ్డి కోటేశ్వరరావు, లావుడియా భాష చౌహన్ , ఎండి అబ్దుల్ కలాం , భీమ గోని శివ గౌడ్, పెరికేటి శ్రీనివాసాచారి ప్రైవేట్ కళాశాల యాజమాన్యం, మోర వెంకటేష్ యాదవ్, ఆడారపు గణేష్ ,కేతావత్ కశ్న నాయక్ , నల్ల శాంతి రాజు , నేతాల్ల రాంబాబు, విట్టల్ , ఎస్.కె జమాల్ పాషా , కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి నీటిపారుదల

# పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

## శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఎత్తిపోతల పథకాల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి రాజీ పడితే సహించేది లేదు నాణ్యత లోపం వెలుగుచూస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి రైతాంగాం కళ్ళలో వెలుగులు నింపేందుకే ఎత్తిపోతల పథకాలు ఇందులో అవక తవకలు జరిగితే ఉపేక్షించేది లేదు ఆయకట్టు పెరుగుతుంది అనుకుంటే స్వల్ప మార్పులకు ఆదేశాలు అదనపు నిధుల మంజూరికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది నిర్మాణాల పురోగతిని నెల వారిగా వివరించాలి నగదు చెల్లించిన భూములను సత్వరమే స్వాధీనం చేసుకోవాలి ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణకు రైతు కమిటీలు చైర్మన్, వైస్ చైర్మన్ తో సహా పది మందితో కమిటిలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎత్తిపోతల నిర్మాణాలలో విధిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చిచెప్పారు. నాణ్యతా ప్రమాణాల అంశంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. నాణ్యతా లోపించిందని తెలిస్తే ఉపేక్షించేది లేదని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. రైతాంగాం కళ్ళలో వెలుగులు నింపడంతో పాటు హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గలను సస్యశ్యామలం చేయడానికే ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మొదలు పెట్టమన్నారు.



అటువంటి నిర్మాణంలో నాణ్యత లోపించిందని తేలితే సహించేది లేదని ఆయన అధికారులకు,ఏజెన్సీ లకు అల్టిమేటం జారీ చేశారు. హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలలో నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాలపై మంగళవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్,ఇ.ఎన్.సి లు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబు లతో పాటు హుజుర్నగర్ కోదాడ నియోజకవర్గలకు చెందిన ప్రజాప్రతినిధులు,నీటిపారుదల శాఖాధికారులు పాల్గొన్నారు. హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని మహాత్మాగాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకంతో పాటు జవహర్ జానపహాడ్ బ్రాంచ్ కెనాల్,బెట్టే తండా,నక్కగూడెం,రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకాల పురోగతి తో పాటు,హుజుర్నగర్ లో నిర్మిస్తున్న నీటిపారుదల శాఖా కార్యాలయ భవన పురోగతిపై ఆయన సమీక్షించారు. అంతే గాకుండా కోదాడ నియోజకవర్గ పరిధిలోని రెడ్లకుంట, రాజీవ్ శాంతినగర్,ఆర్-9,మోతే ఎత్తిపోతల పథకాలతో పాటు కోదాడ లో నిర్మిస్తున్న నీటిపారుదల శాఖా కార్యాలయ భవన నిర్మాణం పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్దేశిత ఆయకట్టు కుబనుకుని ఉన్న భూములు సేద్యంలోకి వస్తాయని భావిస్తే ఎత్తిపోతల పథకాల సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. మైనర్ మార్పులతో అదనపు ఆయకట్టు సేద్యం లోకి వచ్చిందుకు అయ్యే అదనపు నిధులను సమకూరుస్తానాని ఆయన వెల్లడించారు. ఎత్తిపోతల పథకాల నిర్మాణాల నిమిత్తం ప్రభుత్వం భూసేకరణ నిర్వహించి రైతులకు నగదు చెల్లింపులు జరిపిన భూములను సత్వరమే అధికారులు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. పంటకు పంటకు మధ్యలో ఉండే సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ఎత్తిపోతల పథకాల నిర్మాణాల పై ఆయకట్టు రైతాంగం పెంచుకున్న ఆశలు అమలులోకి రావాలి అంటే నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయడమే నని ఆయన పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం, కానాయిపల్లి గ్రామాల పరిధిలో ఏర్పాటు చేసిన పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ స్వయంగా తేమశాతాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే సీరియల్ నెంబర్ల వారీగా ఎంత దాన్యం తెచ్చారు, ధాన్యం తేమ తెచ్చిన రోజు ఎంత ఉంది అనే వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని వెంటనే



లోడ్ చేసి పంపించేయాలని సూచించారు. ఇక వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సన్న రకం వరి ధాన్యాన్ని దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు మాత్రమే కొనుగోళ్ళ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు.

**రైతు నేస్తం కార్యక్రమం**

సాగు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్థానిక రైతులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలకు ఏర్పడే తెగుళ్ల నుంచి ఎలా కాపాడుకోవాలి అనే అంశంపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నిపుణులు మెలకువలు తెలియజేయగా రైతులు వీక్షించారు.డి సి ఓ రాణి, డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిధులు పాతవే. ప్రకటన కొత్తది

## పాత నిధులనే తాను తెచ్చినట్లు ప్రగల్భాలు పలకడం మేఘారెడ్డి కి సొంతం.

## పాలిటెక్నిక్ నిధులపై పదే పదే అబద్ధాలు చెబుతున్న.

## నందిమల్ల అశోక్ జిల్లా మీడియా కన్వీనర్.

**అక్షర విజేత :** వనపర్తి పాలిటెక్నిక్ వసతి గృహ నిర్మాణానికి సమకూర్చామని వనపర్తి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో వనపర్తి అభివృద్ధికి కోర్టుల నిధులు చేస్తున్నామని పాలిటెక్నిక్ గృహ నిర్మాణానికి నిధులు పాతవే ప్రకటన మాత్రం కొత్తగా ఇస్తున్నారని వనపర్తి టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు జి.ఓ నంబర్స్ మారిస్తే అభివృద్ధి మీ ఖాతాలో పడుతుందా ప్రశ్నించారు. పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ మరియు వసతి గృహాల పునర్నిర్మాణం కోసం గతములో ప్రత్యేక శ్రద్ధ వహించి మా నాయకులు సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి జీవో నెంబర్ 335 తో తేదీ11.08.2023రోజు పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ కోసం 13కోట్ల 40లక్షలు మరియు బాలుర వసతి గృహాల పునర్నిర్మాణం కోసం 4కోట్ల 30లక్షలు,బాలికల వసతి గృహాల పునర్నిర్మాణం కోసం 4కోట్ల 30లక్షల రూపాయలు మొత్తం 22కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని ఎన్నోసార్లు పత్రికల ద్వారా ప్రజలకు వివరించామని కానీ వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి గతములో పాలిటెక్నిక్ దురస్తు కోసం నిధులు తామే 22కోట్లు మంజూరు చేయించినాము అని ప్రకటనలు చేశారు బి.ఆర్.ఎస్ పార్టీగా ఎన్నోసార్లు ఖండించిన రోజుకో కొత్త జి.ఓ పేరిట ప్రజలను మభ్యపెట్టడం మంచిది కాదని నందిమల్ల.అశోక్ హితవు పలికారు.గతములో ఆ నిధులు లేవు మళ్ళీ కొత్త జి.ఓ ద్వారా 22కోట్లు మంజూరు చేస్తున్నాం అని చెప్పిన ఎమ్మెల్యే జి.ఓ 169ద్వారా పాలిటెక్నిక్ వసతి గృహాలకు 13కోట్ల 15లక్షలు మంజూరు అని ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు.రెండేండ్లుగా మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంజూరు చేయించిన నిధుల్ని తాము తెచ్చినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని అశోక్ ఘాటుగా విమర్శించారు.ఇప్పటికైనా వనపర్తి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి



కొత్త అభివృద్ధి పనులు మంజూరు చేయించి తన ప్రతిష్టను పెంచుకోవాలి గాని గత ప్రభుత్వం చెందిన అభివృద్ధిని తమ అభివృద్ధి అని చెప్పుకోవడం మానుకోవాలని అన్నారు.

# బాలల సంరక్షణ కమిటీలను బలోపేతం చేయాలి

## రేవల్లి ఎంపీడీవో ఆలీ కీర్తన



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని నాగపూర్ గ్రామ పంచాయతీ లో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశానికి రేవల్లి ఎంపీడీవో ఆలీ కీర్తన పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో విధిగా బాలల సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు బాలల హక్కుల సంరక్షణపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకు వచ్చి సమస్యలకు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా బాల కార్మికులు, బాల్య వివాహాల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి అలాగే మండల పంచాయతీ అధికారి, అడిషనల్ ప్రోగ్రాం అధికారి , గ్రామస్థాయి అధికారులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



# ఆపండి అయ్యా మీ రాజకీయాలు

ప్రభుత్వ నిర్లక్ష్య నీడన వరుస రహదారి ప్రమాదాలు

ఓవర్ లోడ్ రవాణాపై అధికారుల చర్యలేవి

ఆర్టీసీ బస్సులకు ఫిట్నెస్, ఆక్యుపెన్సీ లిమిట్ వద్దా

ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలంటే లెక్కలేదు

ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీమంత్రి,పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, మృతుల కుటుంబ సభ్యులుకు ఒక్కొక్కరు ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

బ్యాతల శివ శంకర్ మాదిగ

ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ

చేవెళ్ల మండల అధ్యక్షులు



**అక్షర విజేత, చేవెళ్ల :** సోమవారం చేవెళ్ల మండలం, మీర్జాపూర్ దగ్గర జరిగిన టిప్పర్, బస్సు దుర్ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని బ్యాతల శివ శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వ్యక్తం చేశారు. మంగళవారం చేవెళ్లలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల గురించి సమావేశంలో ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్యాతల శివశంకర్ మాదిగ సమావేశనికి హాజరై మాట్లాడుతూ, వరుసగా జరుగుతున్న రహదారి ప్రమాదాలకు ప్రభుత్వ రవాణా వ్యవస్థ నిర్లక్ష్యమే కారణమని ఫైర్ అయ్యారు. అనేక సంవత్సరాలుగా రద్దీగా ఉండే రహదారి విస్తరణ చేపట్టక వరుస ప్రమాదాలు జరుగుతున్న గత, ప్రస్తుత ప్రభుత్వాలు ప్రస్తుత ఎమ్మెల్యేలు ఎంపీలు మాజీ మంత్రులు పట్టిపట్టనట్లుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఓవర్ లోడుతో వెళ్తున్న లారీలు, టిప్పర్లను రవాణా అధికారులు మామూళ్ల మాయలో పడి చూసి చూడనట్లుగా వదిలి వేయడం సామాన్యుల ప్రాణాలకు సంకటంగా మారిందని అన్నారు. ప్రభుత్వ ఉచిత హామీల వల్ల ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే మహిళ ప్రయాణికుల సంఖ్య పెరగడం కారణంగాను, ఆర్టీసీ బస్సులకు ఫిట్నెస్ లేకపోవడం కారణంగాను, అధికారుల నిర్వహణ లోపం వల్ల బస్సుల్లో వరుస ప్రమాదాలు జరగడం బాధాకరం అన్నారు. నిన్నటి ఘటన 20 కుటుంబాలను చిన్నాభిన్నం చేసిందని, ఏమిస్తే ఆ కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజల ప్రాణాలు అంటే విలువే లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించాలని సూచించారు. అదే రోడ్డు విషయంలో నిర్లక్ష్యం వాయించడం రోడ్డు విస్తరణ చేయకుండా ఎమ్మెల్యేలు ఎంపీలు పట్టించుకోకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది కాబట్టి ప్రమాదానికి ప్రజాప్రతిదులే కారణంగాబట్టి ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీమంత్రి,పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, మృతుల కుటుంబ సభ్యులుకు ఒక్కొక్కరు ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలి డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ఈ సమావేశంలో చేవెళ్ల గ్రామ అధ్యక్షులు కొజ్జంకి యాదయ్య, గుండాల అధ్యక్షుడు మల్లేష్, అల్లాడ అధ్యక్షుడు విజయ్ కుమార్, కందాడ అధ్యక్షుడు మహేందర్, గొల్లపల్లి అధ్యక్షుడు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొజ్జంకి ప్రసాద్, సత్యనారాయణ,మానయ్య శివ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు వైద్య విద్య ఆసక్తి, ఆరోగ్య పై శ్రద్ధ పెంచడానికి మెడ్ ఎక్స్ 2025 దోహదం

తరగతి గదిలో విన్న పాఠ్యాంశాలను మెడికల్ ఎగ్జిబిషన్లో ప్రాక్టికల్ గా ప్రదర్శన

ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ జయలత



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నందు నవంబర్ 3,4 వ తేదీలలో జరిగిన మెడ్ ఎక్స్ 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలల నుంచి , ఫార్మసి , నర్సింగ్ కాలేజ్ ల నుండి 6000 వేల మంది విద్యార్థులు పాల్గొని మెడికల్ కాలేజ్ నందు ఏర్పాటుచేసిన వివిధ విభాగాలను సందర్శించారని సూర్యాపేట మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జయలత అన్నారు. రెండు రోజులుగా మెడికల్ కాలేజీలో నిర్వహించిన మెడికల్ ఎగ్జిబిషన్ ముగింపు సందర్భంగా మంగళవారం వివిధ రకాల మెడికల్ ఎగ్జిబిషన్ ను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థులకు వైద్యరంగం పట్ల, ఆరోగ్యం పట్ల చెప్పాల్సిన అన్ని విషయాలను కూడా ప్రదర్శనలో సోదారణంగా, ప్రయోగాత్మకంగా వివరించినట్లు వెల్లడించారు. తరగతి గదులలో విద్యార్థులు పాఠ్యాంశాలలో నేర్చుకున్న విషయాలను మెడికల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రాక్టికల్ గా కళ్లకు కట్టినట్టుగా ప్రదర్శించడం జరిగిందన్నారు. నేడు వైద్యరంగంలో వస్తున్న వివిధ సాంకేతిక పరికరాలు, వాటి పనితీరు ఆపదలో ఉన్న వారికి ఏ విధమైన వైద్యం అందిస్తారు అనే విషయాలను ఈ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులకు తెలియజేసినట్లు తెలిపారు. చనిపోయిన మనిషి శరీరం చూపిస్తూ మానవ శరీరంలో వుండే వివిధ భాగాలు పనిచేసే విధానం వివరించారని తెలిపారు. అకస్మాత్తుగా గుండె ఆగిపోయిన వారికి సిపిఆర్ ద్వారా ఎలా బతికించాలి, నార్మల్ డెలివరీ ఎలా చేయాలి, పాముకాటుకి, కుక్క కాటు గురైన వారికి ఎటువంటి అందించాలి, పురుగుమందులు తాగిన వారికి ఎటువంటి ప్రాథమిక చికిత్స అందించాలి అనే విషయాలను విద్యార్థులకు అర్థం అయ్యే విధంగా తెలియజేశామని చెప్పారు. రోడ్డు ప్రమాదాలలో గురైన వారికి తక్షణమే ఎటువంటి వైద్యం అందించాలనే విషయాల మీద ప్రాక్టికల్ గా అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు వైద్య రంగం పట్ల ఆసక్తి కనపరచటానికి మెడ్ ఎక్స్ 2025 ఎంతగానో తోడ్పడిందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని ఆమె తెలిపారు. డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల ఎటువంటి నష్టం జరుగుతుంది, మన శరీరం మీద డ్రగ్స్ ప్రభావం ఏమిటి అనే విషయాలను విద్యార్థులకు వివరించామని వెల్లడించారు. టెలిఫోన్ అధికంగా వాడడం వల్ల అది మన బ్రెయిన్ మీద, ఇతర విభాగాల మీద ఏ విధంగా దుష్ప్రభావం కలిగిస్తుంద నే విషయాలను కూడా విద్యార్థులకు స్పష్టంగా వివరించినట్లు ఆమె చెప్పారు. ఏదైనా క్రైమ్ జరిగినప్పుడు అక్కడికి ఫోరెన్సిక్ నిపుణులు వెళ్లి అక్కడ ఎలా క్లూస్ సేకరించాలనే విషయం విద్యార్థులకు ప్రయోగాత్మకంగా ప్రదర్శించడం జరిగిందని వివరించారు. మహిళలకు పోషకార లోపంతో వచ్చే ఆరోగ్య సమస్యలు, మహిళకు ఎక్కువగా వచ్చే గర్భాశయ క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ గురించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ మెడికల్ ఎగ్జిబిషన్ లో పలు వైద్య విభాగాల విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్లు చిన్నం గీత, శ్రీకాంత్, బొల్లంపల్లి బాబురావు, జటావత్ వెంకట దుర్గా శివప్రసాద్, నిషాణం గురు రాజ్, తరుణి, జిమియా, ఈశ్వరమ్మ, జల్లి పద్మజ, బుక్కె ఆనంద్ కుమార్, పారుపల్లి సతీష్, అరుణ కుమారి, శ్రీకాంత్ బట్, రాధిక, పద్మావతి, జమీమా, ఈశ్వరమ్మ, రఘురామిరెడ్డి, అర్చన, యశ్వంత్, కిరణ్మయి, వివాస్వన్, సూపరిండెంట్ ఈశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేట పాఠశాలకు డ్యూయల్ డెస్కుల బహుకరణ



విద్యకు సృజనాత్మక అవసరం: 5వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ బి సీతారాం





**అక్షర విజేత,వెంకటాపూర్ (రామప్ప):-** ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ మరియు జాదవపూర్ యూనివర్సిటీ అలుమ్ని అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలం లక్ష్మిదేవిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలకి సుమారు 50వేల రూపాయల విలువగల పది డ్యూయల్ డెస్క్ బెంచీలు చల్వాయి 5వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ బి సీతారాం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండి సురేష్ అధ్యక్షతన జరిగిన తదనంతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 5వ బెటాలియన్ ఆడిషనల్ కమాండెంట్ బి సీతారాం మాట్లాడుతూ విద్యకు సృజనాత్మక ఎంతో అవసరమని అది భవిష్యత్తులో విద్యార్థులు తమ వృత్తిలో ఆరితేరడానికి ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో సృజనాత్మతక పెంపొందేలా తోడ్పాటునందించాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగళి నాగరాజు మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే లక్ష్మిదేవిపేట పాఠశాల ఆవరణలో జే యూ పూర్వ విద్యార్థుల సంఘం సహకారంతో మూత్రశాలల నిర్మాణం చేసే సమయంలో హై స్కూల్ లో డ్యూయల్ డెస్కుల కొరత విషయం తమ దృష్టికి తేగా ఈ సంవత్సరం తిరిగి తమ సంయుక్త ఆధ్వర్యంలో ఈ డ్యూయల్ డెస్కుల వితరణ జరుగుతున్నదని, ఇలా ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుకు తన ట్రస్ట్ గత ఆరు సంవత్సరాలుగా కృషి చేస్తున్నదని, భవిష్యత్తులో కూడా విద్యాభివృద్ధికి తన ట్రస్ట్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూత్రాల రవి, 5వ బెటాలియన్ ఎస్.ఐ రత్నాకర్, కలాం ఫౌండేషన్ అధ్యక్షు కార్యదర్శులు ఎండి సర్వర్, సలేంద్రం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ కవిత, స్కూల్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షుడు కారుపోతుల యాదగిరి, ఎల్కతుర్తి శ్రీహరి, అధ్యాపక బృందం తదితరులు హాజరయ్యారు.

# చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరం

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 15 మందిని పరామర్శ

మరణించిన కుంటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

పాలకుల నిర్లక్ష్యమే ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థుల్ని, పేద ప్రజల్ని బలి చేసింది

వరుస ప్రమాదాలు జరుగుతున్న పాలకులకు కనబడడం లేదా.

బస్సు ప్రమాద ఘటనలో 19 మందికి పైగా మరణించడం చూస్తుంటే హృదయం చలిస్తుంది

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరమైందని, రోడ్డు విస్తరణ పనులపై పాలకుల నిర్లక్ష్యమే ప్రజల ప్రాణాలను బలి తీసుకుందని, బస్సు ప్రమాదంలో 20 మంది మరణించడం చాలామందికి గాయాలపాలవ్వడం చూస్తుంటే హృదయం చలించిపోతుందని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని క్షతగాత్రులైన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం,చేవెళ్ల ప్రభుత్వం ఆసుపత్రి, పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ లో చికిత్స పొందుతున్న వారిని పరమర్శించారు. డాక్టర్ లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనకు సంబంధించి ఎమ్మార్పీఎస్ పరంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఇదివరకు ప్రమాదాలు జరుగుతున్న, ప్రజల ప్రాణాలు పోతున్న పాలకుల పట్టింపులేని ధోరణి, తీవ్రమైన నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని మరలా ప్రమాదాలు జరగకుండా ఇప్పటికైనా ఆ రోడ్డు విస్తరణ పనులను తక్షణమే పూర్తిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సంతాప ప్రకటన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో నిండు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, తమ కుటుంబ పోషణ కోసం శ్రమించే పేద వర్గాల ప్రజలు టిప్పర్ బస్సు ప్రమాదంలో మరణించడం బాధాకరమని అన్నారు. ఈ మరణాలకు పాలకులే బాధ్యత వహించాలని చనిపోయిన కుటుంబాల ఆత్మఘోషను చూసైనా కళ్ళు తెరవాలని మండిపడ్డారు. ఇదివరకే ఒక ప్రమాదంలో పదిమందికి పైగా ప్రాణాలు కోల్పోయారని నేడు మరల 20 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా చాలామంది తీవ్రమైన గాయాల పాలయ్యారని, ఇలా ఇంకా ఎంతమంది చనిపోవాలి. అయినా ప్రభుత్వం స్పందించదా. అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని, ఎంతో నిండు భవిష్యత్తుతున్న బిడ్డలతో పాటు ప్రజలు చనిపోవడం దురదృష్టకరమని భావిస్తూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ప్రజల కోసం ఎమ్మార్పీఎస్ ఆందోళన కొనసాగిస్తుందని, రోడ్డు విస్తరణ పనులతో పాటు బాధిత కుటుంబాలను ఆదుకునే అంతవరకు వారి పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లింగం సాయి మాదిగ, మహేశ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ రహిత రాజధానిగా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు-టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దటంతో పాటు ట్రాఫిక్ రహిత రాజధానిగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి వెంగళరావు నగర్, మధురా నగర్లలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేస్తూ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకుంటు న్నామని రమేష్ పేర్కొన్నారు. యువత ఉద్యోగాల కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తూము వేణు, మేకల రమేష్, ప్రవీణ్ కుమార్ ,సతీష్ గౌడ్ ,అస్లాం ,కృష్ణ రాజ్ పుత్, అరుణ్ దితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సమస్యపై అధికారులకు విజ్ఞప్తి జనసేన నాయకుడు సతీష్ కుమార్




**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట డివిజన్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని జనసేన పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సందగిరి సతీష్ కుమార్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. జగద్గిరిగుట్ట నగర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలు ఆవరణ గోడలు లేకపోవడంతో విద్యార్థుల భద్రతకు ప్రమాదం ఏర్పడుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలల్లో విద్యుత్ సమస్యలు, చెత్త తొలగించడం లేదు చెత్త మంటల వల్ల కలుగుతున్న కాలుష్యం, చుట్టుపక్కల మద్యం దుకాణాల వల్ల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు ఆవరణ గోడలు నిర్మించి, శుభ్రత మరియు భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలి. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ సమస్యలపై తక్షణ చర్య అవసరం అన్నారు. ఈ కారిక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఈ రోడ్లపై నడవాలంటే నరకయాతనే.. పట్టించుకోని అధికారులు

గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్





**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లాలోని రేవల్లి టు కేశంపేట రోడ్డు పరిస్థితి అద్వానంగా మారడంతో రోడ్డుపై నడవాలంటే ప్రయాణికులు నరకయాతన పడాల్సి వస్తుంది. మండలంలో ఏ గ్రామానికి వెల్లిన రోడ్ల పరిస్థితి మరి అద్వానంగా మారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్లపై ఏర్పడ్డ గుంతలపై కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. అడుగడుగునా గుంతలు ఏర్పడి రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని గిరిజన మూర్చ రాష్ట్ర నాయకుడు తిరుపతి నాయక్ ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగానే రేవల్లి మండల కేంద్రం నుంచి కేశంపేట వరకు వెళ్లే రోడ్డు అడుగడుగునా గుంతలు ఏర్పడి ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు గుంతలు చూసి మరో మార్గాన ప్రయాణం చేయాల్సిన పరిస్థితి దాపురించిందని తిరుపతి నాయక్ వాపోతున్నారు. ఈ రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు చేసినా ఇంతవరకు మరమ్మతు పనులు ప్రారంభించలేకపోవడం అధికారుల పనితీరు అద్దం పడుతోంది. ఈ రోడ్డు మరమ్మతు పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అడుగు అడుగునా గుంతలు ఏర్పడి ప్రజలు ప్రయాణికులు హరిగోస పడుతున్నారు. ఈ రోడ్డు మరమ్మతు పనులను పూర్తి చేయాలని అధికారులకు, నాయకులకు చెప్పుకున్నా ఫలితం లేకుండా పోయిందని చిన్నపాటి వర్షానికి రోడ్డంతా చిత్తడిగా మారిపోవడంతో ప్రయాణికులు, వ్యవసాయదారులకు ఇబ్బందులు తప్పడం లేదు కావున తక్షణమే రోడ్డు పనులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కేశంపేట, చెన్నారం,గ్రామాలలో విద్యుత్ శాఖ వారు ప్రజా బాట కార్యక్రమం




వనపర్తి జిల్లా రేవల్లి మండలం చెన్నారం అలాగే కేశంపేట గ్రామంలో మంగళవారం రోజున విద్యుత్ శాఖ వారు ప్రజా బాట కార్యక్రమం చేపట్టారు... ప్రజా బాట కార్యక్రమం లో భాగంగా ప్రజల అలాగే రైతుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది కాగా రోడ్డు మధ్యలో హెచ్టి లైన్ లు ఎల్టి లైన్ లు కిందికి ఉండడం వలన వరికొత మెషిన్స్ వడ్ల లారీలు ఇతర భారీ వాహనాలు వెళ్ళుటకు ఇబ్బంది గా ఉన్న నేపథ్యంలో వాటి సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతినా పూర్తి చేస్తామని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమం లో రేవల్లి మండలం సబ్ ఇంజనీర్ కే. సురేష్ చారి, లైన్మెన్ రామాచారి తదితరులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ముంపు బాధితుల పునరవాస కమిటీ ఎన్నిక





**అక్షర విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పాత దేగామాలో అంబేద్కర్ భవనంలో ముంపు బాధితుల పునరవాస కోసం గ్రామ సభను నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో ముంపు బాధితుల సమస్యలపై, మరియు ముంపు బాధితుల పునరవాస కమిటీని గ్రామస్తుల సమక్షంలో, అందరి ఏకభిప్రాయం మేరకు, ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కమిటీని గ్రామస్తులు ముంపు బాధితులు ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముంపు బాధితుల పునారావాస కమిటీ పాత దేగామ గౌరవాధ్యక్షులు మల్లెపూల విజయ్, అధ్యక్షులు ఉయికే సుదర్శన్, ఉపాధ్యక్షులు బొంగురాల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పాముల లక్ష్మణ్, గోధుమల కిష్టయ్య ప్రచార కార్యదర్శి, కోశాధికారి కొత్త కొండ శంకర్, కాప్స్ భీమయ్య,సలహా దారులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ఘటన మరవక ముందే చేవెళ్ల బస్సు ఘటన జరగడం అత్యంత బాధాకరమైన విషయం

బయటికి వెళ్లినవారు ఇంటికి క్షేమంగా తిరిగి వస్తారని గ్యారెంటీ లేని జీవితాలు మనవి

ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ కొందుర్గ్ మండల అధ్యక్షులు



**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల లో సోమవారం జరిగింది ఘటన ఎన్నో ఆశలు ఎన్నో ఆలోచనలతో తమ యొక్క ప్రయాణాన్ని మొదలుపెట్టి ఇలా రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా విషాదకరమని ఆనేగాళ్ళ ఆనంద్ మాదిగ అన్నారు. అసలే ఉరుకు, పరుగెత్తే జీవన విధానానికి అలవాటు పడ్డ మనిషి జీవితంలో ఇలాంటి రోడ్డు ప్రమాదాలు ఈ మధ్యకాలంలో చాలా ఎక్కువైన పరిస్థితి ఒక లారీ డ్రైవర్ ఒక బస్సు డ్రైవరు ఇద్దరిలో ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించినా కూడా బస్సులో ప్రయాణిస్తున్న ప్రజలందరి ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుంది కాబట్టి ప్రభుత్వాలు వెంటనే ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండాలంటే వాటికి తగిన విచారణ జరిపి రోడ్డు ప్రమాదాలను అరికట్టే విధంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ఈ యొక్క ఘటనలో గాయాల పాలైన వారికి నాణ్యమైన చికిత్స అందించాలని కోరుతున్నామని చనిపోయినా వారికీ తమ సంతాపాని తెలిపారు

# ఆటలతోనే విద్యార్థులకు మానసిక ఆరోగ్యం....

స్కూల్ గేమ్స్ ను ప్రారంభించిన ఎస్ఐ చల్ల రాజు.....





**అక్షర విజేత,వెంకటాపూర్, (రామప్ప) :** వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు మంగళవారం రోజున ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని వెంకటాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చల్ల రాజు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంబించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా ముందుకు రావాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు.క్రీడా స్ఫూర్తి ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు మత్తు పదార్దాలకు దూరంగా ఉండాలని,తాము ఎంచుకున్న క్రీడల్లో ఉత్తమ ప్రతిభ ను కనబర్చాలని,విద్యార్థులకు సూచించాడు. ఈ కార్యక్రమ లో ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులైన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొన్ని క్షణాలలో ప్రాణాన్ని వదిలేసిన ఓ యువకుడు



**అక్షర విజేత,బోథ్ :** ఆదిలాబాద్ జిల్లా నేరడి గోండ మండలము లోని రోడ్ మామడా,గ్రామము లో పవార్ దేవ్ రావు, అనే వ్యక్తి గుండె పోటు తో చనిపోవడం జరిగింది.ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. అకస్మాత్తుగా శారీరక, అస్వస్థత కు గురై ప్రాణాన్ని వదిలేశాడు. ఈయనకు బార్య పవార్ పూజ,కుమారులు పవార్ రోషన్,పవార్ రోహన్ ఉన్నారు. కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉంది.

# లక్ష్మీదేవి పేటలో ఘనంగా మీసేవ అవతరణ దినోత్సవం



**అక్షర విజేత వెంకటాపూర్ (రామప్ప):-** ములుగు జిల్లా మీసేవ ఈడియం సమాజి దేవేందర్, డి యం పోలోజు విజయ్ సమాచారం మేరకు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామం పరిధిలోగల మీ సేవ వి ఎల్ ఈ చిలుక తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం మీసేవ అవతరణ దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మీ సేవకు వచ్చిన లబ్ధిదారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ 2011 నవంబర్ 4న మీసేవ అవతరణ దినోత్సవం జరిగిందని అన్నారు. దీని ద్వారా ప్రజలకు అందుబాటులో సులువుగా జరిగే పనులు మీసేవ ద్వారా జరుగుతున్నాయని వారు అన్నారు. లక్ష్మీదేవి పేట ప్రతి లోగల అన్ని గ్రామాల ప్రజలు మీ సేవను సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ లబ్ధిదారులు చిర్ర గణేష్, వరికోల్ రమేష్, దేనబోయిన శంకర్, కడివండి తిరుపతి, గుగులోతు వాగ్యా, మేక రమేష్ తదితరులు ఉన్నారు.

# బీజాపూర్ జాతీయ రహదారి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

చనిపోయిన మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్




**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల పట్టణంలో సోమవారం సిపిఎం, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు వెంటనే రోడ్డుపనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా, సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ నిన్న జరిగిన ప్రమాదం అందరి హృదయాలను కలచివేస్తోందని అన్నారు. బీజాపూర్ జాతీయ రహదారి పై పడిన గుంతలను వెంటనే పూడ్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్జిటిలో స్టే తొలగిపోయిందని ప్రకటించిందని, వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు అనాధలు అయ్యారని ఆ పిల్లల సంరక్షణ పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిందని అన్నారు మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషన్ చెల్లించాలని గాయపడిన వారికి పది లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు స్పందించి అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు వెంటనే పూర్తి అయ్యేలా కృషి చేయాలని అన్నారు లేని పక్షంలో ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీశ్, సిపిఎం పార్టీ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, అధ్యక్షుడు శ్రీనివాస్ సిఐటియు ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి నవాజ్ కోశాధికారి శ్రీశైలం ఉపాధ్యక్షులు వెంకట్రాములు మహేందర్ ఊరెళ్ళ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# నేడు మల్లంపల్లి కెనాల్ దగ్గర ఎన్హెచ్ రహదారి మూసివేత....

ములుగు నుండి వచ్చే భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా

చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలి...

హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు వయా పర్కాల్, చిన్న వాహనాలు శ్రీనగర్ మీదుగా రావాలి..

ఎన్ హెచ్ ఏఈ చైతన్య



**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి:-** మల్లంపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద జాతీయ రహదారి (ఎన్హెచ్) బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జాతీయ రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు వాన దారులు సహకరించాలని నేషనల్ హైవే ఏఈ చైతన్య మంగళవారం తెలిపారు.కెనాల్ వద్ద రోడ్డు నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా వాహనాల రాకపోకలతో ఇబ్బందులు జరుగుతున్నందున ఒక్కరోజు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ములుగు నుండి హనుమకొండ వెళ్లే వాహనాలు భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలని,అదేవిధంగా హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు గూడెపాడ్ వయా పరకాల మీదుగా చిన్న వాహనాలు శ్రీనగర్ భూపాల్ నగర్ మీదుగా ములుగు వెళ్లాలని ఆయన తెలిపారు.వాహనాలదారులు సహకరించాలని ఆయన కోరారు.

# బాలల హక్కులపై అవగహన సదస్సు





**అక్షరవిజేత,ఏదుల :** గోపాల్ పేట్ గ్రామంలో గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ యాదయ్య రావడం జరిగింది.అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేది ఒక సామాజిక దురాచారమని , దీనిని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని రూపు మాపాలని తెలియ చేశారు. బాల్యవివాహాలు అనేవి ఆడపిల్లల అభివృద్ధిని అడ్డుకునే చర్య అని, దాని వలన ఆడపిల్లలకు అనారోగ్య సమస్యలు ఏర్పడడమే కాకుండా క్రమంగా గృహ హింస కూడా ఎదుర్కోవలసి వస్తుందని, కుటుంబం సమస్యలను స్థైర్యంగా ఎదుర్కోలేరని కావున బాల్య వివాహాలు చేయకూడదని , అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని సూచించడమైనది. జిల్లాలోని బాల బాలికల అందరి కోసం మిషన్ వాత్సల్య అనే పథకం కింద బాల రక్ష భవన్ పనిచేస్తుందని, రక్షణ అవసరమైన పిల్లలకు వసతి నిమిత్తం బాల సదనం ఉన్నదని తెలియ చేశారు. బాల్య వివాహం చేస్తున్నారని సమాచారం తెలిస్తే గనక వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలని తెలియ చేశారు. అలాగే 14 సంవత్సరాల లోపు పిల్లలను ఖచ్చితంగా చదివించాలని, పనులలో పెట్టుకోకూడదని సూచించడమైనది. బడి మధ్యలో మానేసిన పిల్లలపై ప్రత్యేక నిఘా పెట్టి వారిని తిరిగి చదువుకునేట్టు గా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కమిటీ గ్రామం లోని బాల బాలికల హక్కులు కాపాడుతూ, పిల్లలు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే పై అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించడమైనది.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ అయేషా అంజన్, బాలలపరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ లక్ష్మమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈదమ్మ, హెచెం రామ్ దేవ్ రెడ్డి, ఎస్ ఏం సీ చైర్మన్ వెంకటమ్మ, ఎంపీవో భవానీ, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు

మాజీ ఎంపీ నామ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు.





**అక్షర విజేత ఖమ్మం :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందరికీ ఆత్మీయుడిగా మెలుగుతూ సేవలందించిన స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ వెంగళరావు డివిజన్లో ప్రచారం నిర్వహించారు. "సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు," అని నామ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వెంగళరావు డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు కార్యాలయంలో మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే డా. సంజయ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఉప ఎన్నికల ప్రచార వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్కు మద్దతు కూడగడుతూ పలువరు ప్రముఖులను కలిశారు. గోపీనాథ్ ప్రజల మధ్య కలిసిపోయి పనిచేసిన నాయకుడని, ఆయన సేవా విలువలను సునీతమ్మ ముందుకు తీసుకెళ్తున్నందుకు ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని నామ కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందేలా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఈ ఉప ఎన్నికలో ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉందని, సునీతమ్మ గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నేతలు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, వెంగళరావు డివిజన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కేతినేని రామారావు, మంచిరెడ్డి బంటి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలి

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్

నాయి బ్రాహ్మణుల ప్రతి షాపుకి రేట్ల పట్టిక, ఐడి కార్డులు పంపిణీ







**అక్షర విజేత ఖమ్మం :** తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కులవృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పోరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని, ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే వారికి యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు, నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు మాదాపూర్ సైదులు, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పై గుంతలు పూడ్చిన ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** రహదారి పై ఏర్పడిన గుంతలు వాహనదారులకు ప్రమాదాకరంగా మారినట్లు ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. నార్త్ జోన్ పరిధిలోని డెయిరీ ఫాం రోడ్ నుండి సుచిత్ర వైపు వెళ్లే దారిలో పిలర్ నంబర్ 32 వద్ద రోడ్డు గుతలమయం అయినట్లు ఆయన తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డు తీవ్రంగా దెబ్బతిందని, దీనివల్ల ప్రయాణికులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఒక వైపు ట్రాఫిక్ జాం మరో వైపు ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ గుంతల పై రహదారి అధికారులు, కాంటోన్మెంట్, గ్రేటర్ అధికారులు నుంచి స్పందించ లేదన్నారు. ప్రయాణికుల కోసం నేరుగా ట్రాఫిక్ అధికారులు రంగం లోకి దిగి చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఏజెన్సీల సహకారంతో రోడ్డు గుంతలను, కాంక్రీట్ రీడీమిక్స్తో పూడచ్చినట్లు ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు తెలిపారు. దీనితో ఆయా ప్రాంతంలో వెళ్లే వాహనాల రాకపోకలు సాగడం తో పాటు ప్రమాదాల నివారణ చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 116 గురు ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ అవార్డు%-2025

## డాక్టర్ రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘన సత్కారం..







**అక్షర విజేత, మేడ్చల్ కప్రా :** హైదరాబాద్లో జరిగిన కార్యక్రమంలో విద్యా రంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న దేశవ్యాప్తంగా 116 మంది ఉపాధ్యాయులను జాతీయ ఉపాధ్యాయ అవార్డు%-%2025తో ఘనంగా సత్కరించారు. డాక్టర్ రాధాకృష్ణన్ టీచర్స్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ నిర్వహించిన ఈ అవార్డు కార్యక్రమం ఆదివారం సికింద్రాబాద్‌లోని సెంట్రల్ హిందీ టీచింగ్ ఇన్స్టిట్యూట్ లో జరిగింది. ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:40 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, అకాడెమిక్ నిపుణులు, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, ఆధునిక బోధన విధానాలు మరియు సాంకేతిక వినియోగంపై చూపిన అంకితభావం పరిగణనలోకి తీసుకొని అవార్డులు అందజేశారు. అవార్డులను ప్రకటిస్తూ, డాక్టర్ రాధాకృష్ణన్ టీచర్స్ ఎస్‌హెచ్‌జీ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ కుమార్ చౌహాన్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ శిల్పులు. నాణ్యమైన విద్య అందించడంలో, కొత్త ఆవిష్కరణలతో బోధన విధానాలను అభివృద్ధి చేయడంలో, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులకు ఈ అవార్డు అంకితం. విద్యారంగానికి సేవ చేయడం ఒక పవిత్ర కర్తవ్యం, అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ బబితా చక్కిలం, రాష్ట్ర సమన్వయకర్తలందరినీ ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమ విజయవంతం కోసం వారు సమర్పణతో పనిచేసినట్లు డాక్టర్ చౌహాన్ అభినందించారు. సమయం, శ్రమ, మనసు, మద్దతుప్రతి రంగంలో అంకితభావంతో పనిచేసిన మీ సేవ ప్రశంసనీయమైనది, అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రసంగాలు, గౌరవ కార్యక్రమాలు, ఉపాధ్యాయుల అనుభవ పంచుకోలు నిర్వహించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపికి మద్దతు తెలిపిన జనసేన

## ఎన్నికల ప్రచారానికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి జనసేన పార్టీ మద్దతు ప్రకటించింది. తెలంగాణ జనసేన రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ గౌడ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తో భేటీ అయ్యారు. అనంతరం బిజెపికి పూర్తి మద్దతు ప్రకటించారు. రెండు పార్టీల నాయకులు తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటించి నున్నారు.. హైదరాబాద్ లోని సాగర్ సొసైటీలో జరిగిన ఈ భేటీలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి రెండు పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉప ఎన్నికల్లో బీజేపీ కి మద్దతు ఇచ్చినట్లు స్పష్టం చేశారు.

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి నూతన గృహప్రవేశ ఆహ్వానం



**అక్షర విజేత గజ్వేల్ :** నవంబర్ 9వ తేదిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ నూతన గృహప్రవేశానికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక ను మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,కుమ్మరి కరుణాకర్ ల తో కలిసి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి అందజేశారు.

# ప్రజలకు మోసం చేస్తున్న ఫామ్ ల్యాండ్ పై చర్యలు తీసుకోవాలి..

## కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి




**అక్షర విజేత, కంగ్టి :** ప్రజలను మోసం చేస్తున్న ఫామ్ ల్యాండ్ పై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గణపతి అన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫామ్ లాండ్స్ యజమాన్యాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, మోసం చేస్తున్నాయని, దగా చేస్తున్నాయని అన్నారు.. నాగల్ గిద్ద మండలంలో ఒక్క దగ్గర ల్యాండ్ చూయించి, ఇంకొక దగ్గర సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నారని అలాంటి ఫామ్ ల్యాండ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో 20 వరకు ఫామ్ లాండ్స్ ఉన్నాయని, నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని అన్నారు. అరవింద్ ఇన్ఫ్రా, విజేఆర్ ప్రకృతి వనం మదర్ ఇండియా ఫార్మ్ ల్యాండ్ యజమాన్యాలు ఇష్టం వచ్చినట్టు నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారని ఆరోపించారు.. వీటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..

# ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్పస్వామి మహాపాదయాత్ర



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో గల పల్గుట్ట గ్రామ అయ్యప్ప స్వాములు గురుస్వామి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలుగుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధి వరకు కాలినడకన బయలుదేరిన స్వాములు మంగళవారం పవిత్ర కార్తీకమాసంలో పవిత్రమైన పుణ్యక్షేత్రం అరుణాచలం చేరుకోవడం జరిగింది స్వాములు అరుణగిరి ప్రదక్షణ స్వామి దర్శనం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా పలుగుట్ట గ్రామానికి చెందిన దేవులపల్లి సుధాకర్ రెడ్డి స్వామి పాదయాత్ర చేస్తున్న స్వాములకు భిక్షా కార్యక్రమం మరియు అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ మా పూర్వ గురువు అయినటువంటి సుధాకర్ రెడ్డి స్వామి మాకు ప్రతి సంవత్సరం పాదయాత్ర చేస్తున్న స్వాములకు ఎక్కడంటే అక్కడికి వచ్చి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని ఈ మహా పాదయాత్ర కార్యక్రమాన్ని సుధాకర్ రెడ్డి స్వామి దగ్గర ఉండి ప్రోత్సహిస్తున్నారాని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని మనసా వాచా కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో ఊరెళ్ళా రాంప్రసాద్ స్వామి కందవాడ వెంకటేష్ గురు స్వామి మురళి గౌడ్ స్వామి నస్కల్ వెంకటేష్ గురు స్వామి నారాయణగూడ మల్లేష్ స్వామి కృష్ణ స్వామి వెంకటేశ్వర స్వామి మహేందర్ గౌడ్ స్వామి షాద్నగర్ శివ స్వామి రేగడి దోస వాడ సాయి స్వామి సుశాంత్ స్వామి వరప్రసాద్ స్వామి శివ స్వామి శ్రీశైలం స్వామి పెద్దమంగళారం శ్రీనివాస్ గౌడ్ స్వామి పామేనా శ్రీకాంత్ స్వామి చంద్రకాంత్ స్వామి శ్రీనివాస్ స్వామి విష్ణు స్వామి సీతారాంపూర్ రమేష్ స్వామి తలారం సుమన్ స్వామి ఇబ్రహీంపల్లి విజయ్ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ వృత్తిలో లభించే సంతృప్తి వెలకట్టలేము




**అక్షర విజేత:రఘునాథపల్లి :** ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తిలో లభించే సంతృప్తి వెలకట్టలేమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు 39 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగన డాక్టర్ పారుపల్లి రవీందర్ మండలంలోని కుర్చపల్లి ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ గా పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జి చంద్రబాను అధ్యక్షత వహించగా వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రవీందర్ సేవలు చిరస్థరదేయి మైనమని. సర్వీసుతో ఉన్న ఉప్నాయలు టెట్ సమస్తపై వివరణ కంగారు పడాల్సిన అవసరంలేవని దీనికోసం ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని . ఎం ఎల్ సి గా నా శక్తి మేరకు కృషి చేసి టెట్ సమను పరిష్కరిస్తానని ఉపాధ్యాయలకు హమ ఇచ్చారు. ప్రొఫెసర్ బట్టు రమేష్ తెలుగు విశ్వవిజ్ఞాలమం మాట్లాడుతూ సమాజంత మార్పు కోసం పని చేసేది ఉప్నాయతే అని అన్నారు. సమాజ అభివృద్ధిత ఉపాధ్యాయల కృష ఎంత ఉందని, రవీందర్ ఉపాద్లాయిడిగా ఉండి నిరంతరం చదువుతు ఎ. ఫిల్, మరియి . దాక్టరేట్ పట్టాత పాటు గీతమెడల్ సాధించారని అన్నారు. ఉపాధామిడి వరంతరం అద్దమనం చేసి వరగతి గదిల ఉన్నత మైన భావన చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ తోటకూర రమేష్ ఏఎంసీ చైర్మన్ కొండం స్వరూప రవికుమార్ ఉపాధ్యాయ సిబ్బంది సతీష్ కుమార్ దూడయ్య కళింగం రఫియా బేగం నీరజ సుదర్శన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఎట్టకేలకు లాభాలు.. కోలుకున్న స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 499, నిఫ్టీ 166 పాయింట్లు వృద్ధి



దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు కోలుకున్నాయి. గత వారం మొత్తంగా నష్టాల్లోనే కొట్టుమిట్టాడిన సూచీలు.. ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. సోమవారం ఉదయం ఆరంభం నుంచే మదుపరులు పెట్టుబడులకు పెద్దపీట వేశారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 498.58 పాయింట్లు లేదా 0.64 శాతం పుంజుకొని 78,540.17 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 876.53 పాయింట్లు ఎగబాకింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 165.95 పాయింట్లు లేదా 0.70 శాతం ఎగిసి 23,753.45 వద్ద స్థిరపడింది. దీంతో 5 రోజుల వరుస నష్టాలకు తెరపడినట్లైంది.

### మెరిసిన బ్యాంకింగ్ షేర్లు

బ్యాంకింగ్ రంగ షేర్లు మెరిశాయి. మదుపరులను అమితంగా ఆకట్టుకోవడంతో ఈ ఇండీసెస్ 1 శాతం పెరిగింది. మెటల్, చమురు-గ్యాస్ రంగాల షేర్లూ ఎగిశాయి.

### శనివారమైనా.. బడ్జెట్ రోజున ట్రేడింగ్

వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. అయితే ఇది శనివారం అవుతున్నది. సాధారణంగా శని, ఆదివారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు దినాలు. కానీ ఫిబ్రవరి 1 శనివారమైనా.. దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వార్షిక బడ్జెట్ ప్రకటించనుండటంతో ఆ రోజున మార్కెట్లు ఎప్పట్లాగే ట్రేడ్ అవుతాయని అటు బీఎస్ఈ, ఇటు ఎన్ఎస్ఈ వర్గాలు సోమవారం స్పష్టం చేశాయి. ఉదయం 9:15 నుంచి మధ్యాహ్నం 3:30 వరకు ట్రేడింగ్ ఉంటుందని ఓ సర్క్యులర్‌లో పేర్కొన్నాయి. కాగా, గతంలో 2015 ఫిబ్రవరి 28, 2020 ఫిబ్రవరి 1ల్లో కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రకటించనప్పుడూ అవి శనివారాలే.

# గోధుమగుంట ఎలిఫెంట్ కాలనీలో 10 లక్షల డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథి హాజరైన నాగారం మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, సుమతి సుమతి తదితరులు పాల్గొన్నారు..





**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపల్ పరిధి లోని గోధుమకుంట ఎలిఫెంట్ ఎంక్లేవ్ కాలనీ లోనివాసుల పిలుపుమేరకు రూపాయలు 10 లక్షల డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మరియు గోధుమ కుంట మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్. ఈ కార్యక్రమంలో కీసర మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమతి , గోధుమకుంట మాజీ వార్డ్ మెంబర్ చీర శేఖర్ , కందాడి శ్రీనివాస్ రెడ్డి , చీర శ్రీశైలం , కాలనీ అధ్యక్షుడు నాగభూషణం , ట్రెజరర్ రాహుల్ , ప్రసాద్ , రాజేష్ , అనిల్ , కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# బీజేపీ గెలుపు ఖాయం



**అక్షర విజేత :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి గెలుపు ఎవరు ఆపలేరనిబీజేపీ వైస్ ప్రెసిడడెంట్ కాసం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రచారం తారస్థాయికి చేరిందని ఆయన వెల్లడించారు. ఉప ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ టిఆర్ఎస్ నేతల పై ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ డి నేర చరిత్ర ఉందని ఆయన ఆరోపించారు. ఇకతెరాస అభ్యర్థి సునీత గమ్మున ఉండాలని ఆ పార్టీ నేతలు సూచించినట్లు తెలిపారు. ఆమె నోరు తెరిస్త దుబ్బాకలో ఎదురైన పరిస్థితి తప్పదన్నారు. ఇక బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి యువకుడు,ఎటువంటి అభియోగాలు లేవని,అందుకే ప్రజలు బీజేపీ గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్ లో అసహనం కొనసాగుతోంద న్నారు. ఎవరికి వారు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మడిపడ్డారు. మంత్రి పొన్నం వ్యాఖ్యలకు దీటుగా సమాధానం ఇచ్చారు. బీజేపీ కి10 వేలు ఓట్లు వస్తే రాజీనాకు సిద్ధంగా ఉన్నాడని సవాల్ విసిరారులేకుంటే ప్రజల ముందు నీలాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎస్ కుమార్, బిజెపి సీనియర్ నేత ప్రకాష్, సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# బిజిగిరి షరీఫ్ గ్రామ ప్రజలు రైతులు తుఫాన్ వల్ల కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి

## సేవాదళ్ మండల అధ్యక్షుడు రాచపల్లి రాజ్ కుమార్..



**అక్షర విజేత, జమ్మికుంట బిజిగిరి :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం పరిధిలోని తుఫాన్ వర్షాలు నేపథ్యంలో బిజిగిరి షరీఫ్ గ్రామ ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని రాచపల్లి రాజ్ కుమార్ తెలిపారు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భారీ ప్రభావం ఏర్పడుతుంది కాబట్టి గ్రామ ప్రజలు విద్యుత్ స్తంభాలు విద్యుత్ తీగల దగ్గర జాగ్రత్తగా ఉండాలి తెలిపారు వాహనాదారులు రోడ్డు పై వాహనాలు జాగ్రత్తగా నడపాలి,గ్రామా ప్రాంతాల్లో చెరువులు కుంటలు వాగులు వంటి నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గేవరకు నా గ్రామ ప్రజలు తమ భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా ఉంచుకోవాలని సూచన నా గ్రామ ప్రజల ఆకాంక్షలే నాకు ముఖ్యం అని రాజ్ కుమార్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదం లో గాయపడిన యువతికి అండగా భూక్యా సురేష్ నాయక్







**అక్షర విజేత ఏదులాపురం మున్సిపాలిటీ :-** బారుగూడెం 18 వ వార్డు కి చెందిన మున్సిపల్ కార్మికుడు గుద్దటి.దండోరా కుమార్తె కవిత ఇటీవల రోడ్డు ప్రమాదాని కి గురై కుడి చెయ్యి విరిగిపోయి హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని బారుగూడెం లోని వారి స్వగృహానికి రాగ, స్థానిక కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టి కి తీసుకు రాగ , ఆ యువతి స్వగృహానికి వెళ్లి ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి ని తెలుసుకొని తనకు తన కుటుంబానికి మనో ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తన వంతు సహాయంగా అయిదు వేల రూపాయలు అందించారు. వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటి డైరెక్టర్ లు కొంపల్లి. మహేష్, ఎన్ పి చారి,మాజి సర్పంచ్ పల్లెర్ల. పాండు,స్థానిక కాంగ్రెస్ నాయకులు మారబోయిన. అజయ్ కుమార్, ఎన్నబోయిన. లక్ష్మీనారాయణ, బొడ్డు. మల్లేశం, ఎన్నబోయిన. నాగరాజు, కుటుంబరావు, కోటయ్య, అంజయ్య, పరమేష్, సాయి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి. వెంకన్న, సురేష్ రెడ్డి, శేష్ రెడ్డి, భద్ర చారి మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లో పాదయాత్ర ప్రచారం చేసిన బీఆర్ఎస్ నేతలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఎర్రగడ్డ డివిజన్లో బిఆర్ఎస్ పాదయాత్ర చేపట్టి ఓట్లను ఓట్లు అభ్యర్థించారు. కెసిఆర్ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు . ఇంటింటికి ప్రచారం చేసి గులాబీ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ ఇంచార్జి ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, హరినాథ్ ముదిరాజ్, పోచయ్య యాదగిరి, మట్టి శీను తదితరులు పాల్గొన్నారు.

# మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

## మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. వుంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పరబ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనపడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.

## భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

## రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా%ౌ% 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్క నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని, మహాభక్తుల పాద జలము చాలు, గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు. అలాగే పరాయివాళ్ల ధనం మీద ఆశపడి వాటిని దోచి పేరు రావడానికి గుడి గోపురాలు కట్టించినా నిష్ఫలమని సామాజికపరంగా అందరికీ కనువిప్పు కలిగించే విధంగా కీర్తనలు చేశారు. మనసుకీ, మనిషికీ మార్గనిర్దేశనం చేయగల ఈ కీర్తన, సాహిత్యపరంగా రామదాసుచే కావించబడిన ఒక గొప్ప మానస సంబోధన.

## లలిత సంగీతం...

గ్రామ ఫోన్ రికార్డులు, రేడియోల ద్వారా జనంలోకి చేరిన సంగీత రీతి లలిత సంగీతం. శాస్త్రీయ సంగీతానికి భిన్నంగా నూతనంగా ఉండే ఈ లలితగీతాలు సంగీతం, ప్రకృతి, ప్రేమా, భక్తి వైరాగ్యం దాకా స్పృశించని అంశం లేదు. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది. లలిత సంగీత లక్షణాన్ని బాలాంతరపు రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర రెండవ భాగంలో చెప్పారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బసవరాజు అప్పారావు, నండూరి వెం కట సుబ్బారావు, బాపిరాజు, బాలాంతపు రజనీకాంతరావు వంటి రచయితలు.. విశ్వనాథ, సాలూరి రాజేశ్వరరావు, చిత్తరంజన్ వంటి స్వరకర్తలు.. ఘంటసాల, బాలమురళికృష్ణ, బాల సరస్వతి, అనసూయ, సుశీల, శ్రీరంగం గోపాలరత్నం వంటి గాయక శిఖామణులు లలిత సంగీతానికి పరిపుష్టిని చేకూర్చారు. మల్లవరపు విశ్వేశ్వర రావు రచించిన ఒక మానస బోధగేయం%ౌ% 'మరపురాని కలలు కని, మరుదినమ్ము మేలుకొని నిరాశలే/ మిగులునని తెలుసుకొంటివా మనసా/ అలసి యుంటివా మనసా ప్రేమ నిన్న రోజుదని/ నేడు కరిగిపోయెననీ/ వేదనయే రేపటనీ తెల్ల మాయెనా! గుండెలు తల్లడిల్లెనా! మనసా! అలసటా యెనా మనసా!' అంటూ ప్రేమలో విఫలమైనప్పుడు మనసు పడే బాధను చక్కగా వివరిస్తుంది. ఒకరిపై ప్రేమ కలగాలన్నా లేదా ఏ విధమైన భావన కలగాలన్నా మనసుదే కీలకపాత్ర. కనుక ఈ గీతంలో ప్రేమ విఫలమైనప్పుడు కలిగే బాధను మనసే పడుతున్నట్టు భావించి కవి ఈ గీతాన్ని రాశారు. అలాగే కృష్ణశాస్త్రి కూడా 'ఒదిగిన మనసున, పొదిగిన భావం' అన్న లలితగీతానికి ఈమని శంకరశాస్త్రి సంగీతం సమకూర్చారు.


## జానపద సాహిత్యంలో

జానపద సంగీతం, సాహిత్యం పల్లె ప్రజల్లో అసువుగా పుట్టాయి. వీటికి సాధారణంగా రచయితలుండరు. ఉన్నా తెలియదు. పల్లెల్లో బుర్రకథలు, హరిదాసులు, యాచకుల వద్ద మనకు వినిపిస్తూ ఉంటాయి. ఇటువంటి వాటిలో ఎక్కువగా మనసుకు సంబంధించిన జ్ఞాన, వైరాగ్యాలను చూపే తత్వసాహిత్యం ఉంటుంది. 'ఇల్లు వాకిలి నాది ఇల్లాలు నాదనచు ఏల భ్రమసితివయ్య మనసా! కాలుని వలలోన/కానక చిక్కితివి కడతేరుటే త్రోవమనసా ఒంటరిగ యాగంటి దాసుని మదిలోన జంట బాయక వుండు మనసా' అంటూ సాగిన జానపద గేయం యాగంటి లక్ష్మప్ప రాసిన గేయంగా, 'ఆంధ్రుల కీర్తన వ్మాయ కళాసేవ' అని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గ్రంథంలో ఉన్నది. ఇటువంటి జానపద గేయాలు జ్ఞాన భాండాగారాలు. తర్వాతి తరాలవారి కోసం వీటిని భద్రపరచడం మన బాధ్యత.

## చలనచిత్ర సంగీతం..

మనసు గురించి పద్యాలతో ప్రారంభమై, నవరసాలను కురిపిస్తూ, అనేక రీతులను తనలోకి తీసుకుంటూ శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాలకు దీటుగా చలనచిత్ర సంగీతం ఆవిర్భవించింది. సినీ గేయ రచయితల లో ఒకరైన ఆత్రేయకు మనసు కవి అని పేరు. మనసునే ప్రధాన కవితా వస్తువుగా తీసుకొని ఆయన ఎన్నో పాట లు రాశారు. వాటిలో మనసు స్వరూపాన్ని, స్వభావాన్నీ చక్కగా చూపిన ఈ పాట 'గుప్పెడు మనసు' లోనిది. 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు కల్లలు కాగానే కన్నీరు అవుతావు చీకటి గుహ నీవు చింతల చెలి నీవు నాటక రంగానివే మనసా/ ఎందుకు వలచేవో /ఎందుకు వగచేవో'.. ఎందుకు రగిలేవో మనసా' అని ఈ పాట సాగుతుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన ఈ పాట ప్రేక్షకుల మనసును దోచుకున్నది. నిజానికి, అనుకూల పరిస్థితుల్లో కంటే ప్రతికూల పరిస్థితుల్లోనే మనసు ఉనికిని గుర్తిస్తాం. ఇలా క్షణిక ఆనందాల వైపు తిరిగే మనసును, దాని స్వభావాన్ని ఎత్తి పొడుస్తూ, బతిమాలుతూ, ప్రేమ, ఆనందం, బాధ కలబోస్తూ, మనసు మీద రాసిన కవిత్వం, సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నది. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది.


# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.

# ఏది తల్లీ గట్లుంటది నాటి సాహిత్యం

### ఏదీ ఎక్కడా కానరావేం మన దగ్గరనే కాదు



పొరుగునే అని కూడా కాదు, మొత్తం ప్రపంచవ్యాప్తంగా కూడా ఆ ఉధృతి తగ్గింది. వ్యక్తిగత వ్యవహారాలకే పరిమితమవుతున్న కవిత్వమే తప్ప సామాజిక పట్టింపు ఎక్కడా కానరాదేం. ముఖ్యంగా మహిళలు రాసే కవిత్వం ప్రేమ రాహిత్యం, వ్యక్తిగత వైఫల్యాలపై వస్తున్నాయే తప్ప సామాజిక, సామూహిక వైఫల్యాలపై ఎందుకు నిరసన కవిత్వం రావడం లేదు. ఆనాటి ఆవేశం నేడు ఎక్కడా కానరావడం లేదేం? ఆనాడు వచ్చిన ఫెమినిస్ట్ కవిత్వం నేడు ఎందుకు రావడం లేదు? ఆనాటి ఫెమినిస్ట్‌లు తమ తర్వాత తరానికి ఆ ఆయుధాలను ఇవ్వలేకపోవడమా లేక ఈనాటి కవయిత్రులు ఆ తరాన్ని అందుకోలేకపోవడమా అసలు కారణమేంటి? ఒకరిద్దరు మినహా మిగిలిన కవయిత్రులంతా తమ కవిత్వాన్ని వ్యక్తిగతానికే పరిమితం చేస్తున్నారు. ఆ రోజులతో పోలిస్తే నేడు కవిత్వ ప్రకటనలకు అనేకానేక వేదికలున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో కవిత్వం ఏరులై పారుతున్నది. నిజానికి పత్రికలు కవిత్వానికి ఇస్తున్న స్పేస్ చాలా అంటే చాలా తగ్గిపోయింది. కొన్ని పత్రికలైతే అసలు సాహిత్యం ఓ ఆలంబన అనే విషయాన్నే వదిలేసి ఏండ్లు గడిచిపోయాయి. మిగిలిన సామాజిక మాధ్యమాల్లో కూడా సామాజిక అంశాలపై కవిత్వం రాస్తున్న వారు పెద్దగా కానరావడం లేదు. 80, 90వ దశకాల్లో మహిళలు రాసిన కవిత్వం చదివి చాలామంది ప్రేరణ పొందారు. ఆ కవిత్వాల ద్వారానే కొన్ని ఉద్యమాలు వచ్చాయంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా నీలిమేఘాలు కవిత్వ సంపుటి తీసుకొచ్చిన తుఫాను.. అలాంటి ఇలాంటి తుఫాను కాదు. అంతవరకూ వ్యక్తులుగా ఉన్న కవయిత్రులంతా ఆ నీలిమేఘాలు అనంతరం సామూహికం అయ్యారు. అందులో ఒక్కో కవితా ఒక్కో తూటాలా మహిళలను కదిలించింది. పురుషులైతే ఇలా ఉన్నామా ఇలా బతుకుతున్నామా? అని తమని తాము ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. అప్పటికింకా చదువు, సంధ్యల్లో గడుపుతున్న నాలాంటి వాళ్లకు నీలిమేఘాలు ఓ సంచలన, సంభ్రమాశ్చర్య కవిత్వ సంపుటి. ఆ సమయంలో ఓల్గా, విమల, జయప్రభ, ఘంటశాల నిర్మల, మందరపు హైమవతి, కొండేపూడి నిర్మల వంటి వారి కవిత్వం చదివి ఉప్పొంగిపోయిన సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో. ఆ కవయిత్రుల్లో కొందరు పూర్తిగా కవిత్వానికి దూరమయ్యారు. మిగిలినవారు రాస్తున్నా ఆ నాటి వాడి, వేడి ఎందుకు తగ్గిందో? మహిళలందరూ.. 'ఎవరి బతుకులు వారివే. మనకెందుకు ఇదంతా' అనే ఓ నిర్లిప్త వాతావరణంలోకి వెళ్లిపోయారా? సామూహికంగా మారి ఓ ఉద్యమ స్థాయిలో కవిత్వాన్ని పండించినవారంతా ఇప్పుడు ఒక్కరుగానే మిగిలిపోతున్నారా? అప్పట్లో స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేదు. దానికి తోడు సమాజంలో ఓ చిన్నచూపు. కానీ, నేడు పరిస్థితులు కొంత మారాయి. ముఖ్యంగా దేశంలో గ్లోబలైజేషన్ కారణంగా వచ్చిన మార్పులు అన్నీ ఇన్నీ కావు. ఐటీ ప్రవేశంతో జీవితాలు మారిపోయాయి. స్త్రీలకు తాము చదివిన చదువులకు తగ్గట్టుగా ఉద్యోగాలు వచ్చాయి. ఆర్థిక స్వావలంబన పెరిగింది. పురుషుడితో సమానంగా తానూ ఎదిగాననే ఆత్మవిశ్వాసం వచ్చింది. లక్షల్లో జీతాలతో పాటు తన కోర్కెలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశాలు వచ్చాయి. దీని ప్రభావం సాహిత్యం మీద పడిందా? ఇవన్నీ ప్రశ్నలే. జీవితం సంతృప్త స్థాయికి చేరిందనుకోవాలా? అందుకే వ్యక్తిగత వ్యవహారాలకే నేటి కవయిత్రులు పరిమితమవుతున్నారని భావించాలా? ఇదంతా కావచ్చు కానీ నా మటుకు నాకు అనిపించింది ఏమిటంటే.. ఓ కేంద్రీకృత ఉద్యమం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. అసలు ఉద్యమం అనేదే లేకుండాపోయింది. కథకుడు ఖదీర్‌బాబు చెప్పినట్టు 'కనీసం ఊళ్లు పట్టుకు ఊరేగడానికి ఉద్యమమూ లేదు' అన్నట్టుగా మారింది. అమ్మ నవలలో 'పావెల్ చేత మన ఆలోచనలన్నింటికీ కేంద్రం ఉద్యమమే కావాలి' అని మాక్సిం గోర్కీ చెప్పిస్తాడు. ఆ కేంద్ర స్థానాన్ని, ఆ ఉద్యమాన్ని ఇక్కడివారు పట్టించుకోకపోవడం వల్లనే ఇలా జరుగుతోందా? రాష్ట్రం విడిపోవడానికి ముందు తెలంగాణ సాధన కోసం అనేక మంది కవయిత్రులు ఉద్యమ కవిత్వాన్ని అద్భుతంగా రాశారు. దాని ప్రభావం కచ్చితంగా ఉద్యమంపై పడి అది మరింత బలపడింది. కవిత్వమో, పాటో, కథో, నవలో మొత్తానికి తెలంగాణ ఉద్యమానికి అనుకూలంగా, ప్రత్యేక రాష్ట్రం రావాల్సిన ఆవశ్యకతపై సాహిత్య సృజన జరిగింది. రాష్ట్రం సిద్ధించింది. చిరకాల కోరిక ఈడేరింది. ప్రాంతీయ ఉద్యమాలే ఆలంబనగా ఆ సాహిత్యం వచ్చింది. అయితే, ఆ తర్వాత అంతే ఉద్యమ, సామాజిక స్ఫూర్తిని ఇవ్వాల్సిన సాహిత్యం కూడా నిలిచిపోయిందా. ఇప్పుడూ కవయిత్రులు రాస్తున్నారు కదా అనే ప్రశ్న రావచ్చు. వస్తోంది. ఆ కాలంతో పోల్చుకుంటే చాలా తక్కువగానే రాస్తున్నారు. తాము స్పందించకపోతే ఎలా అనే కారణంగానే ఒకటి, రెండు రాస్తున్నారు. ఎక్కువగా మాత్రం కవయిత్రులు తమ వ్యక్తిగతానికే పరిమితం అవుతున్నారని అనిపిస్తున్నది. అంతకుముందు ఉమ్మడి ఏపీలో వచ్చిన అనేకానేక ఉద్యమాలకు స్ఫూర్తి ఆ నాటి సాహిత్యమే. ఆ తర్వాత వచ్చిన పరిణామాల ప్రభావం సాహిత్యంపై పడటమే ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ఇప్పుడు రాస్తున్న కవయిత్రుల్లో చాలామంది అద్భుత కవిత్వాన్నే రాస్తున్నారు. కానీ, ఎక్కడో ఓ వెలితి వెంటాడుతోంది.

# రోజూ ఉదయం కడుపులో మంటగా ఉంటుందా అయితే ఈ చిట్కాలను పాటించండి



సాధారణంగా చాలా మంది అప్పుడప్పుడు అసిడిటీ సమస్యతో బాధపడుతుంటారు. ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. కారం, మసాలాలు ఉన్న ఆహారాలను అధికంగా తినడం, వేళ తప్పించి భోజనం చేయడం, టీ, కాఫీలను అతిగా తాగడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం వంటి అనేక కారణాల వల్ల అసిడిటీ వస్తుంది. దీంతో ఏం చేయాలో తోచదు. మెడికల్ షాపుకు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. అయితే దీర్ఘకాలంలో ఇలా చేయడం మంచిది కాదు. దీంతో పలు సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇక కొందరికి రోజంతా అసిడిటీ ఉండదు. కానీ ఉదయం పూట మాత్రం అసిడిటీ ఉంటుంది. ఇలాంటి వారు కింద చెప్పిన పలు చిట్కాలను పాటించడం వల్ల అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. దీంతో ఎంతగానో రిలీఫ్ లభిస్తుంది.

**నిమ్మరసం..**

అసిడిటీ సమస్యను తగ్గించడంలో నిమ్మరసం ఎంతగానో పనిచేస్తుంది. అయితే నిమ్మరసం కూడా యాసిడ్‌ను కలిగి ఉంటుంది కదా.. అని చాలా మంది అనుకుంటారు. కానీ నిజానికి నిమ్మరసాన్ని మనం తాగితే అది మన శరీరంలో చేరాక ఆమ్లత్వాన్ని కోల్పోతుంది. దీంతో మనకు మేలు జరుగుతుంది. కనుక అసిడిటీ సమస్య ఉన్నవారు నిరభ్యంతరంగా నిమ్మరసం తాగవచ్చు. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం కలిపి తాగితే అసిడిటీ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే అజీర్ణం కూడా తగ్గుతుంది. ఇక ఉదయాన్నే పరగడుపునే 30 ఎంఎల్ మోతాదులో కలబంద రసాన్ని సేవిస్తున్నా కూడా జీర్ణ సమస్యల నుంచి బయట పడవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరచడంలో కలబంద ఎంతగానో పనిచేస్తుంది. కలబంద రసాన్ని సేవిస్తుంటే అసిడిటీ నుంచి తక్షణమే ఉపశమనం లభిస్తుంది. దీంతోపాటు గ్యాస్, కడుపు ఉబ్బరం కూడా తగ్గుతాయి.

**సోంపు గింజలు..**

ఉదయం అసిడిటీ ఎక్కువగా ఉంటే దాన్ని తగ్గించేందుకు సోంపు గింజలు కూడా ఎంతగానో పనిచేస్తాయి. సోంపు గింజలను తీసుకుని నోట్లో వేసుకుని నమిలి తింటుంటే అసిడిటీ తగ్గుతుంది. లేదా సోంపు గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుండవచ్చు. దీంతో కూడా జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇక జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. రోజుకు రెండు సార్లు భోజనానికి ముందు అల్లం రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో సేవించాలి. అల్లం రసం కడుపులో మంటను తగ్గిస్తుంది. పొట్టను ప్రశాంతంగా ఉండేలా చూస్తుంది. పొట్టలో ఉండే అసౌకర్యాన్ని కూడా తగ్గిస్తుంది.

**చల్లని పాలు..**

వేడి పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం పెరుగుతుంది. కానీ చల్లని పాలను తాగితే పొట్టలో ఆమ్లత్వం తగ్గుతుంది. దీంతో అసిడిటీ నుంచి బయట పడవచ్చు. కనుక కడుపులో మంటగా ఉన్నప్పుడు వేడి పాలను కాకుండా చల్లని పాలను తాగితే మేలు జరుగుతుంది. కడుపులో రోజంతా మంటగా ఉండేవారు కొబ్బరినీళ్లను తాగుతుండాలి. దీంతో చక్కని ఉపశమనం లభిస్తుంది. అలాగే తులసి ఆకులను నేరుగా అలాగే తింటున్నా కూడా కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల కడుపులో మంటను తగ్గించుకోవచ్చు. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది.

# కలబందను అసలు ఎలా తీసుకోవాలి



ఆయుర్వేద ప్రకారం కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కలబందలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కలబంద గుజ్జును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. చాలా మంది ప్రస్తుతం కలబందను ఇండ్లలోనే పెంచుతున్నారు. దీంతో మనకు కలబంద ఎప్పుడు కావాలంటే అప్పుడు లభిస్తుంది. ఇక మార్కెట్‌లోనూ కలబంద జ్యూస్‌ను విక్రయిస్తున్నారు. దీన్ని కూడా మనం ఉపయోగించవచ్చు. అయితే కలబంద నిజంగా మనకు ఆరోగ్య ప్రదాయిని అనే చెప్పవచ్చు. కలబంద జ్యూస్‌ను తాగడం లేదా కలబంద గుజ్జును ఉపయోగించడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అందానికి, శిరోజాల సంరక్షణకు కూడా కలబంద ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే దీన్ని ఎలా తీసుకోవాలి అనే విషయం చాలా మందికి తెలియదు.

**ఇలా తీసుకోవాలి..**

కలబంద గుజ్జు లేదా జ్యూస్‌ను నేరుగా అలాగే తీసుకోవచ్చు. అయితే కలబంద రుచి కొందరికి నచ్చకపోవచ్చు. ఇది కొందరికి చేదుగా, వగరుగా అనిపిస్తుంది. కనుక అలాంటి వారు తేనెను చేర్చి తీసుకోవచ్చు. అయితే కలబందను అలర్జీలు ఉన్నవారు తీసుకోకూడదు. కలబందను తింటే కొందరికి పడదు. దీంతో వారికి చర్మంపై దురదలు వస్తాయి. కొందరికి వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ సమస్యలు ఎదుర్కొనే వారు కలబందను తినకూడదు. కలబందలో మన శరీరానికి ఉపయోగపడే అనేక ఔషధ గుణాలతోపాటు విటమిన్లు, మినరల్స్ కూడా ఉంటాయి. అందువల్ల కలబందను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**రోగ నిరోధక శక్తికి..**

కలబందను రోజూ ఒక టీస్పూన్ మోతాదులో జెల్ తినవచ్చు. అదే జ్యూస్ అయితే రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఇ, పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. కలబందలో ఉండే విటమిన్ ఎ మన శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే కంటి చూపును మెరుగు పరుస్తుంది. కలబందను రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు పెరిగి కళ్లద్దాలను తీసి పడేస్తారు. ఇక కలబందలో ఉండే విటమిన్ సి మన శరీర ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. తీవ్రమైన వ్యాధులు రాకుండా ఉంటాయి.

**శిరోజాలు, ముఖానికి..**

కలబంద మన జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కలబందను రోజూ తింటుంటే జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం తగ్గుతాయి. జీర్ణవ్యవస్థలో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. కలబంద శిరోజాలు, ముఖానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. దీంతో తయారు చేసే ఫేస్ ప్యాక్ లేదా హెయిర్ ప్యాక్‌లను ఉపయోగించడం వల్ల ముఖం కాంతివంతంగా మారడమే కాదు, శిరోజాలు ఆరోగ్యంగా కూడా ఉంటాయి. శిరోజాలు ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఇలా కలబంద వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఐఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్ త్వరలోనే


# ఆపిల్ నుంచి మడతబెట్టేఫోన్ వచ్చేస్తోంది



మార్కెట్‌లో ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నది. ముఖ్యంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో మొబైల్ కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు శామ్‌సంగ్, వన్‌ప్లస్ తదితర కంపెనీలు ఫోల్డబుల్ మొబైల్స్‌ని పరిచయం చేశాయి. ఆపిల్ మాత్రం ఫోల్డబుల్‌పై దృష్టి మాత్రం సారించలేదు. ప్రస్తుతం కంపెనీ ఫోల్డబుల్ మోడల్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. అయితే, కంపెనీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఆపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని 2026 నాటికి లాంచ్ చేయనున్నదని ఓ నివేదిక తెలిపింది. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ గత కొద్దిరోజులుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో శాంసంగ్, హువావే, మోటరోలా తదితర ప్రధాన కంపెనీలు ముందున్నాయి. శామ్‌సంగ్ జెడ్-సిరీస్‌తో మార్కెట్‌లో ముందంజలో ఉన్నది. ప్రతి కొత్త వెర్షన్‌తో డిజైన్‌తో పాటు క్వాలిటీని సైతం మెరుగుపరుస్తూ వస్తున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేస్తుందన్న వార్త వినియోగదారుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఆపిల్ ఫోల్డబుల్ ఐఫోన్ మార్కెట్లో కొత్త అవకాశాలను తెరిచి, యూజర్లకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుందని నివేదిక పేర్కొంది. ఇటీవల డీఎస్‌సీసీ (డిస్‌ప్లే సప్లై చైన్ కన్సల్టెంట్స్) నివేదిక 2019 నుంచి 2023 వరకు ప్రతి సంవత్సరం 40 వృద్ధి చెందుతున్న తర్వాత.. 2024లో మార్కెట్ కేవలం 5శాతం పెరుగుతుందని అంచనా వేస్తూ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సవాళ్లను హైలైట్ చేసింది. 2024లో థర్డ్ క్వార్టర్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లేల డిమాండ్ సంవత్సరానికి 38శాతానికి తగ్గింది. ఫ్లెక్సిబుల్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే మిలియన్ల సార్లు ఫోల్డ్ చేసినా ఎలాంటి నష్టం లేకుండా పని చేస్తుంది. ఆపిల్ కొత్త డిజైన్.. ప్రస్తుత ఐఫోన్ పీచర్స్, కొత్త ఫోల్డింగ్ మెకానిజానికి జోడించడం ద్వారా ఓ ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ అందించనున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ అందుబాటులోకి వస్తే మార్కెట్‌పై భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆపిల్ ఉత్పత్తులు మార్కెట్లకు భారీగా డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే.

## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన

# ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి



ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.

## మిత్రమా డిసెంబర్ 31 వరకు

# చివరి అవకాశం లేకుంటే రూ.10 వేల పెనాల్టీ!




ఆదాయపు పన్ను దాఖలు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్‌ను తెలుసకోవడం చాలా ముఖ్యం. చిన్నపాటి పొరపాట్లు చేసినా పన్ను చెల్లింపుదారులు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. జూలై 31, 2024 ఆదాయపు పన్ను దాఖలుకు చివరి తేదీ ఉండేది. ఈ తేదీని మిస్ అయిన వ్యక్తులు తప్పనిసరిగా డిసెంబర్ 31, 2024లోపు ఆలస్యమైన రిటర్న్‌ను ఫైల్ చేయాలి. దీని కోసం (2024-25 పన్ను దాఖలు) ఆలస్యంగా పన్ను దాఖలు రుసుము రూ.5,000 చెల్లించాలి. అన్నింటిలో మొదటిది. వాపసు ఆలస్యం ఏమిటి? దీనికి పెనాల్టీ ఎంత? మీరు పన్నులు వేయకపోతే ఏమి జరుగుతుందో చూద్దాం. ముందుగా వాయిదా వేసిన ఆదాయపు పన్ను అంటే ఏమిటి? పెనాల్టీ మొత్తం గురించి చూద్దాం.

### ఆలస్యమైన ఆదాయపు పన్ను...

ఆలస్యమైన ఆదాయపు పన్ను ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(1) కింద వర్తిస్తుంది. ఇది గడువు తేదీకి లేదా అంతకు ముందు చెల్లింపులు చేయని ఆదాయాన్ని సూచిస్తుంది. ఇది సెక్షన్ 139(4) కింద ఆలస్యమైన ఆదాయంగా పరిగణించబడుతుంది. జూలై 31, 2024 2023-2024 సంవత్సరానికి ఆదాయపు పన్ను ఆలస్యంగా దాఖలు చేయడానికి చివరి తేదీ. పన్ను చెల్లింపుదారులు ఈ సమయానికి వారి వ్యక్తిగత లేదా కార్పొరేట్ ఆదాయపు పన్ను రిటర్న్‌లను అంచనా వేసి దాఖలు చేసి ఉండాలి.

### చివరి తేదీ ఏమిటి?

ఆలస్యంగా పన్ను దాఖలు చేయడానికి డిసెంబర్ 31చివరి తేదీ. మీరు ఈ తేదీలోపు మీ పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాలి. లేకుంటే పన్ను దాఖలు చేసిన వారికి రూ.10 వేలకు పైగా జరిమానా విధిస్తారు. అంటే మీ ఆదాయం రూ.5 లక్షలు దాటితే పన్ను చెల్లించకుంటే ఈ జరిమానా విధిస్తారు. అలాగే, పన్ను చెల్లింపు ఆలస్యంగా రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఆలస్యమైన ఆదాయపు పన్నును ఎలా ఫైల్ చేయాలి? ఆదాయపు పన్ను శాఖ పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీ పాన్ నంబర్‌తో లాగిన్ కావాలి. ఐటీఆర్ ఫారమ్‌పై క్లిక్ చేయండి. తగిన ఫారమ్‌ను ఎంచుకుని, ఆదాయ సమాచారాన్ని అందించండి. మూల్యాంకన సంవత్సరాన్ని ఎంచుకోండి. ఆదాయం, ఖర్చులు, బాధ్యతలతో సహా సమాచారాన్ని అందించండి. ఆదాయపు పన్ను చెల్లించండి. బకాయి ఉన్న ఆదాయపు పన్నుపై పెనాల్టీ, వడ్డీ విధించబడుతుంది. రిటర్న్‌ని సమర్పించుపై క్లిక్ చేయండి. ఆధార్ వెరిఫికేషన్ కూడా జరుగుతుంది. అలాగే, ఆన్‌లైన్‌లో ఆదాయపు పన్ను చెల్లించేటప్పుడు నెట్ బ్యాంకింగ్ ధృవీకరణ జరుగుతుంది.

# మార్కెట్లోకి హెూండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హెూండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హెూండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హెూండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.




### హెూండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హెూండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హెూండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.

ఫ్యాబ్రిక్ అప్ హెూల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హెూల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రెంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.

### హెూండా అమేజ్ వీఎక్స్ ఇలా

హెూండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

### రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హెూండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియాన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

## సరికొత్త మ్యూచువల్

# ఫండ్ ఇన్వెస్ట్ చేస్తే లాభాల పంటే



ఇది ఒక ఈక్విటీ ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక. యూనియన్ మ్యూచువల్ ఫండ్ తన కొత్త ఫండ్ ఆఫర్ %-% యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఊపందుకుంటున్న స్టాక్‌లలో పెట్టుబడి వ్యూహాన్ని అనుసరించి, ఫ్యాక్టర్-బేస్డ్ ఇన్వెస్టింగ్‌లోకి ప్రవేశించడాన్ని ఇది సూచిస్తుంది. మొమెంటం ఫండ్ నవంబర్ 28, 2024 నుండి సభ్యత్వాల కోసం ఓపెన్ చేయగా, ఇప్పుడు ముగియనున్నట్లు ప్రకటించింది. ఫండ్ (న్యూ ఫండ్ ఆఫర్ ) నవంబర్ 28న సబ్‌స్క్రిప్షన్‌ల కోసం ప్రారంభించగా, డిసెంబర్ 12, 2024న క్లోజ్ కానుంది. అయితే సబ్‌స్క్రిప్షన్‌లు కేటాయింపు నుండి 5 పని దినాలలోపు తిరిగి తెరవనున్నారు. యూనియన్ యాక్టివ్ మొమెంటమ్ ఫండ్ ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్. మొమెంటం థీమ్‌ను అనుసరించే స్కీమ్. ఇది మొమెంటం చూపించే స్టాక్‌లలో పెట్టుబడి పెడుతుంది. యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్, యాజమాన్య పరిమాణాత్మక నమూనాను అనుసరిస్తుంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడానికి నియమ నిబంధనలతో అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. మొమెంటంకు సంబంధించిన వివరాలను అందిస్తుంది. అయితే ఈ పెట్టుబడులు పూర్తిగా నియమ నిబంధనలపై ఆధారపడి ఉంటాయి. ఇందులో ఇన్వెస్ట్ చేయడం, పెట్టుబడిదారులకు లాభాలు అందించడం, వారి సమస్యలను సులభతరం చేస్తుంది. అంతేకాదు పెట్టుబడులపై నిరంతరం పర్యవేక్షిస్తుందని కో-ఫండ్ మేనేజర్ గౌరవ్ చోప్రా తెలిపారు. ఇది ఒక ఈక్విటి ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక 15 ఏళ్లుగా పలు రకాల ఫండ్స్ ఫాలో అవుతూ యూనియన్ యాక్టివ్ ఫండ్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ధర పెరుగుదల, స్థిరమైన లాభాలు, ఈక్విటీ మొదలైన వాటితో ట్రస్ట్ ముందుకు సాగుతోంది. అంతేకాకుండా ఈ ట్రస్ట్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని చేకూరుస్తోంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు సరైన స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడానికి మంచి వ్యూహాలను అందిస్తుంది. అలాగే ఈ ఫండ్‌లో పెట్టుబడులపై పూర్తిగా నియమ నిబంధనలతో ఉంటాయి. సంజయ్ బెంబాల్కర్, హెడ్ ఈక్విటీ జోడించారు, "మొమెంటం పెట్టుబడిదారులు ఎలా వ్యవహరిస్తారు అనే దాని గురించి ఈక్విటీ హెడ్ సంజయ్ బెంబాల్కర్ మాట్లాడారు. ఇన్వెస్టర్లకు సరైన సమాచారం అందించడం, స్టాక్ ధరలను పెంచడం, పెట్టుబడిదారులు లాభాలు అర్జించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. అన్ని స్కీమ్ సంబంధిత వివరాలు పూర్తిగా తెలుసుకొని ఇన్వెస్ట్ చేయడం మంచిది.

## వికారాబాద్ కుర్రోడి సత్తా రూ.2 కోట్ల

# ప్యాకేజీతో అమెజాన్‌లో కొలువు

తెలంగాణ కుర్రోడు దిగ్గజ వ్యాపార సంస్థ అమెజాన్ లో భారీ ప్యాకేజీతో కొలువు దక్కించుకున్నాడు. ఎక్కడో మారుమూల గ్రామంలో చదువుకుని అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన అమెజాన్ లో ఉన్నత కొలువు దక్కడంటై గ్రామస్థులతో పాటు, తల్లిదండ్రులు సైగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఏకంగా గ్రోబల్ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో ఏడాదికి రూ.2 కోట్ల వార్షిక ప్యాకేజీతో కొలువు దక్కించుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పటికే ఆఫర్ లెటర్ కూడా అందుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం నుంచి ఉద్యోగంలో చేరేందుకు సిద్ధమయ్యాడు. అతనెవరో.. ఏం చదువుకున్నాడో.. ఆ వివరాలు మీకోసం.. వికారాబాద్ జిల్లాలోని బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన అర్బాజ్ ఖురేషీ గురించే మనం చర్చిస్తుంది. అర్బాజ్ ఖురేషీకి చిన్నప్పటి నుంచే చదువుపై మక్కువ ఎక్కువ. ఐఐటీ పట్నాలో బీటెక్‌లో సీటు దక్కించుకున్న అర్బాజ్ ఖురేషీ 2019లో ఖురేషీ కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ డిగ్రీ పూర్తి చేశాడు. బీటెక్ మూడో ఏడాదిలో ఉండగానే.. ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మెషిన్ లెర్నింగ్ ఎక్స్‌ఫర్ట్ గేల్ డయాస్ వద్ద 3 నెలలు ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేశాడు. ఆ తర్వాత బెంగళూరులోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో ఉద్యోగం రావడంతో.. అక్కడ రెండేళ్ల పాటు జాబ్ చేశాడు. అనంతరం అమెరికాకు వెళ్లి, అక్కడ యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ నుంచి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%), మెషిన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పూర్తి చేశాడు. తాజాగా ప్రఖ్యాత వ్యాపార దిగ్గజం అమెజాన్ ఐటీ సంస్థలో కొలువు దక్కించుకున్నాడు. ఏకంగా రూ.2 కోట్ల వార్షిక వేతనంతో సోమవారం నుంచి విధుల్లో చేరనున్నాడు. ఖురేషీ తండ్రి యాసిన్ ఖురేషీ కూడా తెలంగాణలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు. అర్బాజ్ ఖురేషీకి దక్కిన అరుదైన అవకాశం పట్ల తల్లిదండ్రులతో పాటు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.




## త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

## 25 ఏళ్లు.. రూ.85 లక్షల కోట్లు

### ఎఫ్‌డీఐలకు అడ్డాగా భారత్.. డీపీఐఐటీ




సరళీకృత ఆర్థిక విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు భారత్ కేంద్రంగా మారుతోంది. 2000 సంవత్సరం సెప్టెంబరు నుంచి 2024 సెప్టెంబరు మధ్య కాలంలో మన దేశం 1,03,340 కోట్ల డాలర్ల (సుమారు రూ.84.5 లక్షల కోట్లు) ఎఫ్‌డీఐని ఆకర్షించింది. పారిశ్రామిక, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డీపీఐఐటీ) ఆదివారం ఇందుకు సంబంధించిన గణాంకాలు విడుదల చేసింది. ఈక్విటీ పెట్టుబడులు, ఆ పెట్టుబడులపై వచ్చిన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టడం, ఇతర మూలధన పెట్టుబడులన్నీ ఎఫ్‌డీఐ కోవలోకి వస్తాయి. ఈ పాతికేళ్లలో మన దేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో 25 శాతం ఒక్క మారిషస్ నుంచే రావడం విశేషం. సింగపూర్ (24 శాతం), అమెరికా (10 శాతం), నెదర్లాండ్ (7 శాతం), జపాన్ (6 శాతం), యూకే (5 శాతం), యూఏఈ (3 శాతం) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# పని ఒత్తిడి మహమ్మారి




ఢిల్లీలోని బొటిక్ సేవల స్టార్టప్ కంపెనీ 'యెస్ మేడమ్' పేరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతున్నది. పని ఒత్తిడికి గురవుతున్నట్టు అభ్యర్థించిన కొందరు ఉద్యోగులను తొలగించినట్టు వార్తలు వ్యాపించాయి. దీంతో ఆ వివాదం ముదిరిందని గమనించిన సదరు కంపెనీ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. 'ఎవరినీ తొలగించలేదని, కొంతకాలం పాటు విరామం మాత్రమే' అని వివరణ ఇచ్చింది. దీంతో, ప్రైవేటు ఉద్యోగుల పని పరిస్థితులు ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చకు వచ్చాయి. నేడు పని ఒత్తిడి అనే సమస్య ప్రపంచవ్యాప్త మహమ్మారిలా మారిపోయింది. ఉద్యోగులు ఎదుర్కొనే శారీరక, మానసిక సమస్యలకు పని ఒత్తిడే కారణమని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'నిరంతరం అందుబాటులో ఉండటం' అనే సూత్రం ఈ రోజుల్లో తప్పనిస రైంది. ఒక సర్వే ప్రకారం ప్రతి పది మందిలో తొమ్మండుగురికి పనిగంటల వెలుపల ఆఫీసు ఫోన్లు వస్తున్నాయి. ఆ కాల్స్ ఎత్తకపోతే ప్రమోషన్లు నిలిపివేయడం వంటి సమస్యలు ఎదురైనట్టు 79 శాతం మంది చెప్పారు. దీని పర్యవసానంగా వ్యకిగతమనేది కుంచించుకుపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరు పని ఒత్తిడి వల్ల చతికిలపడుతుంటే ఆసియాలో మాత్రం వారి సంఖ్య ప్రతి ముగ్గురిలో ఒకరుగా ఉండటం బాధాకరం. పని చేసే వయసులో ఉన్న 15 శాతం మంది వయోజనులు మానసిక సమస్యలతో బాధపడుతున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలియజేసింది. ఉద్యోగుల్లో మానసిక సమస్యల వల్ల ఏటా ప్రపంచవ్యాప్తంగా 1200 కోట్ల పనిదినాలు వ్యర్థమవుతున్నాయి. తద్వారా రూ.80 లక్షల కోట్ల పైచిలుకు నష్టం వాటిల్లుతున్నది. ఆర్థిక సరళీకరణల అనంతర కాలంలో హక్కులు, యూనియన్లు బలహీనపడిపోవడం ప్రస్తుత పరిస్థితులకు ప్రధాన కారణం. ఉద్యోగ భద్రత అనేది ఉల్లిపొరలా పలుచనైంది. ఈ నేపథ్యంలోనే ఉద్యోగ భారం ఉసురు తీస్తున్నది. లక్ష్యాలు అందుకోవడం కోసం తీసే పరుగుల్లో అలసిసొలసి అసువులు బాసేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. బహుళజాతి దిగ్గజ సంస్థ 'ఎర్నెస్ట్ అండ్ యంగ్'లో పనిచేస్తున్న 26 ఏండ్ల యువతి పని ఒత్తిడి కారణంగా ఇటీవల మరణించిందన్న వార్త సంచలనమైంది. నిజానికి ఈ తరహా మరణాలు లెక్కల్లోకి ఎక్కవన్నది తెలిసిందే. ఓ వైపు ఈ సమస్యకు పరిష్కారం కనుగొనడంపై ఆరోగ్య, సామాజికరంగ నిపుణులు బుర్రలు బద్దలు కొట్టుకుంటుంటే ఇన్ఫోసిస్ నారాయణమూర్తి మాత్రం పనిగంటలు పెంచాలని బాంబు పేలుస్తున్నారు. వారానికి 48 గంటల పని సమయంతోనే తిప్పలు పడుతుంటే ఆయ న ఏకంగా 70 గంటలకు పెంచాలని సూచించడం విడ్డూరం. ఈ ఆచరణ సాధ్యం కాని ప్రతిపాదనల మాట అలా ఉంచితే తక్షణం కావాల్సింది ఉద్యోగుల సంక్షేమం. ఉద్యోగం చేయడానికి బతుకుతున్నామో లేక బతికేందుకు ఉద్యోగం చేస్తున్నామో తెలియని విషమ వలయంలో వారు ఊగిసలాడుతున్నారు. వీలైనంత త్వరలో పని పరిస్థితులు చక్కదిద్ది బతుకుపై భరోసా కల్పించాల్సిన అవసరం ఉన్నది. ప్రాజెక్టులు, కాంట్రాక్టుల విషయంలోనే కాదు, ఉద్యోగుల సంక్షేమం విషయంలోనూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం అభిలషణీయమే.

# వింటర్ వైరస్‌లకు వెరవొద్దు సీజనల్ వ్యాధుల్ని తప్పించుకుందాం ఇలా

శీతకాలంలో సహజంగానే వైరస్‌ల ప్రభావం ఎక్కువ. వీటితోపాటు బ్యాక్టీరియాలు కూడా తమ ప్రతాపం చూపుతున్నాయి. కొన్ని వైరస్‌లలోని జన్యువులలో ఉత్పరివర్తనలు (మ్యుటేషన్) జరగడం వల్ల కొత్తరకం వైరస్‌లు ఏర్పడతాయి. ఇవి మందులకు తొందరగా లొంగవు. వేగంగా వ్యాప్తి చెంది విజృంభిస్తాయి. ఒక్కోసారి ఆ వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా ప్రబలే ప్రమాదమూ ఉంది. గతేడాది చలి కాలంలో ఎడినో వైరస్ పిల్లలపై తీవ్రంగా ప్రభావం చూపింది. ఈ సంవత్సరం ఇన్‌ఫ్లూయెంజా, మైకోప్లాజ్మా, ఆర్ఎస్ వైరస్‌లు పిల్లలకు ఎక్కువగా సోకుతున్నాయి. వీటిలో మైకోప్లాజ్మా తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. చలి కాలంలో చిన్నారులు ఎలాంటి సీజనల్ వ్యాధుల బారినపడే ప్రమాదముంది? వాటివల్ల కలిగే అనర్థాలేమిటి? ఈ సీజన్‌లో మైకోప్లాజ్మా బారినపడకుండా చిన్నారులను ఎలా కాపాడుకోవాలి? ఆ వైరస్‌కు గురైతే ఎలా గుర్తించాలో నేటి 'ఊపిరి'లో తెలుసుకుందాం. చలికాలంలో అనారోగ్యం కలిగించే వైరస్‌ని 'వింటర్ వైరస్' అంటారు. వీటిలో రైనో వైరస్, ఎంటిరో వైరస్, కరోనా వైరస్, ఇన్‌ఫ్లూయెంజా (ఫ్లూ) పిల్లలకు ఎక్కువగా సోకుతుంటాయి. ఈ సీజన్‌లో పిల్లలపై ఆర్ఎస్‌వీ, మైకోప్లాజ్మా బ్యాక్టీరియా అధికంగా ప్రభావం చూపుతాయి. వీటి తర్వాత ఇన్‌ఫ్లూయెంజా(ఫ్లూ) వైరస్ ఎక్కువమందిపై ప్రభావం చూపుతుంటుంది. 1-5 ఏండ్ల మధ్య వయసు పిల్లలు ఎక్కువగా ఆర్ఎస్ వైరస్ బారినపడుతుంటారు. అలాగే ఒక్కో సంవత్సరం ఒక్కో రకమైన వైరస్ మహమ్మారి (ఎపిడిమిక్)గా మారుతున్నది. ఇలా ఏడాదికి ఒక వైరస్ పిల్లలపై ఎక్కువ ప్రభావం చూపుతుంది. నెలలు నిండకుండా పుట్టిన (ప్రీమెచ్యూర్డ్) పిల్లలు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న చిన్నారులు, పుట్టుకతో గుండె సమస్యలు ఉన్న బాలలు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలకు ఈ వైరస్‌లు ఎక్కువగా సోకే ప్రమాదం ఉంది. వీటి ప్రభావం కూడా అధికంగా ఉంటుంది.

**మైకోప్లాజ్మాజి**

ఈ సంవత్సరం మైకోప్లాజ్మా బ్యాక్టీరియా విజృంభిస్తున్నది. ఇది పిల్లల్లో న్యుమోనియా కలిగిస్తుంది. సాధారణంగా మైకోప్లాజ్మా ఐదేండ్లు పైబడిన పిల్లలకు సోకుతుంది. కానీ, ఈ సీజన్‌లో 5 ఏండ్లలోపు పిల్లలకు కూడా వస్తున్నది. ఈ బ్యాక్టీరియా వల్ల న్యుమోనియా బారినపడుతున్న పిల్లల సంఖ్య పెరుగుతున్నది. మైకోప్లాజ్మా ఈ స్థాయిలో విజృంభించడం దేశంలో ఇదే తొలిసారి.

**చికిత్సా విధానం**

మైకోప్లాజ్మా సోకిన రోగికి ప్రత్యేక చికిత్సా విధానమంటూ లేదు. లక్షణాల ఆధారంగా సపోర్టివ్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. న్యుమోనియా బారినపడితే అది ఏ రకమైన వ్యాధి? దానికి కారణం ఏమిటి? తెలుసుకోవాలి. న్యుమోనియాకి కారణాన్ని గుర్తించకుండా గుడ్డిగా చికిత్స చేస్తే కోలుకోరు. కొందరికి ఐసీయూ చికిత్స అవసరం ఏర్పడవచ్చు. ఆలస్యం చేస్తే ప్రమాదకరంగా పరిణమించవచ్చు.

**ఆర్ఎస్ వైరస్**

రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ) ఒక సీజనల్ వైరస్. సీజన్ వ్యాధుల్లో మైకోప్లాజ్మా తర్వాత ఆర్ఎస్‌వీ రెండోస్థానంలో ఉంది. ఇది జూలై %-% డిసెంబర్ మధ్య ప్రభావవంతంగా ఉంటుంది. గుండె సమస్యలున్న పిల్లలు, నెలలు నిండక ముందు (ప్రీ మెచ్యూర్డ్) పుట్టిన పిల్లలపై ఆర్ఎస్‌వీ ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. దగ్గడం, తుమ్మడం, నోటి తుంపర్లు ద్వారా వైరస్ వ్యాప్తి జరుగుతుంది. రోగి వాడిని వస్తువులు వినియోగించినా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.

**వ్యాధి లక్షణాలు, జలుబుజి, దగ్గుజి, స్వల్ప జ్వరం,ఆయాసం**

ఊపిరితిత్తుల్లోని వాయు నాళాలు మూసుకుపోయి శ్వాస సమస్యలు తలెత్తుతాయి. అప్పుడు శరీరానికి కావాల్సినంత ప్రాణవాయువు అందదు.



**చికిత్సా విధానం**

ఆర్ఎస్‌వీ బారినపడిన రోగి కోసం ప్రత్యేకంగా మందులేవీ లేవు. లక్షణాలను బట్టి చికిత్స చేస్తారు. కొందరికి ఐసీయూ చికిత్స కూడా అవసరం పడవచ్చు. సాధారణంగా ఏడాదిలోపు వయసు పిల్లల్లో వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలి. ఇటీవల 1- 5 సంవత్సరాల మధ్య వయసు పిల్లల్లో కూడా కనిపిస్తున్నది. తల్లిదండ్రులు ఈ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండటం అవసరం. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో చికిత్స చేయించాలి.


**ఇన్‌ఫ్లూయెంజా**

ఇన్‌ఫ్లూయెంజా సాధారణ సీజనల్ వ్యాధి. అలాగని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగానూ మారవచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఇన్‌ఫ్లూయెంజా వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దీనివల్ల న్యుమోనియా వచ్చే ప్రమాదం ఉంటుంది. పిల్లల్లో ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురవుతాయి. అప్పుడు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడతారు. సకాలంలో సరైన చికిత్స అందించకపోతే పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉంది. ఇన్‌ఫ్లూయెంజా కూడా ఒక అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. ఫ్లూ ఉన్నవారు తుమ్మినా, దగ్గినా తుంపర్ల ద్వారా గాలిలో వ్యాపిస్తూ ఇతరులకు సోకుతుంది. ఇంట్లో ఒకరికి సోకితే దాదాపు అందరినీ చుట్టేస్తుంది.

**చికిత్సా పద్ధతులు**

ఇన్‌ఫ్లూయెంజాకు ప్రత్యేకమైన చికిత్స లేదు. లక్షణాలను బట్టి మందులతో చికిత్స చేస్తారు. ఇన్‌ఫ్లూయెంజాను గొంతు, ముక్కు ద్వారా స్వాబ్ పరీక్షలు నిర్వహించి ఏ రకమైన వైరస్ సోకిందో నిర్ధారించవచ్చు. ఈ వ్యాధి సోకిన పిల్లలకు చికిత్స ఆలస్యం చేస్తే ఆరోగ్యం విషమించే ప్రమాదం ఉంది.

**సీజనల్ వ్యాధుల్నితప్పించుకోండిలా..**



90 శాతం సీజనల్ వ్యాధులను జాగ్రత్తలతో తప్పించుకోవచ్చు. సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ముఖానికి మాస్క్ ధరిస్తే ఫ్లూ నుంచి రక్షణ పొందవచ్చు. చేతులను శానిటైజ్ చేసుకోవడం ద్వారా సీజనల్ వ్యాధులను తప్పించుకోవచ్చు. భౌతిక దూరం పాటించడం వల్ల బాధితుల నుంచి ఫ్లూ సోకకుండా రక్షణ పొందవచ్చు. సాధ్యమైనంత వరకు చల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎప్పటికప్పుడు వండిన వేడి వేడి ఆహారమే తీసుకోవాలి. ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తులు, ఆస్తమా, అలర్జీ వ్యాధులు ఉన్నవాళ్లు తెల్లవారుజామున, రాత్రి బయటికి వెళ్లకూడదు. చిన్నారులను సాధ్యమైనంత వరకు వెచ్చని వాతావరణంలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

# తెలంగాణ తల్లిపై కుట్రల రాజకీయమా?

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుబట్టి మరీ 'తెలంగాణ తల్లి' కొత్త విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. సోమవారం సాయంత్రం సచివాలయంలో వేలాదిమంది మహిళల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. సచివాలయ ప్రధాన ద్వారం ఎదురుగా ప్రభుత్వం ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసింది. అయితే, కాంగ్రెస్ పార్టీ రూపొందించిన కొత్త విగ్రహం తెలంగాణ తల్లి కాదని, కాంగ్రెస్ తల్లి అని బీఆర్ఎస్ తీవ్రంగా విమర్శించింది. అంతేకాదు, కావాలంటే ఆ విగ్రహాన్ని గాంధీభవన్‌లో ప్రతిష్ఠించుకోవాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఇప్పటివరకున్న విగ్రహం తెలంగాణ తల్లి వలె లేదని, దేవత లాగా ఉన్నదనే బలహీన వాదన వినిపించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ స్పృహను మరిపించడానికి పరాయి పాలకులు అన్నిరకాలుగా ప్రయత్నించారు. దానికి విరుగుడుగా తెలంగాణ తల్లి ఆవిర్భవించింది. మేధావులు, కవులు, కళాకారులు యోచించి, చర్చించి తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యంలోంచి ఉద్యమ అవసరంగా 2007లో తెలంగాణ తల్లి రూపాన్ని తీర్చిదిద్దుకున్నాం. ఆ రూపాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం అనవసరం. తెలంగాణ తల్లి కొత్త విగ్రహం పలు వివాదాలు, ఆరోపణలకు గురై రాజకీయ ఉపకరణంగా మారిం ది. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై బీఆర్ఎస్ మొదటి నుంచీ విమర్శిస్తూనే వస్తున్నది. మతపరమైన భావనలు పుష్కలం గా ఉండే ఎంఐఎం దేవతలను, అమ్మలను విగ్రహాలుగా పెట్టడాన్ని ఎలాగూ ఆమోదించదు. ఇక బీజేపీ నేతలు తమాషా చూసే ధోరణిని అవలంబిస్తున్నట్టుగానే కనిపిస్తున్నది. సగటు తెలంగాణ అమ్మ, సాధారణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించగా, అందుకు పోటీగా మేడ్చల్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు మునపటి తెలంగాణ తల్లి విగ్రహాన్నే మళ్లీ తాజాగా ఆవిష్కరించారు. ఉద్యమ సమయంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహంలో రాచరికపు ఆనవాళ్లున్నాయని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆరోపించింది. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ వెంటనే తెలంగాణ తల్లి విగ్రహ రూపు మార్చడంపై దృష్టిపెట్టింది. విగ్రహం ఎలా ఉండాలనే దానిపై అందుబాటులో ఉన్న తమ పార్టీ అనుకూలురతో సమాలోచనలు జరిపి కొత్త విగ్రహాన్ని రూపొందించింది. ఈ నేపథ్యంలో 'దేవత వరాలు ఇస్తుంది, అమ్మ ఆకలి తీరుస్తుంది. ఈ తల్లి మన అమ్మకు ప్రతిరూపం' అని కొత్త విగ్రహంపై వస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. 'ఈమె అమ్మ, ఆమె దేవత. దేవత కన్నా అమ్మే గొప్ప' అనే అర్థం వచ్చేటట్టు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు. కానీ, ఇది రాజకీయ ఉద్దేశంతో చేసిన ప్రతిచర్య తప్ప ఇందులో ఔచిత్యం అంతగా లేదు. పరిపాలనలో తమ ముద్ర ఉండాలని పాలకులు అనుకోవడం సహజమే. కానీ, ఉన్నవాటిని తుడిచి తమ ముద్ర వేసుకోవడం వర్తమాన ప్రజాస్వామికపు రోజుల్లో సబబు కాదు. చివరికి ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ గొడవగా, ఇంకా పిండితార్థం తీస్తే కులాల గొడవగా మార్చారు. 'తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం మూర?త్వం. సీఎం తల తిక్క ఆలోచనలతో తెలంగాణ అస్తిత్వాన్ని గాయపరుస్తున్నారు. తెలంగాణ అస్తిత్వం, ప్రజల ఆకాంక్షల గురించి తెలియని రేవంత్‌రెడ్డి.. రాజకీయ స్వార్థంతో, నా మీద కక్షతో పిచ్చి పనులకు పూనుకొంటున్నారు' అని కేసీఆర్ అన్నారు. నిజానికి,



తెలంగాణ తల్లి భావన కేసీఆర్ ఒక్కరిది కాదు, యావత్ తెలంగాణ సమాజానిది. ఈ మాటను కేసీఆర్ కూడా స్పష్టం చేశారు. అయితే, ఆ భావనకు రూపం ఇచ్చే పనికి మాత్రమే కేసీఆర్ పూనుకున్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు కొందరు తెలంగాణ ఆలోచనాపరుల సూచన ప్రకారం%ొ% ప్రొఫెసర్ తోమారపు గంగాధర్ తెలంగాణ తల్లి విగ్రహానికి తుది రూపునిచ్చారు. కేసీఆర్ పెట్టిండని విగ్రహరూపు మార్చాలనుకోవడం సబబు కాదు. తెలంగాణను ఆంధ్రాలో కలుపుకోవాలనే కుట్రలో భాగంగా ఆంధ్రా మాతను పక్కనబెట్టి తెలుగుతల్లిని నాడు పరాయి పాలకులు తెరమీదికి తెచ్చారు. అయితే, 70 ఏండ్ల కిందటనే దాశరథి, రావెళ్ల వెంకట్రామారావు వంటి కవులు, తెలంగాణ తల్లి భావనను చిక్కబరిచారు, ప్రచారంలోకి తీసుకువచ్చారు. భాషాప్రయుక్త రాష్ట్రాల పేరిట తెలంగాణ, ఆంధ్రా విలీనానికి ముందే 'నా తెలంగాణ తల్లి కంజాతవల్లి' అని దాశరథి అనగా.. 'నా తల్లి తెలంగాణరా.. వెల లేని నందనోద్యానమ్మురా' అని రావెళ్ల వెంకట్రామారావు అన్నారు. కాకతీయుల కాలం నాటి మూలాలతో సాంస్కృతిక అస్తిత్వ భావనలు ప్రతి తెలంగాణ పౌరుడిలో నిక్షిప్తమై ఉంటాయి. వారందరి ఆకాంక్షల ఫలితమే తెలంగాణ తల్లి. ప్రజల్లో తెలంగాణ స్పృహను పెంచి వారిలో ఐక్యతను పెంచడానికి తెలంగాణ తల్లి భావన అవసరమైంది. ఉద్యమ కాలంలో తెలంగాణ అస్తిత్వానికి ఒక ప్రతీక అవసరమై, దానికొక పవిత్రతను ఆపాదించడానికి ఒక రూపం కావాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోంచే తెలంగాణ తల్లి రూపుదిద్దుకున్నది.

అయితే, ప్రస్తుత పాలకులు అల్పమైన తాత్కాలిక ప్రయోజనాల కోసం ఈ విషయాన్ని రాజకీయం చేస్తున్నారు. 'మా తెలుగు తల్లికి మల్లెపూ దండ' అని తెలంగాణ పిన్న పెద్దలతో పరాయి పాలకులు పాడించారు. కానీ, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ నారాయణరావు, పల్లా దుర్గయ్య, సురవరం ప్రతాపరెడ్డి లాంటి వారు ఆంధ్రా వేరు, తెలంగాణ వేరు అనే స్పృహతో పని చేశారు. ఆ స్పృహ చిక్కబడి తెలంగాణ ఉద్యమమైంది. ఉమ్మడి రాష్ట్రంలో రెడ్ల ప్రాబల్యం ఉన్న కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వారు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మనస్ఫూర్తిగా పాల్గొనలేదు. కవులు, రచయితలు, కళాకారులు, జర్నలిస్టులు, ఉపాధ్యాయ, ఉద్యోగులు తెలంగాణ ఉద్యమానికి బాసటగా నిలిచారు. భాష, యాసలు, సంస్కృతి, చరిత్ర, అస్తిత్వాల పట్ల తమ కవిత్వం, రచనలు ఆటపాటల ద్వారా ప్రజల్లో ఉద్యమం పట్ల అవగాహన పెంచారు. భావజాలాన్ని వ్యాప్తిజేశారు. ఆ క్రమంలో తెలంగాణ తల్లి రూపుదిద్దుకున్నది. మలిదశ ఉద్యమ సమయంలో తెలంగాణ అస్తిత్వ చేతన బలంగా ముందుకువచ్చింది. తెలంగాణ ప్రజల్లో అస్తిత్వ భావనకు ఊపిరిపోసింది. అప్పుడే తెలుగు తల్లిని 'ఎవడి తల్లి దిక్కుమాలిన తల్లి' అని ఉద్యమ నాయకుడు కేసీఆర్ ఈసడించుకున్నారు. 'మా తల్లి మాకు ఉంటుం ది. మా తల్లి తెలంగాణ తల్లి' అని అన్నారు. గిరిజనుల్లో పోలానికి, పశువుల పాకకు, పురిటిగడ్డకు కూడా దేవత ఉంటుంది. తెలంగాణ గ్రామాల్లో ఇంటికో మైసమ్మ, ఊరికో ఊరడమ్మ, చెరువుకో కట్ట మైసమ్మ, కోటకో కోట మైసమ్మ ఉంటుంది. అన్ని శుభకార్యాల్లో నేటికీ తొలి పూజలు వీరికే అందుతాయి. అటువంటిది నాలుగు కోట్ల మందికి, రెండు కోట్ల చదరపు కిలోమీటర్ల ప్రాంతానికి తల్లి ఎందుకు ఉండొద్దనే ఉద్దేశం నుంచే తెలంగాణ తల్లి ఆలోచన పుట్టిం ది. ఎల్లమ్మకు ప్రతీకగా గవ్వలు చలామణిలో ఉన్నాయి. సమ్మక్క-సారలమ్మలకు ప్రతీకగా కుంకుమ భరిణని భావిస్తున్నాం. శంఖుచక్రాలను విష్ణుమూర్తిగా కొలుస్తాం. అలాగే తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక తెలంగాణ తల్లి. 'ఒక ప్రాంత ప్రజల అస్తిత్వానికి చిహ్నంగా ఉండాల్సిన తల్లి రూపం దివ్యంగా, భవ్యంగా, భగవత్ స్వరూపంగా ఉండాలె. ప్రజలు చూడగానే చేతులెత్తి నమస్కరించుకునేలా ఉండాలె' అని బీఆర్ఎస్ నేతలు మొదటి నుంచీ చెప్తున్నారు. కొత్త విగ్రహావిష్కరణ గొప్ప నిర్ణయమని ప్రభుత్వం అంటున్నది. నాలుగు కోట్ల ప్రజల ఆలోచన కొత్త తల్లి అని సీఎం చెప్తున్నారు. అంతేకాదు, దయచేసి రాజకీయాలకతీతంగా తెలంగాణ తల్లి రూపాన్ని ఆమోదిద్దామని అన్నారు. కానీ, పాత ప్రభుత్వం తీసుకున్న అన్ని నిర్ణయాలను తిరగదోడుదామనేది మంచి సంప్రదాయమైతే కాదు. ఇది అలవాటుగా మారితే ప్రభుత్వం మారినప్పుడల్లా ఈ మార్పులు ప్రధాన వ్యాపకాలు అయిపోతాయి. పాత వారి ఆనవాళ్లు లేకుండా చేస్తామనే తలంపు మంచిది కాదు. సరికొత్త ఆలోచనలు, ప్రజారంజక పాలనా పద్ధతులతో చరితార్థులు కావాలె కానీ, ఇలా చేయడం రాజకీయం తప్ప మరేమీ కాదు.

# సిరియాలో పెనుమార్పులు




సిరియాలో ఐదు దశాబ్దాల అసద్ వంశీయుల నిరంకుశ పాలనకు తెరపడింది. తిరుగుబాటు దళాలు రాజధాని డమాస్కస్‌ను చుట్టుముట్టిన వేళ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ మాస్కోకు పారిపోయి తలదాచుకున్నాడు. తిరుగుబాటు దళాలు గాల్లోకి కాల్పులు జరుపుతూ సంబురాలు జరుపుకొంటున్నాయి. ఒకప్పటి అల్ కాయిదా నేత అహ్మద్ అల్ శరా తన గతాన్ని, పాత మారు పేరును వదిలించుకొని సిరియా పగ్గాలు చేపట్టారు. ఈ పరిణామాలు అంతర్యుద్ధంతో పదిహేనేండ్ల కాలంపాటు కకావికలమైపోయిన సిరియాకు శాంతిని ప్రసాదించగలవా? లేక పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందా అనేదే అసలు ప్రశ్న. అసద్ ప్రభుత్వ పతనం తర్వాత జరుగుతున్న కొన్ని పరిణామాలు కలిగిస్తున్న ఆందోళనే ఇందుకు కారణం. సందట్లో సడేమియా అన్నట్టుగా ఇజ్రాయెల్ ప్రస్తుత అస్థిర పరిస్థితులను అలుసుగా తీసుకొని దాడులకు తెగబడుతున్నది. సరిహద్దు భూభాగాలను రాత్రికి రాత్రే ఆక్రమించుకుంది. అంతేకాకుండా రసాయనిక ఆయుధ కేంద్రాలు, క్షిపణి స్థావరాలుగా భావిస్తున్న ప్రదేశాలపై బాంబు దాడులకు పాల్పడుతున్నది. అగ్రరాజ్యం అమెరికా 'నేనేం తక్కువ తిన్నానా' అన్నట్టుగా ఇస్లామిక్ స్టేట్ శక్తులను దెబ్బతీసే సాకుతో 75 ప్రదేశాలపై బాంబులు వేసింది. ఈ దాడులు ఏ మాత్రం వాంఛనీయమైనవి కావు. ఈ దుందుడుకు చర్యల పర్యవసానాలు ఎలా ఉంటాయో ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. అంతర్జాతీయ శక్తుల ప్రచ్ఛన్న యుద్ధానికి సిరియా వేదికగా మారిన సంగతి తెలిసిందే. ప్రధానంగా అమెరికా, రష్యా, సౌదీ అరేబియా, ఇరాన్ తమ తమ ప్రాబల్యం కోసం సిరియాలో రకరకాల శక్తులను వెనకేసుకు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంలో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న రష్యా మద్దతు తగ్గించడం వల్లనే అసద్ ప్రభుత్వం పతనమైందనే వాదనలు వినిపిస్తున్నాయి. షియా-సున్నీ విభేదాలు, రష్యా-అమెరికా తగాదాలకు నెలవుగా మారిన సిరియా బలమైన కేంద్రం అనేది లేకపోవడం కారణంగా ఇప్పుడు జిహాదీ శక్తుల చేతుల్లోకి వెళ్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. ఈ కారణంగా శాంతి ఎండమావిగా మారి, అంతర్జాతీయ ఉగ్రవాదం పెచ్చరిల్లేందుకు ఆస్కారం ఉన్నది. ఇది సిరియాకే కాకుండా యావత్తు ప్రపంచానికి సమస్యగా పరిణమించవచ్చు. ఇందుకు మనకు అఫ్గానిస్థాన్, ఇరాక్ ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. అసద్ ప్రభుత్వం కూలిపోవడాన్ని సిరియాలో శాశ్వత శాంతిస్థాపనకు ఒక సువర్ణావకాశంగా ప్రపంచ దేశాలు భావించాలి. 2017లో రష్యా, ఇరాన్, టర్కీ ఆధ్వర్యంలో చేపట్టిన అస్తానా శాంతి చర్చల క్రమాన్ని కొనసాగించాలి. ఉద్రిక్తతలు తగ్గించి, మానవతా సహాయం చేరవేతకు ఎదురవుతున్న అడ్డంకులను తొలగించడం, రాజకీయ చర్చలకు వీలు కల్పించడం అనే త్రిముఖ వ్యూహంతో ఆ చర్చలు మొదలయ్యాయి. 22 విడతల చర్చలు జరిగినా నిర్వాహకులు ప్రత్యర్థి వర్గాలను చెరోవైపున సమర్థిస్తుండటంతో పెద్దగా పురోగతి సాధ్యపడలేదు. అయితే, పరిస్థితి పూర్తిగా నిరాశాజనకంగా ఏమీ లేదు. సంక్షోభం ముదురుతున్న దశలో మొన్నటి శనివారం మూడు నిర్వాహక దేశాలు ఖతార్ రాజధాని దోహాలో సమావేశమై సిరియాలో కాల్పుల విరమణ, రాజకీయ సంప్రదింపులు, స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం ఐక్య రాజ్య సమితి భద్రతామండలి చేసిన 2,254 తీర్మానాన్ని అమలుచేయడంపై ఏకాభిప్రాయానికి రావడం ముదావహం. ఇందుకు సంబంధించిన ఉమ్మడి ప్రకటనపై పైన తెలిపిన మూడు దేశాలతో పాటుగా ఈజిప్ట్, సౌదీ అరేబియా, ఇరాక్, జోర్డాన్, ఖతార్ సంతకాలు చేశాయి. ఇదే అదనుగా ఐరాస చొరవ తీసుకొని సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు దిశగా కృషిచేయాలి. అంతిమంగా స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు వీలైన పరిస్థితులు కల్పించాలి. ప్రపంచ శాంతికి ప్రజాస్వామిక సిరియా హామీగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

# చలికాలంలో కిడ్నీలను కాపాడుకుందాం ఇలా

చలికాలం.. కిడ్నీలకు కీడు తెస్తుంది. చల్లని వాతావరణం.. మూత్రపిండాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శీతకాలంలో రోగనిరోధక శక్తి తగ్గిపోవడం.. కిడ్నీల పనితీరును మరింత దెబ్బతీస్తుంది. 'చలి'లో దాహం వేయకపోవడం, నీళ్లు తక్కువగా తీసుకోవడం కూడా.. మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచుతుంది. ఈ క్రమంలో కిడ్నీలను కాపాడుకోవాలంటే.. ప్రత్యేక ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, కొన్ని పదార్థాలను దూరం పెట్టాల్సిన అవసరం ఉన్నది. వేసవి, వర్షాకాలంతో పోలిస్తే.. చలికాలంలో రక్తపోటు అధికంగా ఉంటుందని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో సమర్పించిన కొత్త పరిశోధన చెబుతున్నది. దీని అధిక రక్తపోటు.. కిడ్నీలను తీవ్రంగా దెబ్బతీస్తుంది. మూత్రపిండాల్లోని రక్తనాళాలపై అధిక ఒత్తిడి పడి.. బలహీనంగా మారిపోతాయి. క్రమంగా కిడ్నీలు పనిచేయకుండా పోతాయి. కాబట్టి, ఆహారంలో ఉప్పును తగ్గించాలి. బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవాలి. చలికాలంలో తీపి పదార్థాలపైకి మనసు ఎక్కువగా మళ్లుతుంది. కాఫీలు, టీలు తాగడం కూడా పెరుగుతుంది. ఈ రెండు కారణాలతో రక్తంలో చక్కెర స్థాయిలు అదుపు తప్పుతాయి. కిడ్నీలు దెబ్బతిని.. 'డయాబెటిక్ నెఫ్రోపతీ' అనే పరిస్థితికి దారితీస్తుంది. ఫలితంగా.. రక్తంలోని వ్యర్థాలను వడపోసే సామర్థ్యం తగ్గిపోతుంది. ఇది దీర్ఘకాలికంగా కొనసాగితే.. కిడ్నీలు పనిచేయకుండా పోతాయి. కాబట్టి, ఈకాలంలో తీపిని దూరం పెట్టడమే క్షేమం. శీతకాలంలో చెమట తక్కువగా పడుతుంది. దాంతో చెమట రూపంలో బయటికి వెళ్లిపోవాల్సిన సోడియం.. మూత్రంలో కలిసిపోతుంది. ఫలితంగా.. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈ సమస్య నుంచి బయటపడేందుకు నిత్యం వ్యాయామం తప్పనిసరి. ఒళ్లంతా చెమట పట్టేలా.. వ్యాయామం చేయడం మంచిది. చలికాలంలో జలుబు, దగ్గు, తుమ్ములు, జ్వరాలు.. ఇలా అనేక



ఆరోగ్య సమస్యలు పలకరిస్తాయి. వాటి నుంచి బయటపడేందుకు ట్యాబ్లెట్లను ఆశ్రయిస్తుంటారు చాలామంది. అయితే, కొన్నిరకాల మందులు కిడ్నీల పనితీరుపై ప్రభావం చూపుతాయి. కిడ్నీలకు రక్తప్రసరణను తగ్గిస్తాయి. అందుకే.. చిన్నచిన్న సమస్యలకూ మాత్రలు వేసుకోవడం తగ్గించాలి.

**వీటిని తినాల్సిందే..**

ఒమేగా-3 కొవ్వులు అధికంగా ఉండే సాల్మన్, ట్యూనా చేపలను తినడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుందని 'నేషనల్ కిడ్నీ ఫౌండేషన్' అధ్యయనం చెబుతున్నది. వీటి వల్ల రక్తంలో కొవ్వు స్థాయిలు, అధిక రక్తపోటు తగ్గి.. మూత్రపిండాలపై ఒత్తిడి తగ్గుతుంది.

సిట్రస్ జాతి పండ్లు.. మూత్రపిండాల్లోని రాళ్లను కరిగిస్తాయి. మూత్రనాళాలను సంరక్షిస్తాయి.

పొటాషియం అధికంగా ఉండే చిలగడ దుంపలు.. శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తాయి. మూత్రపిండాలపై సోడియం ప్రభావాన్ని తగ్గిస్తాయి.

నీటి శాతం ఎక్కువగా ఉండే దోసకాయలు.. శరీరంలోని టాక్సిన్స్‌ను బయటికి పంపించడంతోపాటు మూత్ర పిండాలను హైడ్రేటెడ్‌గా ఉంచడంలోనూ ముందుంటాయి.


## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు
# పెరిగిన ఐటీ, మెటల్ షేర్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళశారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సూచీలు ఆ తర్వాత స్వల్పంగా దిగజారాయి. చివరకు స్వల్పంగా కోలుకొని ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే.. 81,575.96 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,726.34 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. చివరకు 81,182.69 పాయింట్లకు తగ్గింది. చివరక 1.59 స్వల్పంగా పెరిగి.. 81,510.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 8.95 పాయింట్లు తగ్గి.. 24,610.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,970 షేర్లు పెరిగాయి. 1,828 షేర్లు పతనమై.. మరో 122 షేర్లు మాత్రం మారలేదు. సెన్సెక్స్‌లో భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ టాప్ లూజర్‌గా నిలిచాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.3శాతం చొప్పున పెరిగాయి. పవర్, టెలికాం, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం పతనం కాగా.. ఐటీ, మెటల్, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ 0.4-1 శాతం మధ్య ఎగిశాయి.

# రోజూ 10 లక్షల స్పామర్స్


**గుర్తించిన ఎయిర్‌టెల్ ఏఐ నెట్‌వర్క్**




తమ కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత స్పామ్ ఫిల్టర్.. రోజూ 10 లక్షల స్పామర్స్‌ను గుర్తించినట్టు సోమవారం భారతీ ఎయిర్‌టెల్ ప్రకటించింది. ఇక గత రెండున్నర నెలల్లో 800 కోట్ల స్పామ్ కాల్స్‌ను, 80 కోట్ల ఎస్‌ఎంఎస్‌లను కూడా గుర్తించినట్టు ఈ దేశీయ ప్రైవేట్ రంగ టెలికం సంస్థ ఓ ప్రకటనలో పేర్కొన్నది. దీంతో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్‌పై వచ్చిన కాల్స్‌లో 6 శాతం, ఎస్‌ఎంఎస్‌ల్లో 2 శాతం స్పామర్లు చేసినవేనని తేలింది. స్పామ్ కాల్స్ చేసింది, అందుకున్నది రెండింటిలోనూ ఢిల్లీ అగ్రస్థానంలో ఉన్నట్టు సంస్థ వెల్లడించింది. ఢిల్లీ తర్వాత ఏపీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ యూజర్లు స్పామ్ కాల్స్‌ను అధికంగా అందుకున్నారు. ఢిల్లీ తర్వాత ముంబై, కర్నాటకల నుంచి స్పామ్ కాల్స్ ఎక్కువగా వెళ్లాయి. అలాగే ల్యాండ్‌లైన్ ఫోన్ల నుంచే స్పామ్ కాల్స్ అధికంగా వస్తున్నట్టు కనిపెట్టారు. ఎస్‌ఎంఎస్‌ల విషయానికొస్తే.. గుజరాత్, కోల్‌కతా, యూపీల నుంచి ఎక్కువగా వచ్చాయి. ముంబై, చెన్నై, గుజరాత్ వాసులే లక్ష్యంగా ఇవి వెళ్లాయి. పురుష వినియోగదారులే లక్ష్యంగా 76 శాతం స్పామ్ కాల్స్ వచ్చాయి. ఈ ఏఐ పవర్డ్ సొల్యూషన్‌ను రెండున్నర నెలల క్రితమే ఎయిర్‌టెల్ అందుబాటులోకి తెచ్చింది. కాగా, దీంతో భారతీయ తొలి స్పామ్ ఫైటింగ్ నెట్‌వర్క్‌గా భారతీ ఎయిర్‌టెల్ నిలిచింది. మొబైల్ వినియోగదారులను విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, సందేశాలకు అడ్డుకట్ట వేయాలని టెలికం సంస్థలను టెలికం రంగ రెగ్యులేటర్ ట్రాయ్ ఆదేశించినది తెలిసిందే.

# 42వేల కోట్ల రైటాఫ్

**6 నెలల్లో ప్రభుత్వ బ్యాంకులు వదిలించుకున్న రుణాలు**




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి 6 నెలల్లో (ఏప్రిల్-సెప్టెంబర్) దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.42,035 కోట్లుగా ఉన్నది. ఈ మేరకు సోమవారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ప్రకటించారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అత్యధికంగా రూ.8,312 కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి తొలగించిందని లోక్‌సభలో ఓ లిఖితపూర్వక సమాధానంలో మంత్రి పేర్కొన్నారు. ఆ తర్వాత స్థానాల్లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (రూ.8,061 కోట్లు), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (రూ.6,344 కోట్లు), బ్యాంక్ ఆఫ్ బరోడా (రూ.5,925 కోట్లు) ఉన్నాయన్నారు. కాగా, 'రైటాఫ్ అంటే రుణాల రద్దు కాదు. కాబట్టి దీనివల్ల రుణగ్రహీతకు వచ్చే లాభమేమీ ఉండబోదు. రుణాలు తీసుకున్నవారు బ్యాంకులకు బకాయిపడే ఉంటారు. ఆ మొండి బాకీల వసూలుకు బ్యాంకులు రకరకాల పద్ధతుల్లో ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాయి' అని మంత్రి పంకజ్ చౌధరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇదిలావుంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో వసూలు చేసిన బకాయిల విలువ రూ.37,253 కోట్లుగా ఉన్నట్టు కూడా ఆయన తెలిపారు. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.1.14 లక్షల కోట్లుగా ఉన్నది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది రూ.1.18 లక్షల కోట్లుగా ఉండటం గమనార్హం. దీంతో రెండున్నరేండ్లలో ప్రభుత్వ బ్యాంకుల లోన్ రైటాఫ్‌లు రూ.2.74 లక్షల కోట్లపైనేనని తెలుస్తున్నది. వీటిలో ఎక్కువ కార్పొరేట్ల రుణాలే ఉండటం గమనార్హం.

# 79 వేల దిగువకు పుత్తడి



బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో పుత్తడి ధర రూ.79 వేల దిగువకు పడిపోయింది. బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి రూ.190 తగ్గిన తులం ధర రూ.78,960కి దిగొచ్చింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.190 తగ్గి రూ.78,650గా నమోదైంది. కానీ వెండి ధరలు పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.350 పెరిగి రూ.93,850 పలికింది. కానీ, హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర స్వల్పంగా రూ.160 పెరిగి రూ.77,780కి చేరుకున్నది. అలాగే 22 క్యారెట్ గోల్డ్ ధర రూ.150 అందుకొని రూ.71,300కి చేరింది. అంతర్జాతీయంగా రాజకీయ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో ఎంసీఎక్స్ మార్కెట్లో బంగారం ధరలు పెరిగినప్పటికీ రిటైల్‌గా మాత్రం తగ్గుముఖం పట్టాయని ఆల్ ఇండియా సరాఫ్ అసోసియేషన్ వర్గాలు వెల్లడించాయి. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,673 డాలర్లు పలుకగా, వెండి 32.19 డాలర్ల వద్ద ఉన్నది.

# రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం



రిజర్వ్ బ్యాంక్ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా నియామకమయ్యారు. ఆయన మూడేళ్లు ఆర్‌బీఐ గవర్నర్‌గా కొనసాగనున్నారు. ప్రస్తుతం గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలం మంగళవారం (డిసెంబర్ 10)తో ముగియనున్నది. ఈ క్రమంలో కొత్త గవర్నర్‌ను నియమిస్తూ డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం రెవెన్యూ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. బుధవారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత గవర్నర్ దాస్ పదవీకాలం డిసెంబర్ 10తో ముగియనున్నది. ఆయన ఐదేళ్ల గరిష్ఠ స్థాయి కంటే ఎక్కువకాలం ఆర్‌బీఐ గవర్నర్‌గా కొనసాగారు. బెనెగల్ రామారావు తర్వాత ఎక్కువ కాలం ఆర్‌బీఐ గవర్నర్‌గా పని చేశారు. 2018 డిసెంబర్‌లో ఆర్‌బీఐ 25వ గవర్నర్ శక్తికాంత దాస్ నియామకమయ్యారు. 2021లో మళ్లీ మూడేళ్ల పాటు కేంద్రం కొనసాగించింది. 2018, డిసెంబర్ 12న ఉర్జిత్ పటేల్ తర్వాత ఆయన సెంట్రల్ బ్యాంక్ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన తమిళనాడు కేడర్‌కు చెందిన రిటైర్డ్ 1980 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ శాఖతో పాటు పలు విభాగాల్లో కార్యదర్శిగా సేవలందించారు. ప్రపంచ బ్యాంక్, ఏడీబీ, ఎన్‌డీబీ, ఏఐఐబీల్లో గవర్నర్‌గా కొనసాగారు. తమిళనాడు ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శి (పరిశ్రమలు), ప్రత్యేక కమిషనర్ (రెవెన్యూ), కార్యదర్శి (రెవెన్యూ)గా సేవలందించారు. భువనేశ్వర్‌లో జన్మించిన దాస్ ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలలో హిస్టరీలో బ్యాచిలర్, మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. శక్తికాంత దాస్ ఇటీవల 2024లో గ్లోబల్ ఫైనాన్స్.. టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక కొత్త ఆర్‌బీఐ గవర్నర్‌గా నియామకమైన సంజయ్ మల్హోత్రా రాజస్థాన్ కేడర్‌కు చెందిన 1990 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం రెవెన్యూ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్న సంజయ్ మల్హోత్రాను ఆర్‌బీఐ గవర్నర్‌గా నియమించేందుకు కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఆయన మూడేళ్లు పదవిలో కొనసాగుతారు. ఆయన నియామకం డిసెంబర్ 11 నుంచి అమలులోకి వస్తుంది. సంజయ్ మల్హోత్రాకు ఫైనాన్స్, టాక్సేషన్, పవర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మైనింగ్ తదితర కీలక రంగాలలో 33 ఏళ్ల అనుభవం ఉంది. మల్హోత్రా 11న బాధ్యతలు స్వీకరిస్తారని కేబినెట్ నియామకాల కమిటీ నోటిఫికేషన్‌లో తెలిపింది. ద్రవ్యోల్బణం నియంత్రణ, ఆర్థిక వృద్ధి మందగమనం తదితర సవాళ్ల మధ్య ఆయన నియామకం కీలకంగా మారింది. మల్హోత్రా ప్రస్తుతం ఆర్థిక మంత్రిత్వ శాఖలో కార్యదర్శి (రెవెన్యూ)గా పనిచేస్తున్నారు. ఇంతకు ముందు ఆర్థికశాఖలో కార్యదర్శిగా సేవలందించారు.

# శ్రీసిటీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్లాంట్

**రూ.7,000 కోట్ల పెట్టుబడి**

**300 ఎకరాలు కేటాయించాలని ఏపీ ప్రభుత్వానికి వినతి**

**నేరుగా 1,500 మందికి ఉద్యోగాలు !**




ఆంధ్రప్రదేశ్‌లో మరో బహుళ జాతి సంస్థ (ఎంఎన్‌సీ) కొలువు తీరనుంది. దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ ఉపకరణాల దిగ్గజం ఎల్‌జీ గ్రూప్ అనుబంధ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా' శ్రీసిటీ లేదా దానికి సమీపంలో ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. రూ.15,000 కోట్ల పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) కోసం సెబీకి సమర్పించిన ముసాయిదా పత్రం (డీఆర్‌హెచ్‌పీ)లో కంపెనీ ఈ విషయం తెలిపింది. ఈ ప్లాంట్ ఏర్పాటు కోసం 300 ఎకరాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్టు సమాచారం. ఈ ప్రాజెక్టు కోసం ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా రూ.7,000 కోట్ల వరకు ఖర్చు చేయనుంది. ఇందులో రూ.5,000 కోట్లు కంపెనీ నేరుగా పెట్టుబడి పెడుతుంది. మిగతా రూ.2,000 కోట్ల పెట్టుబడులు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్‌కు విడిభాగాలు సరఫరా చేసే కంపెనీల నుంచి వస్తాయి. ఈ ప్రాజెక్టు అమలుకు నోచుకుంటే నేరుగా 1,500 మందికి ఉద్యోగావకాశాలు ఏర్పడతాయని అంచనా. ఎందుకంటే? ఎజీ ఎలక్ట్రానిక్స్ ఇండియాకు ఇప్పటికే వివిధ గృహోపకరణాల ఉత్పత్తి కోసం ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా, మహారాష్ట్రలోని పుణెల్లో రెండు ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయి. ఈ ప్లాంట్ల స్థాపిత సామర్థ్యం 1,39,90,000 యూనిట్లుగా ఉంది. దక్షిణ భారత మార్కెట్ కోసం ఈ రెండు ప్లాంట్ల నుంచే ఉత్పత్తిని తరలించాల్సి వస్తోంది. ఇందుకు రవాణా ఖర్చులతో పాటు వివిధ సరఫరా సమస్యలు ఎదురవుతున్నాయి. శ్రీసిటీలో కొత్త ప్లాంటు ఏర్పాటు ద్వారా ఈ సమస్యలను అధిగమించాలని కంపెనీ భావిస్తోంది. దీనికి తోడు ఈ ప్లాంటులో ఉత్పత్తి చేసే ఏసీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లు, టీవీలను కంపెనీ ఇతర దేశాలకూ ఎగుమతి చేయాలని యోచిస్తోంది. ఈ పెట్టుబడి అమలుకు నోచుకుంటే ఒక కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ మన దేశంలో ఇంత పెద్ద మొత్తం పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది. శ్రీసిటీలో ఇప్పటికే బ్లూస్టార్, డైకిన్, హావెల్ వంటి కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలు కొలువు తీరాయి. కాగా ఏపీలో ఏర్పాటు చేయనున్న ప్లాంట్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి విధానం కింద ఆర్థికపరమైన ప్రోత్సాహకాలు పొందేందుకు ఆమోదం లభించింది.

# మహిళలకు గుడ్‌న్యూస్ బంగారం కొనేందుకు ఇదే కరెక్ట్ టైమ్




బంగారాన్ని ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. అందునా మహిళలు అయితే చెప్పనక్కర్లేదు. పసిడి అంటే స్త్రీలకు చాలా ఇష్టం. మన దేశంలో గోల్డ్‌ను ఆభరణంగానే గాక ఇన్వెస్ట్‌మెంట్‌గానూ చూస్తారు. ఏదైనా అత్యవసరం ఉంటే బంగారాన్ని తనఖా పెట్టొచ్చని భావిస్తారు. అందుకే ఇదో పెట్టుబడిగా మారింది. డబ్బులు ఉంటే గోల్డ్ కొని పక్కన పెట్టడం చాలా మందికి అలవాటు. దీన్ని స్టేటస్ సింబల్‌గానూ చూస్తుంటారు. కాబట్టి ఎంత గోల్డ్ ఉంటే అంత తోపు అనే భావన కూడా ఎక్కువ మందిలో ఉంది. ఇలా ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకున్న బంగారం ధరలు ఇవాళ ఎలా ఉన్నాయి? అనేది ఇప్పుడు చూద్దాం..

**తులం ఎంతంటే..**

ఈ మధ్య బంగారం ధరలు భారీగా తగ్గుతున్నాయి. డిసెంబర్ 9వ తేదీ సోమవారం కూడా గోల్డ్ రేట్స్ తగ్గాయి. బంగారం 10 గ్రాములకు సుమారుగా రూ.600 తగ్గింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేట్ 77,649 పలుకుతోంది. అదే 22 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధర చూసుకుంటే రూ.71,179గా ఉంది. వెండి విషయానికొస్తే.. కేజీ సిల్వర్ రేట్ రూ.1,03,300 పలుకుతోంది. ఇక, బంగారం ధరలు ఈ మధ్య భారీగా తగ్గుతున్నాయి. నవంబర్ నెలలో గరిష్ట స్థాయిలో తులం రూ.84 వేల వరకు వెళ్లినా.. ఆ తర్వాత క్రమంగా పడిపోతూ వచ్చింది.

**ఇదే బెస్ట్ టైమ్...**

నవంబర్ నెలలోని ఆల్‌టైమ్ హైతో పోల్చి చూస్తే ఇప్పుడు రూ.77 వేల వరకు వచ్చేసింది బంగారం. గత నెలతో పోలిస్తే ఇది చాలా తక్కువ అనే చెప్పాలి. నెల రోజుల వ్యవధిలో దాదాపుగా రూ.7 వేల మేర రేటు తగ్గడం మామూలు విషయం కాదు. అందుకే గోల్డ్ కొనాలనుకుంటే ఇదే బెస్ట్ టైమ్ అని నిపుణులు సూచిస్తున్నారు. కాగా, అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పలు పరిణామాల వల్లే బంగారం ధరల్లో భారీ మార్పు వస్తోందని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. యూఎస్‌లో డాలర్ బలపడే కొద్దీ గోల్డ్ రేట్ తగ్గుతుందని చెబుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ గెలుపుతో అక్కడి ఇన్వెస్టర్లు బంగారం మీద పెట్టుబడులు తగ్గించుకుంటున్నారని అంటున్నారు. గోల్డ్ నుంచి స్టాక్ మార్కెట్‌లో లాభాలు ఎక్కువగా ఉండటంతో అటు వైపు షిఫ్ట్ అవుతున్నారని అంచనా వేస్తున్నారు.

# బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలపై కన్నేయండి

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించటంతో ఈ వారం ఆ ప్రభావం స్టాక్ మార్కెట్లపై పడే అవకాశం ఉంది. నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్‌ఆర్)ని తగ్గించటంతో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో....

**బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాలపై కన్నేయండి.!**

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ).. వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించటంతో ఈ వారం ఆ ప్రభావం స్టాక్ మార్కెట్లపై పడే అవకాశం ఉంది. నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్‌ఆర్)ని తగ్గించటంతో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో మూమెంటమ్ కనిపించవచ్చు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపరులు తిరిగి వస్తే సూచీలు మరింత పైకి వెళ్లటం ఖాయం.

**స్టాక్ రికమండేషన్స్...**

**టాటా మోటార్స్:** జూలైలో జీవితకాల గరిష్ఠాన్ని తాకిన తర్వాత ఈ షేరు క్రమంగా పతనమవుతూ వచ్చింది. దాదాపుగా 36 శాతం మేర నష్టపోయింది. రూ.770 స్థాయిలో మద్దతు లభించింది. ప్రస్తుతం ఈ కౌంటర్‌లో అక్యుములేషన్ జరుగుతోంది. గత శుక్రవారం ఈ షేరు 3.06 శాతం లాభంతో రూ.816 వద్ద ముగిసింది. ఇన్వెస్టర్లు ఈ కౌంటర్‌లో రూ.810 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.870/890 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.790 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.




**ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా:** ప్రస్తుతం ఈ షేరు జీవితకాల గరిష్ఠ స్థాయిల్లో కదలాడుతోంది. గత వారం చక్కని మూమెంటమ్‌తో వరుసగా లాభపడింది. ప్రతి త్రైమాసికంలో ఈపీఎస్, సేల్స్, లాభం, నిర్వహణ మార్జిన్లు మెరుగవుతున్నాయి. గత శుక్రవారం రూ.1,206 వద్ద క్లోజైన ఈ కౌంటర్‌లోకి మదుపరులు రూ.1,150/ 1,180 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,450/1,500 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,110 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**వరుణ్ బెవరేజేస్:** సుదీర్ఘకాలంగా ఈ షేరు అప్‌ట్రెండ్‌లో కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుతం జీవితకాల గరిష్ఠ స్థాయిల్లో కన్సాలిడేషన్ జరుగుతోంది. బేస్ ఏర్పడుతోంది. మూమెంటమ్ ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. గత శుక్రవారం రూ.644 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.630/620 స్థాయిల్లో పొజిషన్ తీసుకుని రూ.740 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.600 స్థాయి వద్ద కచ్చితమైన స్టాప్‌లాస్ పెట్టుకోవాలి.

**ఏంజెల్ వన్:** ప్రస్తుతం ఫైనాన్స్, స్టాక్ బ్రోకింగ్ రంగం బుల్లిష్‌గా ఉంది. ఈ ఏడాది ఆగస్టు నుంచి ఈ షేరు స్టేజ్-2లో కొనసాగుతోంది. ఆగస్టులో ఈ షేరు 58 శాతం మేర ర్యాలీ కనబరిచింది. గత శుక్రవారం ఈ షేరు 2.2 శాతం లాభంతో రూ.3,292 వద్ద క్లోజైంది. మదుపరులు ఈ కౌంటర్‌లో రూ.3,250 వద్ద పొజిషన్ తీసుకుని రూ.3,550 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.3,200 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి. క్యాస్ట్రాల్ ఇండియా: జూలైలో జీవితకాల గరిష్ఠాన్ని తాకిన తర్వాత ఈ షేరు క్రమంగా దిద్దుబాటుకు గురైంది. మార్కెట్ పరిస్థితి బాగా లేకపోవటంతో 34 శాతం మేర పతనమైంది. కీలకమైన మద్దతు స్థాయి రూ.186 వద్ద టర్న్ అరౌండ్ అయ్యింది. చివరి రెండు వారాల్లో 24 శాతం మేర పెరిగింది. గత శుక్రవారం రూ.222 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.210/200 వద్ద పొజిషన్ తీసుకుని రూ.260/280 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.190 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు 200 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2024-25లో వృద్ధి అంచనాలను 7.2శాతం నుంచి 6.6శాతానికి తగ్గించింది. అలాగే, ద్రవ్యోల్బణం అంచనాలను 4.5శాతం నుంచి 4.8శాతం శాతానికి పెంచింది. ఈ క్రమంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,602.58 వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మళ్లీ లాభాలబాటలో పట్టినా చివరకు పతనమయ్యాయి. ఒక దశలో 81,783.28 పాయింట్లకు పెరిగిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,411.55 పాయింట్లకు తగ్గింది. చివరకు 200.66 పాయింట్ల నష్టంతో 81,508.46 వద్ద ముగిసింది. నిఫ్టీ 58.80 పాయింట్లు తగ్గి.. 24,619.00 వద్ద ముగిసింది. దాదాపు 2,222 షేర్లు పురోగమించగా.. 1,692 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీ నష్టపోయిన వాటిలో టాటా కన్స్యూమర్, హెచ్‌యూఎల్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్, నెస్లే ఇండియా ఉన్నాయి. ఎల్‌అండ్‌టీ, విప్రో, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, బీపీసీఎల్, టాటా స్టీల్ లాభపడ్డాయి. సెక్టార్లలో ఎఫ్‌ఎంసీజీ, మీడియారంగాల షేర్లు 2శాతం చొప్పున, ఫార్మా, పీఎస్‌యు బ్యాంక్, ఆటో, ఎనర్జీ 0.5 శాతం చొప్పున పతనమయ్యాయి. మెటల్ ఇండెక్స్ 0.6 శాతం, క్యాపిటల్ గూడ్స్ ఇండెక్స్ ఒకశాతం చొప్పున పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com